SRI T JIYYAR DASS — ముఖ్యమంత్రిగారు ఉదాత్తమైన భావాలతో ఏకీభవిస్తు అటువంటి ఉదాత్తమైన భావాన్నే మద్రాసురాష్ట్రంనుంచి పొందడానికి ప్రయత్నం చేస్తారా? Kinder garten training school ఇచ్చేది మద్రాసులో ఒకే ఒక సంస్థమాత్రమే ఉన్నది దానిని డాక్టరు వి ఎఱ శర్మగారు నడుపుచున్నారు అందులో ఎవరైనా పొరపాటున తెలుగురాష్ట్రంనుంచి వెళ్ళిచేరితే ఎటువంటి ప్రతిబంధకం కలిగిస్తున్నారంటే, stipends ఇవ్వరు సరికదా tuition fees కూడా వసూలు చేస్తున్నారు దీనిని సడలించడానికైనా ప్రయత్నం చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — మద్రాసు ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపవలసి ఉంటుంది మనం ఉదాత్తభావాలను అనుసరిస్తే ఇతరులుకూడా అనుసరిస్తారని అశింపవచ్చును ఒకవేళ ఏమైనా ఉంటే రేపు వచ్చే Zonal Councils లో discuss చేయవలసి ఉంటుంది

SRI S RANGANATHA MUDALIAR — So far as these Tamil students that were admitted this year were concerned only 30 students of this District had applied, as the time was late There are 10 more vacancies But the Director of Public Instruction strictly ruled out admission of Tamil students from the Madras State Will the Government be pleasad to pass rules to the effect that where sufficient number is not forthcoming from the Chittoor District, the extra seats available may be given to students coming from Madras State ?

THE HON Dr B GOPALA REDDI —We will certainly consider the proposal

Supply of Service Stamps to M L As

401

* 862 Q SRI M NAGI REDDI —Will the Hon the Chief Minister be pleased to state

(a) whether the Government propose to supply service stamps, to Members of Legislative Assembly free of cost, and

(b) if so, from when ?

THE HON Dr B GOPALA REDDI,—

(a) No Sir

(b) Does not arise

SRI PILLALAMARRI VENKATESWARLU — 1987 లో శాసనసభ్యులకు service stamps ఇచ్చినట్లు వెంకట్రావుగారు చెబుతున్నారు ఇపుడు గోపాలరెడ్డిగారు లేదు అని చెప్పడంలో విశేషం ఏమీ నిలించడంలేదు కనీసం మంత్రులకు డిపార్టుమెంటుకు, కలెక్టర్లకు వ్రాయడానికైనా service stamps ఏర్పాటుచేసేవిషయమై తిరిగి ఆలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — 1987 లో ఇచ్చినట్లు వెంకట్రావుగారు చెబుతున్నారు కాని నాకు జ్ఞాపకంలేదు మరి కోటిరెడ్డిగారు ఎమైనా చెబుతారేమో ఏ ఇతర ప్రభుత్వంవారుకూడా ఇస్తున్నట్లులేదు అందుచేత ప్రస్తుతం ఉన్నట్లే ఉంచే మంచిదని అనుకొంటున్నాను

SRI PRAGADA KOTAIAH —ప్రభుత్వం ముందుకురాకపోవచ్చును చాలాముందుకు పోకున్నామని అని చెప్పుకునే మనం కనీసం ఈ విషయంలోనైనా ముందుకుపోయే సావకాశం కల్పిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI —Deficit ఎక్కువఉన్నది కాబట్టే ముందుకుపోవడం అంటున్నారు ప్రస్తుతంలో వీలుఉండదుఅనుకుంటాను

16th October 1956]

SRI VAVILALA GOPALA KRISHNAYYA — పూర్వం Councils లో postage లేకుండా వేస్తే గవర్న్మెంటు receive చేసేవారు Government of India వారు Provincial Government కూడా

Mr SPEAKER — But new revenues are borne between the centre and the states It is a central revenue

SRI VAVILALA GOPALAKRISHNAYYA —డబ్బు ఇవ్వనక్కర లేకుండా postage లేకుండా పంపినా తీసుకుంటాము అని postal వారికి చెబితే కుదురుతుంది ఆవిధంగా చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — పార్లమెంటు మెంబర్లకు కూడా లేని సౌకర్యం మీరు కోరుతున్నారు Postal Department వారిది వారికే లేని సౌకర్యం మీకు ఇస్తే discrimination కావచ్చు

SRI M NAGI REDDI — M Ps కు అనేక ఇతరసౌకర్యాలున్నాయి రు 10 వేలు ఇస్తే గవర్న్మెంటుతో correspondence చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది ఈ విషయమై ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — ఇటువంటి ఖర్చులు మెంబర్లకు ఉంటాయనే— తమ constituency లో తిరగటానికి postal ఖర్చులు అవుతాయనే— 1937 లో జీతం అనేది ఏర్పాటుచేశారు అంతకుముందు జీతంకూడా లేదు

SRI A KALESWARA RAO — ఇటువంటి చిన్న concessions ఇవ్వక పోతే ఇవ్వకపోయారు — కాని రైళ్లలో state అంతా తిరుగుటకు free passes యిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — Bus లలో free passes యివ్వడానికి ప్రయత్నంచేస్తాము

Release of prisoners

403

* 852 Q SRI A VENKATARAMA RAJU —Will the Hon the Deputy Chief Minister be pleased to state

Whether the Government Propose to release all the prisoners in the State on the eve of the formation of the Andhra Pradesh ?

THE HON Dr B GOPALA REDDI —No Sir

[16th October 1956

SRI B SANKARAIAH — హైదరాబాదులోని రాజకీయ ఖైదీల విషయం అలోచిస్తామని హైద్రాబాద్ ప్రభుత్వంవారు సమాధానంచెప్పారు అందువల్ల మనప్రభుత్వంవారుకూడా ఆలోచించి హైద్రాబాదుప్రభుత్వంవారు తీసుకున్న చర్యలకు అనుగుణ్యమైనచర్యలు తిసుకుంటారా ?

THE HON Dr B GOPALA REDDI — హైద్రాబాదు ప్రభుత్వంవారు ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు ఇక్కడి రాజకీయ ఖైదీలు లేరని Inspector General of Police చెప్పారు

SRI PILLALAMARRI VENKATESWARLU — మనకు రాజకీయ ఖైదీలున్నది లేనిది I G of Police నిర్ణయించాలా ?

THE HON Dr B GOPALA REDDI — ముందుగా రాజకీయఖైదీలు అనేమాటకు definition చేబితే I G of Police లేక I G of Prisons నిర్ణయించాలా అనేవిషయం తరువాత మాట్లాడుకోవచ్చును రాజకీయఖైదీలు అనేదానికి గౌ॥ సభ్యులు definition చెప్పాలి

SRI A KALESWARA RAO — బందిపోటుతనం చేసినవారూ బలాత్కారాలు నరికినవారూ - ఇటువంటివారు రాజకీయ ఖైదీలక్రింద వస్తారా? లేక మామూలుగా technical లో పాలు చేసినవాళ్లు sedition మాట్లాడినవారూ మాత్రమే రాజకీయఖైదీలుగా పరిగణింప బడతారా ?

THE HON Dr B GOPALA REDDI — బందిపోటు దొంగలు, తలకాయ తీసినవారూ రాజకీయ ఖైదీలుగా లెక్కింపబడరు

SRI M NAGI REDDI — 60 సంవత్సరముల కాంగ్రెసు పోరాటంలో జాతీయోద్యమ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వంవారు సత్యాగ్రహం చేసినవారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించకుండా Criminal case గానే చేశారు Criminal tribes కు ఒక Act ఉన్నది గదర్ ఉద్యమంలో జరిగిన పోరాటంలో కూడ బ్రిటిష్ప్రభుత్వం పైజెప్పిన విధంగానే చేసినది ఇప్పుడు రైతు - కూలీలయిన ప్రజలకు సంబంధించిన సమస్యలపై ఖైదులో ఉన్నవారున్నారు పోలీసువారు వారికిఉండే మామూలు అధికారంతో criminals క్రింద జేస్తున్నారు కాబట్టి ప్రభుత్వంవారు దానిని పరిశీలించి, గత చరిత్రనుకూడా పునర్విమర్శించుకొని తగు విధంగా ఆలోచిస్తారా ?

(No answer)

16th October 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU — అల్లూరి సీతారామ రాజు భగత్ సింగ్ మొదలయినవారిని రాజకీయ ఖైదీలుగానూ వ్యక్తులుగానూ, గుర్తించి మిగిలినవాటి విషయం ఆలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI —పరరాజ్య శృంఖలాలనుండి తప్పించడానికి ప్రయత్నంచేసిన యోధులందరూ రాజకీయ ఖైదీలే

Note An asterisk* at the commencement of a speech indicates revision by the Members]

II MOTION UNDER RULE 74 OF THE ASSEMBLY RULES

(1) Age limit of 15 years for boys appearing for School Final Examination

Mr SPEAKER — Sri Narasimhappa Rao wants to draw the attention of the Hon the Chief Minister as regards the age limit of 15 years for boys appearing for School Final Examinations This question was already answered

SRI P NARASIMHAPPARAO — అధ్యక్షా ! Matriculation వారికి యూనివర్సిటీవారు exemption ఇస్తున్నారు ఆంధ్రప్రదేశ్ వస్తున్నది విద్యార్థులుఉత్సాహంతో ఈసంవత్సరంపరీక్షలకు attend అవుతుంటే ఈ సంవత్సర మైనా exemption యిస్తే బాగుంటుంది యూనివర్సిటీవారిస్తున్నారు అందువల్ల విద్యార్థులకు ఈసంవత్సరం exemption ఇవ్వవలసినదిగా Chief Minister గారిని కోరుతున్నాను

THE HON Dr B GOPALA REDDI — యూనివర్సిటీవారిచ్చేదేమీ లేదు వారు 50 రూ॥లు తీసుకొని S S L C కినీ Matriculation కునూ ఇస్తూ ఉంటారు S S L C కి Director గారు ఇవ్వాలి క్రిందటినెల 20 వ తేదీన నేను గుంటూరువెళ్లినపుడు Director of Public Instruction తోనూ ఇద్దరు Vice Chancellors తోనూ మాట్లాడాను మొన్న pass చేసిన G O ను సడలించకుండా వుంచే మంచిదని వారు సలహాయిచ్చారు కాబట్టి ఇది దీర్ఘంగా ఆలోచించవలసిన విషయం

III POINT OF INFORMATION RE OPENING OF FAIR PRICE SHOPS IN GUNTUR DISTRICT

SRI PRAGADA KOTAIAH — ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే మేము ప్రభుత్వదృష్టికి తీసుకురావడం fair price shops ఏర్పాటు చేస్తామని వారు చెప్పడం జరిగింది గుంటూరు జిల్లాలో Co operative societies ఇంతవరకూ ఏర్పరచడం జరగలేదు కాబట్టి fair price shops ను వెంటనే ఏర్పాటు చేయుటకు ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తారా? ఇంతవరకు చేసిన ప్రయత్నం ఏమిటి? ఎందువల్ల ఇప్పటికింకా జరగలేదు?

Mr SPEAKER — You please give me a motion tomorrow

THE HON Dr B GOPALA REDDI — మన రాష్ట్రంలో 40 shops పెట్టుటకు Board of Revenue వారు ఉత్తరవులు జారీచేశారనుకొంటాను అవి open అయి వుండవచ్చు ననుకుంటాను

IV ADJOURNMENT MOTIONS RE HAVOC CAUSED BY FLOODS IN PITHAPURAM TALUK

Mr SPEAKER —The Hon Memeber Sri V Gopalakrishna has given notice of an adjournment motion, viz

"This House stands adjourned to discuss the matter of public importance, i e the havoc caused by the recent heavy floods and rain in Pithapuram taluk and the damage and loss to the people and crops

SRI V GOPALAKRISHNA — గత 20 రోజులనుంచీ కురిసిన వర్షాల వల్ల కొండేరు పొంగి ప్రవహించింది తూర్పు వానలవలన ప్రతి సంవత్సరంకూడా పిఠాపురం నీటితో మునిగిపోతున్నది Estates నుండి ప్రభుత్వంవారు తీసుకున్న తరువాత కాల్వగట్టులను మరమ్మతు చేయకపోవడం మూలాన ఇటువంటి పరిస్థితి ఏర్పడుచున్నది 8 రోజులనుంచి సుమారు 6 వేల ఎకరాల భూమి నీటిలో పూర్తిగా మునిగిపోయింది నేను Assistant Engineer గారు, Deputy Tahsildar గారూ పర్యటించి చూచాము అచ్చట గ్రామాలలోని వీధులన్నీ 5, 6 అడుగుల లోతు నీటిలో మునిగిఉన్నాయి హరిజనుల ఇళ్లు అనేకం కూలిపోయినవి ప్రభుత్వంవారు ఈ గండ్లన్నింటినీ వెంటనే పూడ్పిస్తూ, కాల్వల గట్టులను ఎత్తుచేసి లంక భూములను ఖాళీచేయించి వరదల సమయంలో వరదనీరంతా పాకేటట్లుగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను అనేక గ్రామాలు Islands వలె form అయినాయి సుమారు 9 రోజులు రాకపోకలుగాని, సమాచారంగాని ఏమీ సాగలేదు

గొల్లప్రోలు అనే గ్రామందగ్గర గండికి 100 రూ॥లు ఖర్చుచేసినట్లయితే 800 ఎకరాలలో పంట పండించుకొనుటకు అవకాశం వుంది ఇంజనీరింగు staff యొక్క అశ్రద్ధవల్ల ఆ పని జరుగలేదు చేబ్రోలు గొల్లప్రోలు గ్రామాలలో 15 లక్షల వరకు ఆదాయం వచ్చే మిర్చిపంట పోయినది ఇటువంటి పరిస్థితులు ఇకముందు రాకుండా చేయుటకు ప్రభుత్వం వారు తగుశ్రద్ధ వహించాలని కోరుతూ ముగిస్తున్నాను

THE HON SRI K CHANDRAMOULI —ఒక్కొక్కసారి దుర దృష్టవశాత్తు అతివృష్టి వలనగాని అధిక వరదలవల్లగాని విపరీతమైన నష్టాలు కలగడం తరచు మనం చూస్తూనే ఉన్నాము అటువంటివి జరిగినప్పుడు—కాల్వలకు గండ్లుపడినా చెరువులకు గండ్లు పడినా వెంటనే వాటన్నింటినీ పూడ్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే వున్నది కాని ఒక్కొక్కసారి కొన్ని చోట్ల మనం ప్రయత్నం చేసినప్పటికి కూడా వెంటనే అట్టి పనులు చేయుటకు సాధ్యం కాని పరిస్థితులుంటాయి కాని ఇటువంటివాటిని సాధ్యమైనంతవరకు వెంటనే చేయుటకు ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని హామీ ఇవ్వగలను

Mr SPEAKER —I don t think it is a fit motion for adjournment So, I rule it out of order

(2) *Misuse of a Jeep car belonging to the Central Social Welfare Department*

Mr SPEAKER —The Hon Member Sri E Nagayya wants to call the attention of the Hon Minister for Local Administration and Excise regarding the misuse of the jeep belonging to the Central Social Welfare Department for carrying illicit liquor

SRI E NAGAYYA —అధ్యక్షా ! మొన్నటి meeting లో నేను ఒక adjournment motion ప్రవేశ పెట్టాను దాని మీద ఇంతవరకూ ఏ విధమైన action కూడా తీసుకోలేదు M D B 420 Jeep car ను పోలీసువారు 4 5 రోజులు custody లో పెట్టి మళ్ళి వదిలిపెట్టి case enquiry చేస్తున్నామన్నారు ఇంతవరకు సరైన బుజువు దొరకలేదని చెప్పిన బోగట్టు పై మళ్ళ adjornment motion తీసుకు రావలసిన పరిస్థితి ఏర్పడింది ఈవిధంగా చూసినట్లయితే Government of India అని వున్న కారులన్నికూడా ఈవిధంగా చేస్తున్నాయనే నమ్మకం కల్గుతున్నది అట్లా కాకుండా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

THE HON SRI A B NAGESWARA RAO —అధ్యక్షా విచారణ జరుపుటకోసం గౌ॥ సభ్యులిచ్చిన adjournment motion ను Department కు ఎంఎంచడం జరిగినది దీని మీది ఇంకా రిపోర్టు రాలేదు ఈ Meeting close అయ్యే లోపుగా అ Department కు ఒక Telegram అయినా యిచ్చి కొంత రిపోర్టు నయినా తెచ్చి సభ్యులకు అందజేస్తాము కాని ఈ జీపు Government of India ది కాదు Central Social Welfare కు సంబంధించినది

(3) Disrepair of breached tanks in Paravada firka

Mr SPEAKER — The Hon Member Sri E Nagayya again wants to call the attention of the Hon Minister for Land Revenue regard ing disrepair of breached tanks in Paravada firka

SRI E NAGAYYA — వైజాగ్, అనకాపల్లి తాలూకాలలోని చెరువులకు గండ్లుపడి 8 సం లు అయినది ఇంతవరకూ వాటిని మరమ్మతులు చేయిలేదు అక్కడి రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు నేను ఎన్నోసార్లు representation చేసి అక్కడకు ఇంజనీర్లను తీసుకువెళ్ళి చూపించినప్పటికీ ఇంతవరకూ ఏమీ పని జరగలేదు ఏదైనా చేయమంటే వారు villagers దగ్గరకు పోయి మీ చెరువు బాగుచేస్తాము 200 రూ లు ఇస్తావా? 300 రూ లు ఇస్తావా?" అని బేరాలాడుతూ వారి ఇష్టంవచ్చిన చెరువులను బాగుచేస్తున్నారే కాని ఎన్ని పర్యాయములు చెప్పినప్పటికిన్ని అవసరమైనవాటిని బాగుచేయకపోవడంవలన విచారమును ప్రకటిస్తూ ప్రభుత్వంవారి దృష్టికి తీసుకువస్తున్నాను

THE HON SRI K CHANDRAMOULI — నేను ఇదివరకే మనవి చేశాను ఇటువంటివి వచ్చినపుడు ప్రభుత్వము కూడా కావలసిన సహాయము మొదలైనవి వెంటనే ఇవ్వడం జరుగుతున్నది ముఖ్యంగా శ్రీకాకుళం ప్రాంతంలో జరిగినటువంటి విషయాలు కూడా చెప్పాను కనుక బుద్ధిపూర్వకంగా అక్కడ ఉద్యోగస్థులు గాని ఇతరులు గాని ఎవరైన జాప్యంచేస్తున్నారని గాని లేక ఇంకా ఇతరత్రా లోపాలు ఏమైనా ఉంటే అవి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా విచారిస్తాము

సామాన్యంగా చెరువులు చాలచోట్ల గండ్లుపడుతూఉంటాయి గౌరవనీయులైన సభ్యులకు గాని లేక స్థానికంగా ఉన్నవారికి గాని వారి చెరువే ప్రధానంగా కనపడుతుంది రెండవది కనపడకపోవచ్చు ఒకటి తీసుకొన్నపుడు రెండవది తొందరగా తీసుకొనలేదనే కారణాలు కూడా ఉంటే ఉండవచ్చు ఏమైనప్పటికి అటువంటి complaints ఉంటే తప్పకుండా విచారించి వాటిని సవరించి, సరిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది

16th October 1956]

Mr SPEAKER — The complaint is that preference is given for corrupt motives

THE HON SRI K CHANDRAMOULI — అదిసరే అటువంటివి ఉంటే విచారణ చేస్తాము ఋజువు అయితే తగిన చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను

SRI E NAGAYYA — అధ్యక్షా నాకు ఏ చెరువుక్రింద పొలాలుగాని భూములు గాని ఉండి చేసినవనికాదు Public కోసమే చేస్తున్నాను ఎవరైన కొందరు సభ్యులకు పొలము ఉండి interest తో చేస్తే చేయవచ్చు దీనిని మీరలా భావించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను

THE HON SRI K CHANDRAMOULI — స్థానికంగా అభిమానం ఉండవచ్చునన్నాను గాని వారికి interest ఉన్నగని personal గా చెప్పలేదు

Mr SPEAKER —There is no aspersion against the Hon Member

V MESSAGE FROM THE GOVERNOR
Re, Report of the Andhra Public Service Commission

Mr SPEAKER —I have to announce to the House that the following message d/30th September 1956 from the Governor of Andhra

'In pursuance of clause (2) of Article 323 of the Constitution of India I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra, hereby cause a copy of the Report of the Andhra Public Service Commission to be laid on the table of the Andhra Legislative Assembly and as there has been no case of rejection or deviation from the advice tendered by the Andhra Public Service Commission, no explanatory memorandum is required'

VI GOVERNMENT MOTION
DRAFT RULES TO THE MADRAS MOTOR VEHICLES (TAXATIONY OF PASSENGERS AND GOODS) ACT, 1952

THE HON SRI D SANJIVAYYA —Sir, I rise to move

' In pursuance of sub section (2) of section 4 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952) herein after referred to as the said Act), the following draft amendment to the schedule to the said Act which it is proposed to make in exercise of the powers conferred by sub section (2) of section 4 of the said Act be approved"

Sri D Sanjivayya] [16th October 1956

Draft Rules

In the said Schedule —

(1) for sub rule (4) of rule 1, the following shall be substituted namely —

'(4) For the quarters ending with the 31st December 1953 the 31st March 1954, the 30th June 1954, the 30th September 1954 the 31st December 1954 the 31st March 1955 the 30th June 1955 30th September 1955, 31st December 1955 and 31st March 1956, the amount of the composition fee calculated with reference to clause (a) or clause (b) of sub rule (1) in respect of stage carriages and public carrier vehicles which, until the 30th September 1953 were plying on routes which have become inter State routes lying party in the Andhra State and partly in the territory transferred to the Mysore State, as a result of the formation of the Andhra State with effect from the 1st October 1953, shall be payable at the same rates at which, and at the same places where it was being paid for the quarter ending the 30th September 1953'

(2) after sub rule (4) of rule 1, the following sub-rule shall be added, namely —

'(5) The provisos to sub rule (1) of rule 1 shall cease to be operative on and from the 1st October 1955 and the composition fee calculated with reference to clause (a) or clause (b) of sub rule (1), in respect of vehicles playing on inter-State routes lying partly in the Madras State and partly in the Andhra State, shall, with effect from that date, be paid in the State where the vehicles are registred and normally kept'

EXPLANATORY NOTE IN RESPECT OF THE PROPOSAL TO AMEND THE SCHEDULE TO THE MADRAS MOTOR VEHICLES (TAXATION OF PASSENGERS AND GOODS) ACT, 1952

Consequent on the formation of the Andhra State from 1 10 1953 certain routes lying in the Composite Madras State have become inter, State routes lying partly in the Andhra and partly in the Madras State or in the territory transferred to the Mysore State

2 As a purely working arrangement for the quarters ending 31st December, 1953, 31st March 1954, 30th June 1954, 30th September 1954, 31st December 1954, 31st March 1955 and 30th June 1955 it was ordered in consultation with the Mysore Government that the operators of the

16th October 1956] [Sri D Sanjivayya

stage carriages and the public carriers plying on the inter State routes lying partly in Andhra and partly in the territory transferred to the Mysore State be allowed to pay tax under the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act 1952 at the rates existing in the Composite Madras State and at the places where they were usually paying the tax prior to 1st October 1953 As the above arrangement was at variance with the provisions of the Schedule to the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act 1952 the Schedule was suitably amended in G O Ms No 1733 Public Works and Transport dated 27 8 1955 In consultation with the Mysore Government it was ordered that the above interim arrangement might be continued for the quarter ending 30th September 1955 31st Decem ber 1955 and 31st March 1956 It has therefore become necessary to amend sub rule 4 of rule 1 of the Schedule to the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952

3 With a view to encourage the inter State motor transport and to give tax relief to the operators it has been ordered in consulation with the Madras Government that on and from 1 10 1955 the normal tax under the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 should be collected in respect of the stage carriages and the public carriers plying on the inter State routes lying partly in the Andhra State and partly in the Madras State subject to the condition that the proceeds of the tax may be apportioned between the two States in the following manner —

(i) Proceeds of tax in respect of stage carriages

In proportion to the mileage traversed in each State

(ii) Proceeds of tax in respect of public carriers

In equal proportion

As the above arrangement is at variance with the arrangement already entered into and provided for in the provises after clause (b) of sub rule (1) of rule 1 of the Schedule to the Act, it has become necessary to further amend the Schedule to the Act suitably"

Rules మొదలైనవన్నీ కూడా ఇంతకుముందే cerculate చేసినాము ఇవి ఆంధ్రరాష్ట్రం ఏర్పడకముందు ఉభయప్రాంతాలలో నున్నటువంటి కొన్ని routes ఇప్పుడు అవి inter-state routes గా మారిపోయినాయి అంటే మద్రాసురాష్ట్రం లో కొంతభాగం తిరగడం ఆంధ్రరాష్ట్రంలో కొంతభాగం తిరగడం, ఆదేవిధంగా

Sri D Sanjivayya] [16th Octber 1956

మైసూరు రాష్ట్రంలో కొంతభాగం తిరగడం, ఆంధ్రరాష్ట్రంలో కొంతభాగం తిరగడం సంభవించింది ఆ సందర్భంలో 1-10-56 నుంచి ఏ ఏ tax లు కట్టాలి ఎట్లా కట్టాలి అనేటటువంటి విషయంలో మద్రాసు ప్రభుత్వానికి ఆంధ్రప్రభుత్వానికి ఒక ఒడంబడిక జరిగింది ఆ ఒడంబడిక ప్రకారం బస్సులమీద ఒకే tax వసూలు చేయడం ఎన్ని మైళ్లు మద్రాసురాష్ట్రంలో తిరుగుతోందో ఆంధ్రరాష్ట్రంలో ఎన్ని మైళ్లు తిరుగుతోందో లెక్కచూచుకొని ఆ నిష్పత్తిప్రకారం డబ్బు పంచుకోవడం జరుగుతోంది లారీల విషయంలో 1½ tax collect చేసి అందులో సగము మద్రాసుకు, సగము ఆంధ్రకు అని మొదటఅనుకున్నాము 1955 సెప్టెంబరు ఆఖరుకు permanent arrangement కు వచ్చినాము అప్పుడు బస్సులమీద యథాప్రకారంగా ఉంచి లారీలమీద $1\frac{1}{8}$ అనేది $1\frac{1}{8}$ కు reduce చేసి సగము మద్రాసు, సగము ఆంధ్ర పంచుకొంటున్నాము 1-4-56 దాకా మైసూరురాష్ట్రంలో కూడా బస్సులమీద లారీలమీద ఒకే tax వసూలుచేసి ఎన్ని మైళ్లు అక్కడ తిరుగుతోందో ఎన్ని మైళ్లు ఇక్కడ తిరుగుతోందో ఆ నిష్పత్తిప్రకారం పంచుకోవడం జరుగుతోంది అయితే 1-4-1956 నుంచి మైసూరు రాష్ట్రానికి సంబంధించినంత వరకు అక్కడ ఇక్కడ tax కట్టవలసిన పద్ధతి పర్వడింది ఇంకా మైసూరు రాష్ట్రంలో permanent arrangement కు రాలేదు ఈ మధ్యన మేము సంప్రదింపులు జరిపితే States Reorganization అయ్యేంతవరకుకూడా మాకు మాట్లాడడానికి అవకాశంలేదని మైసూరు ప్రభుత్వంవారుచ్చారు ఈ మార్పులను మేము schedule లో ఏర్పాటు చేసుకోవాలి మామూలుగా Schedule లో ఒకే tsx కట్టాలని ఉన్నది Schedule లో ఈ మార్పు చేయకపోయినట్లయితే విరుద్ధంగా ఉంటుందని ఈ విధంగా ఈ rule ను Schedule లో సవరిస్తున్నాము

SRI S VEMAYYA — అధ్యక్షా, మంత్రిగారు చెపుతూ ఉమ్మడి మద్రాసురాష్ట్రం నుంచి మనం విడిపోయేటప్పుడు మనకు వాళ్ళకు ఒక compromise జరిగింది అన్నారు నెల్లూరునుంచి మద్రాసుకు ఒక బస్సు route ను sanction చేసినట్లు తెలిసినది ఈ route లో మద్రాసు రాష్ట్రంవారు రెండు బస్సులు నడుపుతున్నారు, కాని మన రాష్ట్రంవారెవరికి ఇంతవరకు licence ఇవ్వలేదు

THE HON SRI D SANJIVAYYA —ఆయన tax కు సంబంధించి మాట్లాడడంలేదు మద్రాసువాళ్ళు రెండు బస్సులు నడిపితే, మనంకూడా రెండు

16th October 1956] [D Sanjivayya

నడపాలి అని reciprocal arrangement గురించి మాట్లాడుతున్నారు That is a different matter

SRI S VEMAYYA — Different matter అయినప్పటికి మనకు tax రావాలి డబ్బు రావాలి డబ్బులేదని మనం ఒక ప్రక్కన మొత్తుకొంటున్నాము ఆ రాష్ట్రంవాళ్ళు డబ్బు సంపాదించుకొంటున్నారు బస్సులు run చేస్తున్నారు ఇప్పటివరకు మన రాష్ట్రంవాళ్ళు ఏ నిర్ణయం చేయకుండా licence లు ఇవ్వకుండా ఉన్నారు ఈ సందర్భంలోనే వెంటనే ఎవరికో ఒకరికి licence లు ఇస్తే బాగుంటుంది ఇప్పటికే మనం చాలవరకు నష్టపడిపోయాము కాబట్టి వెంటనే route open చేసేదానికి ప్రభుత్వము పూనుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

THE HON SRI D SANJIVAYYA — Nellore-Madras విషయం High Court కు వెళ్ళింది Writ petition pending లో ఉన్నదని మనవి చేస్తున్నాను

SRI A KALESWARA RAO — ఈ విషయంలో రెండు ఆక్షేపణలు ఉన్నాయి (1) Sub ordinate Legislation విషయంలో కమిటీని వేశారు దానికి గౌరవనీయులైన మంత్రిగారే అధ్యక్షులు ఇంతవరకు ఒక meeting కూడా ఎలవకుండా neglect చేశారు

Mr SPEAKER — That matter has already been brought to the notice of the Assembly by Sri Vavilala Gopalakrishnayya

SRI A KALESWARA RAO — ఇప్పుడు మళ్ళీ ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను కనుక అందాకా దీనిని ఆపవలసందని నా మనవి రెండవది మనం arrangement చేయడంవల్ల మద్రాసు రాష్ట్రంనుంచి సరకులన్నీ మన ఆంధ్రదేశంలోకి వస్తున్నాయని దేశంలో గోలగా ఉన్నది దీనివల్ల ఏమీ లాభం లేదు కాబట్టి ఆంధ్రదేశానికి ఆర్థికంగా నష్టమని అభిప్రాయ పడుతున్నటువంటి వాళ్లలో నేను ఒకడిని వర్తక వ్యాపారాలకు tax ముఖ్యము మనకు imports ఎక్కువ అవుతున్నాయి అక్కడ పన్నుచెల్లించడం ఇక్కడ పన్ను చెల్లించడం అనే Mysore arrangement మంచిదిగాని free గా ఇచ్చామంటే ఆదాయంరాదు కాబట్టి మద్రాసుతో మనం చేసుకొన్న arrangement తప్పని మనవిచేస్తున్నాను.

DRAFT RULES TO THE MADRAS MOTOR VEHICLES (TAXATION OF PASSENGERS AND GOODS) ACT, 1952

[16th October 1956

THE HON SRI D SANJIVAYYA — Tax fixation గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు Sub ordinate Legislation కు సంబంధించినటువంటి committee ని last session లోనే form చేశాము వారు మనకుఉన్నటువంటి ఒడంబడికే బాగున్నదని చెప్పారు ఇక్కడో tax, అక్కడో tax కట్టవలసిందే అన్నారు ఇటీవల ఢిల్లీలో రవాణా శాఖామాత్యుల సమావేశం జరిగింది లారీలకు సంబంధించి మద్రాసుకు ఆంధ్రకు జరిగినటువంటి ఒడంబడికలో 1⅛ అని మీరు అనుకొన్నారు కాని ⅛ వంతుకూడా తీసివేయవలసింది రెండు రాష్ట్రాలలో తిరిగి ఒకే tax వసూలుచేస్తే ఏపద్ధతిమీదఅయినాసరే మీరు గుంచుకోండి ఒక vehicle కు ఒకటికంటెమించి tax కట్టడం మంచిదికాదని' వారు చెప్పినారు ఆ సలహాను పాటించడానికి మద్రాసుప్రభుత్వం అంగీకరించింది మన ప్రభుత్వాన్ని చర్చలకు ఆహ్వానించింది అప్పుడు ⅛ tax కూడా పోతుంది ఒకే tax మిగులుతుందని మనవి చేస్తున్నాను

SRI PILLALAMARRI VENKATESWARLU — ఇప్పుడు High court లో writ petition పడవేసినది tax వసూలు చేసేదానిమీదా ? లేక బస్సు రూట్లు ఇచ్చేవిషయంలోనా ?

ఇప్పుడు BEZWADA HYDERABAD ఒకబస్సు run అవుతోంది దానికి వసూలుచేసే tax rate చాల ఎక్కువగాఉంది సీటుకు 9 రూపాయలు మైలుకు వసూలుచేయడం జరుగుతోంది అంటే మైలుకు అణాచొప్పున వసూలు చేస్తున్నారనుకోండి ఇప్పుడు మనకుఉన్నటువంటి rules ప్రకారం surcharge అంతాకలిపి 7½ దమ్మిడీలు వసూలుచేయాలి Bus routes ఇచ్చేటప్పుడు licenceలు ఇచ్చేటప్పుడు చాలమోట్ల ఎక్కువమంది operators కావాలి కావాలి అని అడుగుతున్నారు ఏకారణంచేతనో routes ఇవ్వడంలేదు అందువల్ల over load చేయక తప్పడంలేదు నామటుకు నేను తొందరగావెళ్లాలి నేను ఒక్కడినేగనుక ఎక్కించుకోండి అని చెపుతూఉంటారు లేకపోతే అక్కడే ఉండిపోవలసివస్తుంది అందువల్ల bus routes ఇచ్చేవిషయంలో గవర్నమెంటుచాలా liberal policy ని adopt చేయాల్సినఅవసరం ఉన్నది Over load చేశారని ఎవరైనాచెపితే వాళ్లను ఎక్కించుకోకుండాఉండడం కూడా చూస్తూనేఉన్నాము ప్రజలు అనేకబాధలకు గురిఅవుతున్నారు Existing Policyని మార్చి ఎక్కువగా routeలను liberal గా ఇవ్వవలసిందని తెలియజేస్తున్నాను Bezwada - Hyderabad route కు వసూలుచేసేటటువంటి tax తగ్గించే విషయం routes ఎక్కువచేసేవిషయం ఆలోచించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను

16th October 1956]

THE HON SRI D SANJIVAYYA — అధ్యక్షా, వెంకటేశ్వర్లుగారు చెప్పినట్టువంటిదాంట్లో మొదటి point tax గురించి High court కు వెళ్లారా లేక ronte ను గురించి వెళ్లారా అనేది Route ను గురించి court కు వెళ్లారని మనవి చేస్తున్నాను రెండవది హైద్రాబాదునుంచి వచ్చేబస్సులలో చాలాఎక్కువ charge చేస్తున్నారని అంటున్నారు అవి Express Buses కాబట్టి మామూలు బస్సులకంటె అదనంగా rates వేయడానికి వారికి అధికారము ఇవ్వబడింది మనరాష్ట్రములో కూడ ఇక్కడనుంచి గుత్తికిపోయి వచ్చేటటువంటి Express bus కు ఎక్కువ rates charge చేయడానికి వారికి అధికారము ఇచ్చినాము ఇంత limit వరకు చేయవచ్చుఅని ఇచ్చినాము కాని వారు అంతవరకు charge చేయడంలేదు ఇంకా తక్కువగానె charge చేస్తున్నారు మూడవది చాలా ప్రాంతాలలో ఎక్కువ బస్సులు వేయవలసందని చెప్పారు ఇప్పుడు బెజవాడ - బందరు route ఉన్నది అక్కడ ఇప్పుడు నాలుగో పదో బస్సులుఉంటే ఇంకా నాలుగైదు బస్సులు వేయండి, ఎక్కువ overload చేస్తున్నారుఅని చెప్పారు ఆవిధంగా మేము ఒక ప్రతిపాదన చేశాము ఆవిధంగా మేము ప్రతిపాదన చేసినప్పుడు ఇదివరకు నడుస్తున్నటువంటి ఆ నాలుగైదు బస్సు ఆపరేటర్లువచ్చి మాకే ఇప్పుడు చాలా నష్టము వస్తున్నదిగనుక అదనంగా బస్సులు పెట్టకూడదని objections చేస్తున్నారు అయితే ఇంత overload ఎందుకు ఉంటున్నది ఎక్కువమంది passengers ఉంటే గదా overload ఉంటున్నది కనుక బస్సులు చాలవుకనుక కొత్తవి వేస్తామని notify చేస్తే మొట్టమొదట దానికి apply చేసేవారు ఎవరుఅంటె అదనంగా బస్సులు వేయకూడదుఅని మొదట strong గా oppose చేసినవారే మొట్టమొదట application వేస్తున్నారు అందుకనే నేను files మీద clear గా వ్రాస్తున్నాను ఇక్కడ అదనంగా route వేయకూడదు మూడుబస్సులు చాలును అని వ్రాసి ఉంటే 80 మంది capacity గల బస్సులో 80 మంది ని వేస్తున్నారుఅంటె 60 మందిని overload వేస్తున్నారు గనుక ఇంకొకబస్సు పెట్టాలని ఖచ్చితంగా ఉత్తరువులు ఇస్తున్నాము అందువల్ల వెంకటేశ్వర్లుగారి అనుమానము తొలగిపోతుంది అనుకొంటాను

SRI M NAGI REDDI — అధ్యక్షా ఈ బస్సురూట్సు ఇచ్చేవిషయంలో మాత్రము మా తాలూకాలో ఒకటి స్పష్టంగా కనపడుతున్నది అది మంత్రిగారిదృష్టికి తీసుకురావలసియున్నది ఇప్పుడు నాగార్జునసాగర్ పని మాచెర్ల సిమెంటు Factory పని విపరీతంగా పెరిగినతరువాత వచ్చిపోయే workers

ఎక్కువ అయినారుగనుక బస్సురూట్లు పెంచండని చాలామంది చెప్పుతున్నప్పటికి ఉన్న Bus Services కే extension ఇవ్వడం తప్పతే ఇంతవరకు ఎన్నులున్న శౌరయ్యగారికి బ్రహ్మారెడ్డిగారికి శివారెడ్డిగారికి గుత్తకు ఇచ్చినట్లుగా వీళ్లకే ఇవ్వడం తప్పతే extra బస్సులు చేయడంలేదు ఈ విషయమై పెద్ద ఆందోళన జరిగినతరువాత ఒక బస్సు గుంటూరునుంచి మరొకబస్సు రంధికొండనుంచి బయలుదేరడానికి ఉత్తరువు ఇచ్చారు అయినప్పటికి రోజూ వెళ్ళే passengers ఎక్కువకావడంవల్ల overload ఎక్కువగా చేయడంజరుగుతున్నది దీన్నిగురించి పోలీసుకు complaints పెట్టినా వారిని ఉచితంగా తీసుకుపోతున్నారు కాబట్టి, Police వారు దానిలో భాగస్వాములై overload cases ను పట్టుకోవడంలేదు పోని ఆకేసులను గట్టిగా పట్టుకొంటే ఏమి అవుతుంది అంటే passengers ను అడ్డగించారని మామీదే పడే పరిస్థితులు ఉన్నాయి కనుక overload ఎక్కువగా ఉన్నది పైగా ముఖ్యమంత్రిగారితో bus routes, lorry routes పెయాలని చెప్పినప్పటికికూడాను ఉన్నవారే చాలా నష్టపడుతున్నారని అన్నారు కాని మా తాలూకాలో బస్సుసర్వీసు మొత్తంగా తీసుకొన్నటువంటి Sourayya Buses వాళ్లు మొదట్లో దాచేపల్లిలో ఒకరిక్రింద ఒక బస్సురూటులో భాగంగా ఉండినటువంటివారు ఇప్పుడు మొత్తము 50 బస్సురూట్లు పొందిఉన్నారు కనుక వాళ్లు దివాళా ఎత్తడమనేదిలేదు 1948, 50 సంవత్సరం ఆ ప్రాంతములో బస్సురూటు తీసుకొన్నటువంటి శివారెడ్డిగారు, బ్రహ్మారెడ్డిగారు ఇప్పుడు ఒక్కొక్కరు 45 బస్సులు పెంచినటువంటి instances ఉన్నాయి అందువల్ల, వీరు మార్వాడి వాళ్లదగ్గర తీసుకొని ఇవ్వలేక దివాళాఎత్తినారు అని చెప్పడం సరియైనదికాదు గుంటూరు జిల్లాకు సంబందించినంతవరకు, సత్యనారాయణసర్వీసు, శౌరయ్య, బ్రహ్మయ్య బస్సుసర్వీసులు తీసుకొని చూడండి

THE HON SRI D SANJIVAYYA — It is totally irrelevant here The present rules relate to inter State transport

Mr SPEAKER —The rules are in respect of buses plying between two States, the Hon Member is going into the whole policy of road trasport This is about the distribution of the proceeds of the inter-State buses between Andhra and Madras and Andhra and Mysore

THE HON SRI D SANJIVAYYA —This is in respect of bus services between Andhra and Madras, and between Andhra and Mysore

16th October 1956]

SRI VAVILALA GOPALAKRISHNAYYA —ఈవిషయం మూడు సంవత్సరములనుంచి కుడ తేలకుండా నడుస్తున్నది అది బహుశా ముఖ్య మంత్రి గారు చెప్పినట్లు Zonal Councils కు వెళ్ళవలసి వస్తుందేమో కాని మనరాష్ట్రంలో ఇతర రాష్ట్రపు బస్సులు నడచినప్పుడు పద్ధతి ప్రకారము గవర్నమెంటు బస్సుల మీద డబ్బు వసూలుచేయరు కనుక వాళ్ళబస్సులు మన lines మీద నడిస్తే డబ్బు రావడం లేదు మనకు nationalisation లేదు గనుక మన బస్సులు అక్కడ పోతూఉంటే దానికి దీనికి reciprocal గా సరిపోతుందేమోనని అనుకోడానికి అవకాశం లేకుండా ఉన్నది కనుక మద్రాసు గవర్నమెంటు బస్సులను ఎక్కడైతే నడుపుతున్నదో ఆ areas లో మన గవర్నమెంటైనా నడపాలి లేకపోతే Taxation proposals లో లాభము వచ్చేటట్లు చేయాలి అవిధంగా చేయకపోతే మనము నష్టపోతామని అనుకొంటున్నాను ఇప్పుడు తిరుపతికి మద్రాసునుంచి బస్సులు వస్తున్నాయి (Interruption) గవర్నమెంటు బస్సులు వస్తాయని అంటున్నారు మనచేతిలో బస్సులు పెట్టుకోవడం అవసరము డబ్బు ఎషయంలో నేను బహుశా Central Government తోటి agree అవుతాను ఎందువల్లనంటే ఒక line మీద వెళ్ళుకున్నప్పుడు అది ఒక్కొక్కసారి రెండు గవర్నమెంటులకు సంబంధించి లేక మూడు గవర్నమెంట్లకు సంబంధించి ఉండవచ్చు అటువంటి line మీద వెళ్ళుతున్నప్పుడు మూడు గవర్నమెంట్లకు కూడా taxes చెల్లించడం అనేది సరియైన పద్ధతి కాదు ఆ bus ఏ రాష్ట్రంలో ఎంతవరకు వస్తున్నదో దాని ప్రకారం Tax apportion కావాలి అనేది చాలా clear గా కన్పడుతున్నది అది న్యాయంగా అవుతుంది కూడా ఒకే బస్సు పోయ్యేటప్పుడు ఆ బస్సు పోయ్యే టటువంటి ప్రతి రాష్ట్రము వసూలు చేయడం అనేది పాత పద్ధతి అవుతుంది ఆధునిక పద్ధతి కాదు కనుక ఈవిషయంలో సరియైన పద్ధతి అవలంబించేందుకు ఒక Temporary stop gap arrangement కాకుండా ఒక permanent basis మీద జరగాలి మద్రాసుది permanent arrangement అని అన్నారు మైసూరుది కూడ ఆవిధంగా permanent చేయవలసిందని కోరుతున్నాను

SRI A VENKATARAMA RAJU — అధ్యక్షా ఈ బస్సురూట్లకు సంబంధించినంతవరకు రాష్ట్రంలో ముఖ్యంగా తూర్పు గోదావరిజిల్లాలో అమలాపురం, కొత్తపేట రాజోలు తాలూకాలున్నాయి ఈ మూడు తాలూకాలకు సంబంధించినంతవరకు అక్కడ బస్సు సౌకర్యంతప్ప ఇతర రైల్వేసౌకర్యాలు ఇవ్వడానికి మనము ఎప్పుడూ పూనుకోలేదు

THE HON SRI D SANJIVAYYA — On some other occasion, he can raise these points, and not now

SRI A VENKATARAMA RAJU — ఈ మూడు తాలూకాలకు సంబంధించి through service ను extend చేయాలనేటటువంటిది ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకురావడం జరిగింది

Mr SPEAKER — On some other occasion, you can speak on this

SRI A VENKATARAMA RAJU — ఇదిమంత్రిగారిదృష్టికి తీసుకు వచ్చినప్పటికినీ, bus service ను extend చేయడానికి పూనుకోవఁంలేదు ఆవిధంగా చేయడానికి అవకాశమున్నదేగాని మరోవిధంగా అవకాఁంలేదు అది thickest populated area అని గవర్న మెంటుకుకూడ ఎక్కువ income వస్తుందనే విషయాన్నికూడ గమనించి ఆ ప్రాంతములో bus service ను extend చయడానికి పూనుకోవాలని కోరుతున్నాను

SRI S VEMAYYA — అధ్యక్షా ఇప్పుడు ఈ Inter State bus routes విషయములో నెల్లూరు - మద్రాసువి High court లో ఉన్నపని చెప్పారు అవి High court లో ఉన్నవిగనుక వాటినిగురించి చర్చ చేయడానికి వీలులేదు Permanent routes విషయము High court లో ఉన్నది కాని permanent గా కాకపోయినప్పటికీ temporary గా నైనా అక్కడిప్రజలు ఇబ్బంది పడకుండా పరైనాచేస్తే బాగుంటుంది ఆవిధంగా ఇతరచోట్ల మంత్రిగారికి చెప్పుకోంచె, అక్కడ రూట్సుఇచ్చారు అందుకు వారిని అభినందిస్తున్నాను ఇక్కడ permanent విషయము court లో ఉన్నదికాబట్టి permanent గా కాకపోయినా, ఇతరచోట్ల ఇచ్చినట్లుగానె ఇక్కడికూడ temporary గా routes ఇవ్వవలసిందని ఆవిధంగా telegram ద్వారా ఉత్తరువులు ఇవ్వవలసిందని కోరుతున్నాను

THE HON SRI D SANJIVAYYA — Orders have already been issued in that regard

Mr SPEAKER —The question is

"In pursuance of sub section (2) of section 4 of the Madras Motor Vehicles (Taxation) of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952) hereinafter referred to as the said Act), the following draft amendment to the schedule to the said Act which it is proposed to make in exercise of the powers conferred by subsection (2) of section 4 of the said Act be approved"

16th October 1956]

DRAFT RULES

In the said Schedule—

(1) for sub rule (4) of rule 1, the following shall be substituted, namely —

'(4) For the quarters ending with the 31st December 1953 the 31st March 1954, the 30th June 1954 the 30th September 1954 the 31st December 1954, the 31st March 1955,, the 30th June 1955, 30th September 1955, 31st December 1955 and 31st March 1956 the amount of composition fee calculated with reference to clause (a) or clause (b) of sub rule (1) in respect of stage carriages and public carrier vehicles which, until the 30th September 1953, were plying on routes which have become inter State routes lying partly in the Andhra State and partly in the territory transferred to the Mysore State as a result of the formation of the Andhra State with effect from the 1st October 1953 shall be payable at the same rates at which, and at the same places where it was being paid for the quarter ending the 30th Septem ber 1953 "

(2) after sub rule (4) of rule 1, the following sub rule shall be added, namely —

The provisos to sub-rule (1) of rule 1 shall cease to be operative on and from the 1st October 1955 and the composition fee calcutated with reference to clause (a) or clause (b) of sub rule (1) in respect o vehicles plying on inter State routes lying partly in the Madras State and partly in the Andhra State shall with effect from that date, be paid in the State where the vehicles are registered and normally kept '

EXPLANATORY NOTE IN RESPECT OF THE PROPOSAL TO AMEND THE SCHEDULE TO THE MADRAS MOTOR VEHICLES (TAXATION OF PASSENGERS AND GOODS) ACT, 1952

Consequent on the formation of the Andhra State from 1-10 1953, certain routes lying in the Composite Madras State have become inter State routes lying partly in the Andhra and partly in the Madras State or in the territory transferred to the Mysore State

2 As a purely working arrangement for the quarters ending 31st-December, 1953 31st March 1954, 30th June 1954, 30th September 1954, 31st December 1954, 31st March 1955 and 30th June 1955 it was

ordered in consultation with the Mysore Government that the operators of the stage carriages and the public carriers plying on the inter State routes lying partly in Andhra and partly in the territory transferred to the Mysore State be allowed to pay tax under the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act 1952 at the rates existing in the Composite Madras State and at the places where they were usually paying the tax prior to 1st October 1953 As the above arrangement was at variance with the provisions of the Schedule to the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952, the Schedule was suitably amended in G O Ms No 1733 Public Works and Transport dated 27 8 1955 In consultation with the Mysore Government it was ordered that the above interim arrangement might be continued for the quarter ending 30th September 1955 31st December 1955, and 31st March 1956 It has therefore become necessary to amend sub rule 4 of rule 1 of the Schedule to the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952

3 With a view to encourage the inter State motor transport and to give tax relief to the operators it has been ordered in consultation with the Madras Government that on and from 1 10 1955, the normal tax under the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952, should be collected in respect of the stage carriages and the Public carriers playing on the inter State routes lying partly in the Andhra State and partly in the Madras state subject to the condition that the proceeds of the tax may be apportioned between the two States in the following manner

(i) *Proceeds of tax in respect of stage carriages*

In proportion to the mileage traversed in each State

(ii) *Proceeds of tax in respect of public carriers*

In equal proportion

As the above arrangement is at variance with the arrangement already entered into and provided for in the provisos after clause (b) of sub-rule (1) of rule 1 of the schedule to the Act it has become necessary to further amend the Schedule to the Act suitably

The motion was carried and the rules were adopted

16th October 1956]

V MESSAGE FROM THE GOVERNOR

Re The Andhra Land Revenue (standardisation) Bill 1956

Mr SPEAKER —I have to announce to the House that the following message dated the 15th August 1956 has been received from the Governor of Andhra

' In pursuance of Article 207 Clause (1) of the Constitution of India I C M Trivedi Governor of Andhra hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andhra Land Revenue Assessments (Standardisation) Bill 1956 '

VII GOVERNMENT BILL
THE ANDHRA LAND REVENUE ASSESSMENTS (STANDARDISATION) BILL, 1956

THE HON SRI K CHANDRAMOULI —Mr Speaker, Sir, I move

"That the Andhra Land Revenue Assessments (Standardisation) Bill, 1956 be taken into consideration at once "

Sir in moving the motion I have to state that the current rates of revenue assessment on lands classified as wet or dry in this State have been fixed at the time of the last resettlement of the tract or district concerned These rates of assessment were determined at the time of the resettlement with reference to the commutation rate which was generally based on the average of the prices of the food grains prevailing during the 20 non famine years immediately preceding such resettlement As differeent districts and tracts in this state were resettled at different times and as there was a continuous rise in prices during the period of resettlement, higher commutation rates came to be adopted for the purpose of fixation of assessments in the case of districts resettled at a later date than in the case of those which were resettled at an earlier date As a result the incidence of assessments varies widely in the different districts, being higher in the districts settled later than in those settled earlier With a view to reducing this disparity in the incidents of land revenue assessments in the various districts, the Government propose to standardise land revenue assessments through out the State at a uniform level

With reference to the commutation rates adopted at time of the last resettlement the various districts and tracts in this State broadly fall into three groups The group designated as GROUP A ' in the Schedule to Bill, comprising the districts of Guntur, Nellore, Cuddapah, the district of Kurnool excluding the taluks of Alur and Adoni, the

Kadiri taluk of Anantapur district, the Vayalpadu and Madanapalle taluks of Chittoor district and the district of Srikakulam excluding the Palakonda Cheepurupalli, Pathapatnam, Parvatipuram, Bobbili and Salur taluks, represents the tracts resettled prior to 1910, with commutation rates ranging from 100 to 150, 'Group B comprising the district of Visakhapatnam the district of Chittoor excluding the Vayalpadu and Madanapalle taluks and Palakonda, Cheepurupalli, Pathapatnam, Parvatipurm Bobbili and Salur taluks of the Srikakulam district represents the tracts resettled between 1910 and 1920 with commutation rates ranging from 150 to 200 'Group C' comprising the districts of East Godavari, West Godavari and Krishna, the district of Anantapur excluding Kadiri taluk and Alur and Adoni taluks of the Kurnool district represents the tracts resettled after 1920 with commutation rates ranging from 200 to 250

It is now proposed to standardise the current rates of assessment in Groups A and B to the level of those in Group C, by increasing the land revenue assessment in Group A districts by 12½ per cent or 2 annas in the rupee, and those in the Group B districts by 6¼ per cent or one anna in the rupee Lands in this State stand registered in the Revenue Accounts either as dry or wet The standardisation will be of the entire assessment payable in the case of lands registered as dry, i e, the entire assessment on such lands will be enhanced by 12½ per cent in the Group A districts and 6¼ per cent in the Group B districts In the case of lands registered as wet, a consolidated wet assessment is charged, which includes an element of assessment proper as also a water rate element The standardisation will affect only the assessment proper which has been estimated to constitute 25 per cent of the total wet assessment Therefore, the resultant increse in the consolidated wet assessment in the Group A and Group B districts will be 6 pies and 3 pies in the rupee respectively

I may mention here that where as the Taxation Enquiry Commission had suggested enhancement ranging from 6¼% to 25 % the percentage increase proposed by the Government are 6¼% and 12½% only Our percentage increase has been fixed at a fairly low level since we are separately proposing to increase water rates and consequently water rate portion of wet assessment also,

The Bill provides for the standardization of land revenue assessments accordingly with effect from Fasli 1366

I request the House to pass the motion

16th October 1956]

Mr SPEAKER —Motion moved

'That the Andhra Land Revenue (standardisation) Bill, 1956, be taken into consideration at once

(At this stage, Mr Deputy Speaker occupied the Chair)

SRI VAVILALA GOPALAKRISHNAYYA —Sir, I move

That the Bill be referred to a Select Committee

Mr DEPUTY SPEAKER —The motion of the Hon Minister and the amendment of Sri Vavilala Gopalakrishnayya are before the House for discussion

SRI G YELLAMANDA REDDI — అధ్యక్షా రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన యీబిల్లు ప్రస్తుతానికి అవసరమైనది కాదనియూ దీన్ని వాయిదా వేయాలని అంటున్నాను కారణమేమిటంటే ఈసంవత్సరములో యింతవరకు ప్రభుత్వము తెచ్చిన బిల్లులుఅన్నీ చూస్తే సాధారణముగా రైతాంగముమీదనే రోజురోజూ ఏదోరూపములో బిల్లులనుతెచ్చి అధికముగా పన్నులువేసి వసూయిచేసే బిల్లులేవచ్చినవి ఇందులో Betterment levy బిల్లుఅని Surcharge Bill అని Inam assessment Bill అని యీరకముగా అనేకరకాలబిల్లులుతెచ్చి అనేక రూపాలలో రైతాంగమునుంచి పన్నులువేసేబిల్లులు ప్రభుత్వంతెచ్చి, యిక్కడ ప్యాసుచేయించి వసూలు చేయడానికి తలపెట్టింది మనము తొందరలోనే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లబోతున్నాము ఈలోపల యీబిల్లుయొక్క అవసరమేమిటో నాకు అర్థముకావడములేదు ఈలోగా రైతులమీద యింతతొందరగా పన్నువేసి వసూలుచేయవలసిన అవసరము ఏమీ కనబడలేదు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత అసలు అక్కడ తెలంగాణాలో land tenure, taram cist రేట్లు ఏవిధంగా ఉన్నవో తెలియదు ఇక్కడ ఆంధ్రరాష్ట్రములో ప్రస్తుతపురేట్లు, అక్కడఉన్న రేట్లు అన్నీ ఏవేవి ఏవిధముగాఉన్నవో వీటిలోఉన్న తేడాలుఏమిటో యివి ఏవిధంగా ఉండాలో, ఆవివరాలుఆన్నీ మనము అక్కడికిపోయినతరువాత సేకరించి అవి ఏవిధంగాఉండాలో చూచుకుని నిర్ణయించుకొని అటుతరువాత ఒకసమగ్రమైన బిల్లుతెచ్చుకుంటే బాగుంటుంది కాబట్టి ప్రస్తుతము ఈ బిల్లుయిక్కడచర్చించకుండా వాయిదావేయమని కోరుతున్నాను అంతేకాని మనకేదో బడ్జటులో లోటు ఏర్పడింది దాన్ని పూడ్చుకోటానికి యీ బిల్లుతెచ్చామంటే, దీనికి యిప్పుడుయింత urgency ఏమిటో తెలియడములేదు అయితే దీన్నిబట్టిచూస్తే ప్రభుత్వానికి ఎప్పటి కప్పుడు డబ్బుకావలసినప్పుడల్లా బిల్లులుతెచ్చి రైతులమీదపడి పన్నులువసూలు చేయడమేనాఅని అడుగుతున్నాను ఈవిధంగాచేయడము ఏమాత్రము సమంజ

సముగాలేదు ప్రతిసారి పన్నులువేయడము రైతులను పీడించుకొని తినడము న్యాయముకాదు అందులో ఈబిల్లుయొక్క schedule చూస్తే చాలా వెనుకబడిన ప్రాంతాలలోఉన్న పేద రైతులమీదకూడ యీ పన్నుపడుతున్నది వాళ్లుయిప్పటికే ప్రభుత్వముపేనవన్నులనుభరించలేక అల్లాడుతున్నారు అసలు ఈబిల్లుతెచ్చేముందు ప్రభుత్వము భూమిశిస్తువిధానము దేశపరిస్థితులనుబట్టి ఎట్లాఉండాలిఅనేది విచారించకుండా ప్రతిసారీకూడా ఏదోతాత్కాలికంగాబిల్లుతెచ్చానునిచెప్పడము ప్రతిరోజూ తాత్కాలిక బిల్లులు రావడము అవి చివరికి భాయపడిపోవడము జరుగుతున్నది అసలు ఈలాంటిబిల్లుతెస్తే assessment standardise అవుతుందనేనమ్మకము నాకు కలగడములేదు మంత్రిగారి ఉపన్యాసమునుబట్టి యిప్పుడు మూ నెల్లూరుజిల్లా విషయము తీసుకొండి A Group, B Group, జిల్లాలలో యిప్పుడు యీ taxation, commutation rates మంత్రిగారు చెప్పేది వాటికంటే యిప్పుడు existing rates ఏరకంగా ఉన్నవో అవి యిప్పుడు నూటికి 12 రూపాయలు ($12\frac{1}{2}\%$) పెంచడమువల్ల యీ భూమిశిస్తు రేట్లు ఏవిధంగా standerdise అవుతాయో మంత్రిగారు ఒక అయిదారు ఉదాహరణలు చెప్పి explain చేస్తే అది అర్థమయ్యేది అట్లా చేయకుండా యీ శిస్తులు అన్నీ standardise చేయాలనే దృష్టితో యీ $12\frac{1}{2}\%$ పెంచడంఅంటే యింతకుముందు యీ శిస్తులలో ఉన్న variationsను బట్టి యిని ఏమాత్రమూకూడా standardise కావటానికి అవకాశము లేదు అందువల్ల A Group, B Group జిల్లాలలో పెరగడానికి ఫూర్తిగా అవకాశము ఉన్నది అనేది యిదివరకు ప్రభుత్వము తయారు చేయించిన రిపోర్టులలోనే కావలసిన ఆధారాలుఅన్నీ ఉన్నవి అయితే యిప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి, యిప్పుడు భూమిశిస్తు పెంచాలనడము ఏమాత్రము సమంజసముగా లేదు ధరలు పెరగడమువల్ల ఎక్కువగా పంటలు పండి, ఎక్కువ మొత్తాలకు అమ్ముకునే వాకిరి యిది లాభిస్తుందేకాని, యిది సాధారణ రైతుకు లాభించదు ఎందుకంటే అసలు వాళ్ళకు పంటలు పండేదే చాలా తక్కువ వారి భోజనమునకు పెట్టుకుని, అమ్మేది చాల తక్కువ అందువల్ల ధరలు పెరిగినాకూడా సామాన్య రైతులకు, మధ్యతరగతి రైతులకు ఇది లాభించదు ఇది అందరూ అంగీకరించే విషయమే ఒకానొకప్పుడు తయారు చేయబడిన B V Narayanaswami Naidu గారి రిపోర్టు చూస్తేగాని లేకపోతే రాఘవేంద్రరావుగారి రిపోర్టును చూస్తేగాని, యిది పూర్తిగా అర్థమవుతుంది అందువల్ల ఈ పన్ను వేయడమువల్ల ముఖ్యంగా చిన్నచిన్న రైతులు చాలా నష్టపడుతారు కాబట్టి యీబిల్లు ఏ మూలసిద్ధాంతాన్ని అనుసరించి తయారుచేశారోగాని యిది ఏవిధంగాను సమంజసమైన బిల్లు కానేరదు ఈ సందర్భములో యీ భూమిశిస్తు విధానాన్నిగురించి యిదివరకు ప్రభుత్వము

ఒక కమిటీని వేశారు ఆ కమిటీరిపోర్టు చూస్తే ఈ శిస్తుల మార్పుకున్నూ ధరలు పెరగటానికిన్నీ ఏమాత్రము సంబంధము లేదని అది basis గా తీసుకోటానికి వీలులేదని ఆ రకంగా తీసుకునేటట్లయితే ముఖ్యంగా వేద రైతాంగము యిబ్బందిపడుతారని స్పష్టముగా వ్రాశారు అదియిప్పుడు సభవారికి చదివి వినిపిస్తున్నాను

"Recent events have pointed out that the rise in prices of food grains alone is not sufficient to ensure economic stability of the ryots of average means During the last 4 or 5 years the price of paddy has increased by 100 per cent, but the prices of all other necessaries, even of pulses, chillies, etc have gone up by 300 to 400 per cent The cost of cultivation has also increased out of proportion to the increase in the price of food stuffs This has affected the poor and the middle class ryots The recent investigation by Dr B V Narayanaswami Naidu has disclosed a higher percentage of indebtedness among pattadars of small holdings Increase in prices has benefited only persons owning large extents of land "

కాబట్టి యీ రకంగా చూస్తే కూడా, ధరలు పెరిగినవి కాబట్టి భూమి శిస్తులు తరుమరేట్లు flat గా ఉండేటట్లు పెంచుతాము అని అంటే అది ఏమాత్రము సమంజసము కాదు ఇదివరకు ఎప్పుడో యుద్ధకాలములో గాని మరొకప్పుడు గాని యీ ధరలు పెరిగినందువల్ల లాభము పొందినవారు భూస్వాములే కాని చిన్నచిన్న రైతులు కానేకారు ఈ విషయము స్పష్టముగా కనబడుతున్నది దీనికి ఎవరూ కాదనలేరు అందువల్ల యీ బిల్లు ద్వారా భూమి శిస్తులు flat rate లో పెంచడమువల్ల యిప్పటివరకు ప్రభుత్వము వేసి వసూలు చేస్తున్న పన్నులవల్ల సామాన్య రైతుకు అధికముగా దెబ్బతగులుతుంది ఈ పన్నులభారము ఎక్కువై భరించలేని స్థితిలోనికి వచ్చి అతనికి ఉన్న ఆ కొద్దిభూమి కాస్తా అమ్ముకునిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి యీ బిల్లు ప్రస్తుతము ఆపవేయాలి ఈ విధంగా పన్ను పెంచటము అవసరములేదని మనవి చేస్తున్నాను

మరొక విషయము మనవి చేస్తాను ప్రభుత్వమువారు చెబుతున్న యీ commutation rates వగైరాలు చూస్తే యివి సక్రమమైనవికాదని తేలుతున్నది ఎందువల్లనంటే యిప్పుడు resettlement జరిగే సందర్భములో resettlement కేవలము ధరలనుబట్టి చేయడము జరగదు అనేక విషయాలు ప్రభుత్వముదృష్టిలో పెట్టుకోవలసిఉంటుంది అవి అన్నీ calculate చేసి గాని resettlement చేయటానికి వీలుండదు ఈనాడు ప్రభుత్వము నిర్ణయించి చెబుతున్న A group B group జిల్లాలలో పూర్వము ఒకవేళ శిస్తు తక్కువగా నిర్ణయించినప్పటికిని దాన్ని యిప్పుడు సరిచేయాలని అంటే కూడా దానికి సరియైన scientific method అవలంబించి

resettlement లో settle చేసే పన్ను పెంచవలసిందే అట్లా కాకుండా నూటికి 12½% ఎక్కడపడితేఅక్కడ flat గా రేటు పెంచుతామని చెప్పడము న్యాయము కాదు అసలు యీ principles of ryotwari settlement లో అనేకమైన విషయాలు పరిశీలించవలసియున్నది అవి అన్నీ గమనించకుండా ప్రభుత్వానికి యీ నాడు ఏదో డబ్బు అవసరము వచ్చింది కాబట్టి యీ భూమి శిస్తు పెంచేది ఒక సందు దొరికిందని చాన్ని flat గా 12½% పెంచుతామని చెప్పడము భావ్యము కాదు దీన్నిబట్టి ప్రభుత్వముకు ఏలాంటిఆలోచన లేకుండా భూమి శిస్తు యిక్కడ తక్కువగా ఉన్నది గనుక యిక్కడ 12½% ప్రకారము పెంచండి అనడము న్యాయముకాదు ఈ commutation rates ను నిర్ణయించేటప్పుడు ధాన్యముల ధరలు కాయధాన్యముల ధరలు యితర తిండిపదార్థములధరలు అన్నీ దృష్టిలో పెట్టుకోవాల్సిఉంటుంది పైగా ఒక్కొక్కచోట unseasonal గా rains ఎక్కువగా కురవడము అసలు కొన్ని చోట్లలో మొత్తుగా వర్షాలు లేకపోవడము దీనివల్ల పంటలు పండకపోవడము, యిలాంటి పరిస్థితులు ఉంటాయి ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకోవాలంటాను తరువాత వ్యవసాయపు ఖర్చులు కూడ లెక్కలోకి తీసుకోవాలి అందులో ముఖ్యంగా backward areas ఉన్నవి ఆ ప్రదేశాలలో యీ grouping system క్రింద ఒక్కొక్క backward area ను తీసుకుని అక్కడ communications ఏ ఎధంగా ఉన్నవి ఏ ఏ సౌకర్యాలు ఉన్నవి, ఏ ఏ రైతులకు ఏ ఏ రకమైన లాభములు వస్తున్నవి, అక్కడ irrigation సౌకర్యాలు ఎట్లాఉన్నవి, కూలిరేట్లు ఎట్లాఉన్నవి రైతుకు వచ్చే పంట గిట్టుబాటుగా ఉన్నదా లేదా అనే టటువంటిన్ని విషయాలు పరిశీలనలోనికి తీసుకుని యీ rates ను నిర్ణయించాలని అంటాను ఏ ఏ చోట్లలో రెట్లు తక్కువగా ఉన్నవి ఎక్కడ ఎక్కువగా ఉన్నవి యివి అన్నీ చూచి భూమి శిస్తు తగినట్లుగా పెంచాలిగాని ఒకేసారి flat rate గా 12½% కు పెంచాలనే ధోరణిలో బిల్లు తెచ్చి ప్యాసుచేసి రైతులమీద వేయడము న్యాయముకాదు

ఇంకొకవిషయము ఏమిటంటే, ఈ group లలో ప్రభుత్వములు అన్ని ప్రాంతాలలో group A B తీసుకుంటేకదిరి మదనపల్లి పాయిలపాడు నెల్లూరుజిల్లా, కర్నూలు కడప, శ్రీకాకులంజిల్లాలు అన్నీ Backward areas ఇవి ఎప్పుడూకూడా కరువుకాటకాలకు గురిఅవుతున్నజిల్లాలు అందువల్ల settlement ధరలవేసినా కూడా మార్కెటింగ్ సౌకర్యములు ఇరిగేషను సౌకర్యములు, వెనుకబడి ఉండడంవల్ల ఇంతవరకు ఈ variation ఉంది ఈనాడు ప్రభుత్వంవారు అవన్నీ చూడకుండా ధరలు పెరిగినవి కాబట్టి మేము ఈబిల్లుతీసుకువస్తాము అని అనడం సమంజసంకాదు 1950 settlement సందర్భములోనే ధరల proportion,

production కు సరిపోలేదు అని అన్నారు తూర్పుగోదావరి 27 2 పశ్చిమ గోదావరి 27 2 కృష్ణ 27 2 గుంటూరు 26 5 నెల్లూరు 25 0 అంటే 100 కి 1 ఎర్సంటు తేడాఉన్నది అన్నమాట గాని ఈనాడు Tax 12½% ఎక్కువ చేస్తున్నారు ఇది ఏవిధముగా Standardisation అగుతుందో నాకుతెలియదు పన్ను ఏవిధముగా 10 15 లక్షలు వస్తుందో చూస్తే standardisation ఏవిధముగాఅగుతుంది? భూములసారము నీటిపారుదల సౌకర్యములనుబట్టిచూస్తే బాగానెఉంటుంది ఈనాడు Betterment Tax వేసినారు మెట్టతాలూకాలను ఈనాడు కొంతవరకు develop చేసినారు కాబట్టి ఎకరాకు 15 20 ఇస్తున్నారు అక్కడ A B group వెనుకబడిన ప్రాంతాలే దీనివల్ల exclude అయినవి ఏవంటే పశ్చిమగోదావరి తూర్పుగోదావరి క్రిష్ణాజిల్లాలుమాట వేరు మీరు ఏపేరుపెట్టినా పన్నులుపడేది మామీదే ఇది మంత్రిగారు గమనించవలసిన విషయము

Taken over estates లో 1950 Rent Reduction Act ప్రకారముదగ్గర వున్న రైత్వారిగ్రామాలలో పెచ్చుపన్నులుకూడ ఉజ్జాయింపున నిర్ణయించారు అప్పుడు ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి పెట్టుకున్నాము Rent Reduction వర్తింప చెయ్యవలసిన్నాము Settlement, resettlement జరపడానికి చాలాకాలంపడుతుంది కాబట్టి ఏదోఒక రేటుకు అంగీకరించినాము ఇంతవరకు 12/ 15/ 3/ 4/ కూడా rate నిర్ణయించేసినారు ప్రక్కనఉన్న రైత్వారీప్రాంతాలలో రేటుకు దానికి తేడాఉన్నది చాలావరకు భారముతగ్గిందికాబట్టి రైతులు దానిని స్వీకరించారు B ప్రాంతాలలో Settlement జరుగుతూఉన్నది Settlement rates నిర్ణయము చేశారు ఇవన్నీ ధరల మీద commutation రేట్ల మీద అధారపడి నిర్ణయము చేస్తున్నారు Taken over estates లలో Rent Reduction ఈ ప్రకారము శిస్తులు వసూలు చెయ్యడము న్యాయము కాదు మన రాష్ట్రములో మూడవ వంతు ఎస్టేట్లు నెల్లూరు జిల్లాలో 2/3 ఎస్టేటు ప్రాంతము అట్లాగనే శ్రీకాకుళం చిత్తూరు జిల్లాలలో 2/3 ఎస్టేట్ల ప్రాంతాలు Land incidence ఏ మాత్రము తక్కువగా లేదు ప్రక్కన ఉన్న గ్రామాలలో ఉన్న Highest rate ను తీసుకొని చేశారు కాబట్టి ఇవి తగ్గవలెనే గాని ఎక్కువ చెయ్యడానికి వీలు లేదు ఇది సరైన పద్ధతి కాదు రైతుల మీద ఎక్కువగా పన్నుపడుతుంది ముఖ్యముగా A, B group ప్రాంతాలలో settlement, resettlement జరుగుతున్నది కాబట్టి వాటిని మినహాయింపు చెయ్యవలసిన సవరణ తీసుకు రావలసి వుంది ఇది రైతులకు చాలా నష్టముకలుగ జేస్తుంది ఇది standardisation పద్ధతి కానేకాదు ఈ విషయము మంత్రిగారు clarify చెయ్యవలెను నెల్లూరు జిల్లాలో ఈనాడు తరాలు ఎక్కువ ఉన్నవి వాటిని తక్కువగా చెయ్యవలెనని కోరుచున్నాను ఈ బిల్లుమ వాయిదా

వేస కమిటీని ఏదైనా వేసి తున్నంగా పరిశీలించిన తరువాత బిల్లును తీసుకు రావలెను ఇదివరకు 5 6 వేల సంతకాలతో అర్జీలు ఇచ్చినారు ఈ నడు 2500 సంతకాలతో అర్జీపంపుకున్నారు అది ఇందులో సమర్పిస్తున్నాను ఇది చిన్న విషయము కాదు అని చెపుతూఉన్నాను

SRI PRAGADA KOTAIAH — ఉపాధ్యక్షా నేను యీబిల్లును సమర్థిస్తున్నాను మనమిత్రులు మాట్లాడుతూ ఏదేదో standardisation పేరుతోటి అదనమైనటువంటి భారాన్ని వారు అనుకొనే బీదలపైన వేయడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుంది అన్నట్టుగా వారు చిత్రించడానికి ప్రయత్నముచేశారు కాని ఒక సారి మనము యీ objects తర్వాత reasons చదివినా లేకపోతే మన మంత్రి గారు చేసిన ఉపన్యాసము చక్కగావిన్నా, రాష్ట్రంలో యీ పన్నులవిధానంలో వున్నటువంటి వైచిత్యతగ్గులను సమన్వయము చేయడానికి తీసుకరాబడిన బిల్లు మాత్రమేతప్ప ఇదిఏదో అదనంగా కొందరిని బాధించడముకోసము ప్రవేశపెట్టినటువంటిది కానే విషయం బాగాస్పష్టపడుతుంది ఏవిధంగా పన్నులు పెంచడానికీ వీలులేదని చెప్పేవాదముకూడా చాలచిత్రమైనవాదము ఎందుకంటే రోజురోజుకూ మనమే అడుగుతున్నాము National Extension Service Blocks కావాలంటున్నాము లేదా మనకు రహదారీ సౌకర్యాలు కావాలంటున్నాము లేదా ఆస్పత్రులు కావాలంటున్నాము దేశంలోవున్న అన్నిఅవసరాలను మనము తీర్చడానికి ప్రయత్నముచేస్తున్నపుడు మరి పన్నులుగూడా ఏదో ఒకరీపాయిలో వసూలుచేయడానికి మనము ప్రయత్నముచేయకుండా మనకు సౌకర్యాలు రావాలంటేమాత్రము వచ్చేఅవకాశములేదు అయినా ఒక విషయంమాత్రము ప్రభుత్వము గమనించాలి ఇపుడు పన్నువేయడానికి ఏదైనా రూపాయకు ఒక బేడ లేదా రూపాయకు అర్థ అణా యీవేళమొత్తము పన్నుకు సమన్వయము చేయడానికి ప్రభుత్వం ప్రయత్నముచేసినా రైతులకు సంబంధించిన అవసరాలను తీర్చే విషయంలో ప్రభుత్వము ఇంతవరకూ కృషిచేస్తున్నదని చెప్పినపుడు కొంత అసంతృప్తిని ప్రకటించవలసిన అవసరమున్నది ఈ వేళ వరదలు వస్తున్నాయి మరి అధికవర్షాలు వస్తున్నాయి అనేకవేల ఎకరాలంతాకూడా మునిగిపోవడము, పైరులంతాకూడా నష్టపడడము జరుగుతున్నది ఆలాంటి సందర్భాలలో రైతులను కాచుకునేదానికి ప్రభుత్వము ఎలాంటిపథకముకూడా ప్రవేశపెట్టలేదు కాకపోతే రైతులంతాకూడా ఆందోళనచేస్తే సిస్తురెమిషన్ యిచ్చేదానికి ప్రభుత్వము వూను కోవచ్చును అదికూడా రుజువై పావలాపంటకంటే తగ్గిపోయిన సందర్భాలలో మాత్రమే రెమిషన్ యిస్తారు కాని ప్రభుత్వముకనుక క్రమక్రమంగా పంటల భీమాసౌకర్యాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టేదానికి ప్రయత్నంచేస్తే ప్రభుత్వం అట్టే

నష్టాన్ని భరించవలసినటువంటి అవసరముండదు యీ వరదలవల్లగాని లేకపోతే అధికవర్షాలవల్ల కాని లేకపోతే మామూలుగా pests వల్ల జబ్బులువచ్చి పైర్లు నష్టపడినవుగాని రైతులకు ఏవిధమైనటువంటిసౌకర్యము యీ వేళ ప్రభుత్వము కల్పించింది అన్నవిషయం ప్రభుత్వము గమనించాలి అంతేకాకుండా ప్రభుత్వము యీ వేళ ఎరువులకు అప్పుయిస్తున్నది ఈ ఎరువులకు అప్పులిచ్చేటటువంటి సందర్భములో యీ వేళ ఎంతలంచగొండితనము సాగిపోతోన్నదన్న విషయము ప్రభుత్వము గమనించలేకపోవడము చాల విచారకరము ఈ వేళ గ్రామ మున సబుదగ్గరకువెళ్లి నేను నాలుగుఎకరాలు సేద్యము చేస్తున్నాను అందుకు ఎరువులకు మామూలుగా loan తీసుకోవాలంటే ఆయన 4 5 రూపాయలు తీసుకుంటాడు ఆతర్వాత Agriculture Demonstrator దగ్గరకు వెళ్ళితే ఆయన 10 రూపాయలు తీసుకుంటాడు ఈవిధంగా మొత్తంగా లంచగొండితనము విపరీతంగా సాగిపో తున్నది అందుకే నేను అనేకసార్లు చెప్పాను ఈ loans అన్నీకూడా ఎందుకు Co operative Societies ద్వారా పంపకము చేసేదానికి ప్రభుత్వము పూనుకో కూడదని అడుగుతున్నాను ఏదో తహసీల్దార్ distribute చేయాలని లేకపోతే Agriculture Demonstrator ద్వా రా distribute చేయాలనుకొనే దానికంటే రైతులకు యిచ్చేటటువంటి agriculture improvement loans అ ని చెప్పండి భూము లకు సంబంధించిన loans అని చెప్పండి ఇవన్నీకూడా మనరాష్ట్రంలో ప్రతి గ్రామములో ఒక స హ కా ర స ం ఘ ము కావాలనుకుంటున్నపుడు వాటిని పెంచుకోటానికి ప్రయత్నం చేస్తున్నపుడు ఎందుకు సహకార సంఘాలద్వారా మనకు ప్రభుత్వ మిచ్చేటటువంటి aid loans ను ఉపయోగించుకోడానికి ప్రయ త్నము చేయడంలేదో నాకుమాత్రము బోధపడడము లేదు ఇది రెవిన్యూ డిపార్టు మెంటులోను అగ్రికల్చర్ డిపార్టుమెంటులోను తర్వాత గ్రామ ఉద్యోగులలోను విపరీతమైన లంచగొండితనాన్ని పెంచేదానికి మాత్రమే ప్రభుత్వ ఋణవిధాన మంతా ప్రయోజనపడుతున్నది తప్ప రైతులకుమాత్రం అట్టే ఉపయోగకరముగ లేదనే విషయాన్ని నేను స్పష్టంగా మనవిచేస్తున్నాను అంతేకాకుండా మరి వాణిజ్య పంటలున్నాయి యీవేళ వట్లు విశేషంగా పండుతున్నాయి కాబట్టి ఇండియా ప్రభుత్వంకూడా కొంత ఆలోచించి Second Five Year Plan లో కూడా price support యివ్వాలనుకొన్నారు కాబట్టి

Mr DEPUTY SPEAKER —ఇవన్నీ అనవసరమండీ ఇందులో

SRI PRAGADA KOTAIAH —అనవసరము కాదండీ రైతులమీద పన్నుభారాన్ని వేస్తున్నప్పుడు రైతుకు అవసరమైన సౌకర్యాలన్నీకూడా సమ

కూర్చినపుడే వారు సంతృప్తితోటి పన్నులు అదనంగా ఇచ్చేదానికి పూనుకుంటారు తప్ప వారికి సంబంధించిన సౌకర్యాలవిషయం ఆలోచించకుండా ఊరకనే మనము పన్నులకు సంబంధించిన శాసనాలను తీసుకుని వెళ్లుతూవుంటే వాండ్లలో అసంతృప్తి వస్తుంది కాబట్టి రైతుల అభిప్రాయాలను ప్రభుత్వముముందు పెట్టడము అవసరము ఇది అనవసరము కాదని నేను అభిప్రాయపడుతున్నాను ముఖ్యంగా యీ వేళ వాణిజ్య పంటలున్నాయి ఈవేళ ఆహారధాన్యాలు 16 రూపాయలకో 18 రూపాయలకో వడ్లధర పడిపోతే మేము కొనేదానికి సంసిద్ధముగా వున్నామన్నారు ధరలు పెరిగినాయి ప్రభుత్వము కొనవలసిన పరిస్థితులు రాలేదు కాబట్టి వడ్లకు సంబంధించినంతవరకూ price support వున్నటువంటి మాట యదార్థము పోతే మరి మిగతా రైతులు అనేకమందివున్నారు ఈవేళ మిరపకాయలు పండిస్తున్నవారున్నారు పొగాకు పండిస్తున్నారు వేరుసెనగ పండిస్తున్నవారు, Jute పండిస్తున్నవారు ఉన్నారు ఇవన్నీకూడా export commodities వీటివల్ల మనకు foreign exchange రావడానికికూడా అవకాశాలు ఉన్నటువంటి commercial crops వీటివిషయంలో వాండ్లకు ఎరువుల సరఫరాకు అప్పులు ఇవ్వడములేదు లేకపోతే వాటిని పండించేడానికి వాండ్లకు అప్పులు యివ్వడములేదు ఆహారధాన్యాలు పండించిన రైతులకు మాత్రమే ఎరువులకోసము అప్పులు యివ్వడము తప్ప యీవేళ మెట్టప్రాంతాలలో మామూలుగా వాణిజ్యపంటలు పండించే రైతుల విషయమై ప్రభుత్వమేమి ఆలోచిస్తుందని నేను ప్రశ్నిస్తున్నాను ఈవేళ పొగాకు పండించేవారికి ఎకరమునకు 4-5 వందలు కావాలంటే సహకారసంఘాలు పెట్టుకోడానికి వారికి అవకాశములేదు ఈరోజువరకూ రాష్ట్రంలో ఒక్క సహకార సంఘం కూడా రైతులకోసము పెట్టలేదు కావాలని ముందుకువస్తేకూడా పెట్టడానికి అవకాశములేదని Co-operative department వారు చెప్పుతున్నారు ఎందువల్ల నంటే యీ పొగాకుకు ధరవస్తుందా? రాదా? Central Bank కనుక అప్పుయిచ్చినట్లుంటే ఈ అప్పుకాస్తా మామూలుగా రైతుకుపెట్టితే తిరిగిరాదు కాబట్టి మేము ఏవిధంగాపెట్టాలని అంటున్నారు దీనికి కారణము పొగాకుకు price support లేదు కాబట్టి ఈవేళ Co-operative Dept వారు వాండ్లకు సహకారసంఘాన్ని పెట్టడానికి ముందుకురావడములేదు అందువల్ల వాండ్లకు ఏవిధమైన అప్పులుకూడా లభించడములేదు అదేవిధంగా మిగతా వాణిజ్యపంటలవిషయం చూడండి ఈవేళ chillies కు market completeగా పడిపోయింది మాగుంటూరుజిల్లాలో విపరీతంగా లక్షలకొలదిరూపాయల విలువగల మిరపకాయలు మిగిలిపోయినాయి వాటి విషయాన్నిగురించి ఏమి ఆలోచిస్తున్నారు? అందువల్ల మన Commercial crops ను గురించి అవసరమైన మార్కెట్లు సంపాదించేదానికి అవతల ఇండియాప్రభుత్వంతో

సంప్రదించి దానికిగాను విదేశాలతో సంప్రదించి అవసరమైన markets కనుగొనే దానికిగాను export promotion council ను పెట్టి వాణిజ్యపంటల విషయంలో కూడా price support ఇవ్వడం మనవాండ్లకు కావలసిన marketing సదుపాయాలు కల్పించడము అవసరము ఈవిషయంలో ఏదో ఇండియా గవర్నమెంటువారు ఎక్సైజ్‌క్రింద తీసుకుంటున్నారు Export policy, Import policy ఇండియా ప్రభుత్వముదే కాబట్టి రాష్ట్రము అట్టే ఆలోచించవలసిన అవసరము లేదనుకుంటే రైతులసమస్యలు పరిష్కారము కావడములేదు ఈవివిధసమస్యలను ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని యీ వేళ రైతుదగ్గరనుంచి బేడరాబెట్టుకోడానికి శాపత్ర్యపడి దానికి మనము శాసనాలు ఎంతత్వరత్వరగా చేస్తున్నామో వాండ్లసమస్యల పరిష్కరించేదానికికూడా మనము అంతశాపత్ర్యపడవలసిన అవసరము బాధ్యత ప్రభుత్వముమీదవున్నదని మాత్రము మీగుర్తుకుతెస్తూ సెలవు తీసుకుంటున్నాను

SRI P NARASIMHAPPARAO — ఉపాధ్యక్షా ఈ బిల్లు ను నేను బలపరుస్తున్నాను కారణమేమిటంటే వెనుకబడిన జిల్లాలున్నాయి పనులు కావాలని మాకు డబ్బుయిచ్చి పూర్తిసహకారం చేయవలసందని గవర్నమెంటును మేము అడుగుతున్నాము సాధ్యమైనంతవరకు చేయవలసందని చెప్పి విజ్ఞప్తులు చేస్తున్నాము కాని పన్ను వేసేటపుడు మాత్రము వద్దనిచెప్పడము సబబుకాదని చెప్పి మనవిచేస్తున్నాను రెండవవిషయ మేమిటంటే పన్ను వేయడము మంచిదే కాని ధరలనుకూడా పన్నుతోబాటు Standardisation చేయమనీ అదికూడా గవర్నమెంటుకు బాధ్యతవుంది కాబట్టి చేయవలసందని నేను కోరుతూవున్నాను రైతు శిస్తు కట్టుకోవలసినవాడు ఇదిగో ధర నిలకడగా వున్నది ఈవేళ రెండు వందల రేటుతో వున్నది యీరేటును మేము ఏర్పర్చామని చెప్పినపుడు గవర్నమెంటు ధరను నిలకడ చేసినపుడు రైతు శిస్తు యిచ్చుకోడానికి easy గా వుంటుంది ఇదిగో ధర ఇంతవుందనిచెప్పి ఒకపావుకారి దగ్గరకువెళ్ళి తీసుకొచ్చి శిస్తుకట్టడానికి అవకాశ మివ్వటంది కాబట్టి ధరలను కూడా Standardisation చేయమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఇంకొకటి వుంది రైతైతే శిస్తు పెంచు కట్టుకుంటున్నాడు రైతుకు కావలసిన వస్త్రాలుకూడా ఎరువులైతేనేమి ఇనుముఐతేనేమి అన్ని ముడివస్తువుల ఖరీదు జాస్తిగావున్నది వాటినికూడా మీరు fix చేసి ఇదుగో రైతుకు యీ రేటు వర్తకునికి ఈ రేటు అని fix చేయాలి Ammonium Sulphate 35 రూ వుంది ఈ 35 రూపాయలలో 10 రూపాయలు తగ్గించి యీ మాదిరిగా గవర్నమెంటు కొంత subsidy యిచ్చి ఇదిగో మేము 25 రూపాయిలు చేస్తున్నాము అని చెప్పి యీ రకంగా ఎరువులకు ఇతర

Sri P Narasimhappa Rao] [16th October 1956

వస్తువులను కూడా చౌకరేటుకు యిప్పించ వలసందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

SRI S KASI REDDI — ఉపాధ్యక్షా ఇప్పుడు మనఎదుట చర్చలో నున్నటువంటి ఈ బిల్లు ప్రధానంగా వెనుకబడిన ప్రాంతాలలో రైతాంగంపైన పన్నులు వేయడానికే ఉపయోగపడుతుంది ఈ విధానం వెనుకబడిన ప్రాంతాల రైతులపై పన్నులు వేసే విధానాన్నిగురించి అనేకసార్లు ప్రభుత్వందృష్టికి ప్రతిపక్షం తీసుకువచ్చినా కూడా ప్రభుత్వం గమనించక పోవడం విచారకరమైన విషయం ఇప్పుడు వేసేటటువంటి పన్నులన్నీకూడా రాయలసీమలో ఎక్కువ ప్రాంతాలకు ఏ కొన్ని తాలూకాలో మినహా నెల్లూరు జిల్లా శ్రీకాకుళం జిల్లా యీ తాలుకాలమీదనే ఎక్కువగా పడుచున్నవి ఇది ఏ విధంగా సూనానాకుడా సమర్థనీయంకాదు ఇప్పుడు కోటయ్యగారు చెప్పినట్లు ఏదో ప్రభుత్వానికి ఒక్కటి కావాలని పనులనేకం చేయాలని చెబుతున్నారు కాని నిజంగా కోటయ్యగారు మరల చెబుతూ ప్రభుత్వం రైతులయొక్క కోర్కెలను తీర్చేటప్పుడుమాత్రమే పన్నులు వేయడానికి వీలుంటుందని చెబుతూ అనేక ఉదాహారణలతో ప్రభుత్వం ప్రజలయొక్క కోర్కెలను తీర్చడంలో విఫలమవుతున్నదని చెప్పారు ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాల విషయం తీసుకుంటే యీనాడు ప్రజలయొక్క జీవన స్థాయి ఏమాత్రం ఏదో కొద్దో గొప్పోతప్ప పెద్దగా చెప్పుకోతగినట్టుగా పెరగలేదు ధరలు విపరీతముగా పెరుగుతున్నాయి కాబట్టి వాళ్లకు ఆదాయం వస్తుందని అలోచించడం అది సరైనటువంటి పద్ధతికాదు వెనుకబడిన ప్రాంతాలలో రైతాంగం అమ్ముకునే వస్తువులధరలు కొంత పెరిగివప్పటికీకూడా రైతాంగానికి కావలసినటువంటి వస్తువులధరలు పెరిగాయి అవి రైతాంగానికి ఎమీఅందుబాటు ధరలుమాత్రం కావు పైగా రైతులు అమ్ముకోడానికి వీలులేకుండా ఏదో భూస్వాములు అమ్ముకోడానికి వీలుందికాని సామాన్య రైతాంగానికి అమ్ముకోడానికి వీలులేదు అందువల్ల రైతాంగం ఆదాయం పెరగనప్పుడు ఒక పన్ను మీద మరొక పన్ను విపరీతంగా ప్రతి Assembly సమావేశంలోనూ వేయడం సమర్థనీయంకాదు Betterment tax వెనుకబడినప్రాంతాలమీదనే Surcharge వెనుకబడిన ప్రాంతాలమీదనే కేంద్రప్రభుత్వం వేసేటటువంటి పన్ను, యివన్నీ చూచుకుంటే విపరీతంగా పెరిగిపోతున్నది కేవలం రూపాయికి రెండణాలేకదా అన్నట్లయితే రూపాయికి బేడఅనేదికాదు నిండుబండికి పేడతట్టెబరువు అన్నట్లు అప్పుడే మోయలేనిరైతాంగంమీద రూపాయికిబేడయినా అది లక్షలుగామారుతుంది నూటికి12½% గా అదిఅవుతుంది అందువల్ల యిది భరించడానటువంటివిషయం ఇకపోతే ధరలు విపరీతంగా 1910 ముందు రేట్లువేశారు కాబట్టి వాటిని మరల తక్కువని తిరు

వాత ధరలు పెరిగినతరువాత 1920 ముందు మళ్లాఒకరేట్లు 1930 తరువాత ఒకరేట్లులో తేడావున్నది కాబట్టి స్థిరీకరణతీసుకురావాలనే ఉద్దేశ్యంతో నైనటువంటిది కాదు ఎందువల్లనంటే 1910 లో ఏదో కొద్దిగా ధరలు తక్కువగా వున్నప్పటికీ కూడా estate లలో తీసుకుంటే ప్రక్కనున్నటువంటి రైత్వారీగ్రామాలలోవున్నటు వంటిఅధిక రేట్లప్రకారమే వేవున్నారుకాబట్టి యిప్పటికున్న రేట్లు చాలా ఎక్కువగావున్నాయి అంతేకాకుండా మళ్ళాsettlement జరిగింది ఇప్పుడన్నటువంటి స్థితు లన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రేట్లు నిర్ణయించబడ్డాయికాబట్టి కేవలం యివి పాత రేట్లను బట్టి వేయరు అందువల్ల యిప్పుడు యీ విధంగా resettlement జరిగేటటువంటి పరిస్థితులలో రూపాయికి బేడ అన్వయిస్తారా అన్వయించరా అన్వయించినట్లయితే యింకా ఎక్కువగా వేయడంతప్ప మరేమీకాదు రూపాయికి బేడ అనేది clarification స్పష్టంగా లేకుండా అది దేనిని దృష్టిలోపెట్టుకునివేశారో చెప్పకుండా మంత్రిగారు డబ్బు రావాలి కాబట్టి వెనుకబడిన (a) class కి 0-2-0 (b) class కి 0-1-0 అని చెప్పడం డబ్బుకోసం వేయడం గాని ఒక విధానాన్ని అనుసరించి వేయడం కాదని చెప్పవలసి వుంటుంది తరువాత taken over estates లో యీనాడున్నటువంటి రేట్లు ఏదో యిదివరకు తక్కువయినా ప్రక్కనున్న రైత్వారీ గ్రామాల రేట్లకంటె కొన్ని ఎక్కువగా వున్నాయని యిప్పుడున్న resettlement ప్రకారం కూడా అధికారులను కనుక్కుంటే ఎక్కువగానే వున్నా యని తేలుతున్నది భూమి విషయం తీసుకున్నపుడు dry areas లో ప్రక్కనున్న మరీ తక్కువరకపు భూమికి ఎక్కువరకపు భూమికి ఒకే రేటు వుండే ప్రమాదం వున్నది వాటిమీద యీ రూపాయికి 0 2 0 మళ్ళీ వేస్తే మరీ పెంచినట్లవుతుంది కాబట్టి యివన్నీ దృష్టిలో పెట్టుకుంటే యీ బిల్లు ప్రవేశపెట్టడం న్యాయంకాదు కనుక దీనిని వాయిదా వేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను

SRI N VENKAIAH — ఉపాధ్యక్షా పన్నుల పరంపర రైతులమీద శరపరంపరల లాగా పడిలేస్తున్నారు మరి రైతులుతప్ప ఇంకెవరూ పన్ను వేయడానికి లేదని మంత్రిగారుకూడా అంటారు కాని అనేక కార్యక్రమాలున్నాయని వారికి సూచించాము ఆ కార్యక్రమాలను అన్వేషించడంలో వారెందువల్ల నిర్లక్ష్యం చూపుతున్నారో నేను అర్థం చేసుకోలేకుండా వున్నాను పైగా యితర పన్నులేవేవో యిదివరకనేకసార్లు సభాముఖంగా వివరించివున్నాను కనుక మళ్లా వివరించదలచుకోలేదు రెండోది యీ పన్నులను రైతులమీద భూమిపన్నుగా పెంచిపుచ్చేస్తే వేరే department అవసరం లేకుండా Revenue department ద్వారానే కేవలం గ్రామోద్యోగులద్వారానే పని చేయించవచ్చును ఖర్చు వేరేఉండదని Revenue Department యిలా పన్ను సూచిస్తువున్నారేమో!

అప్పుడు వేయబడిన అనేక పన్నులలో ఒకటికూడా గత సంవత్సరం వెనకది వసూలుచేయలేకుండా లెక్కలు పూర్తిచేయకుండా అలాగే నిలబడిపోయున్నాయని గమనించారో లేదో నేను ఏమీ చెప్పలేకుండా వున్నాను ఇంతవరకు ఒక పన్ను కూడా వసూలు చేయలేదని నాకు తెలుస్తున్నది ఏదో ఒకరోజున మొత్తాలన్నీ తయారుచేసి అమాంతం వసూలుచేయడానికి పూనుకుని రైతులను చేత ఆస్తులను తెగనమ్మించవచ్చు భూములను వేలం వేయించవచ్చు అయితే కనీసం మంత్రి గారు ఒకటన్నా ఆలోచించాలి ముందు ఒక పన్ను ఒక శాఖమీద వేసినప్పుడు దానికి లెక్క సమగ్రంగా తయారై వసూలు ప్రారంభించిన తరువాతయినా రెండోపన్నును వేయడం ప్రారంభిస్తే లెక్కపనయినా కొంత సులభంగా వుండి వసూలు ప్రారంభమయ్యేది ఇప్పుడు surcharge మొత్తాలుగాని లేక తీరువ జాస్తిగాని యితర పన్నులుగాని వేసినప్పుడు లెక్కలు పూర్తికాలేదనేది స్పష్టంగా తెలుస్తూనే వున్నది అందువల్ల కనీసం ముందు పన్నుల లెక్కలు తయారై వసూలు ప్రారంభించేవరకన్నా ఆగి తరువాత యీ పన్ను ప్రయత్నించాస్తే బాగుంటుంది లేకపోతే రైతులమీదే తప్పనిసరిగా అంతా వేయాలన్నా అంతకన్నా అభ్యంతరంలేదు అని అభిప్రాయమే అయితే ఒకేసారి రూపాయికి రూపాయి వేయండి అంతేకాని యిన్ని పన్నులు వేయడం విపరీతం అటు Department ను యిటు ప్రజలనుకూడా బాధపెట్టడం విమిర్శలకు తావివ్వడం అని మనవి చేస్తున్నాను పన్నులకు బదులు ప్రత్యామ్నాయంగా మీరు యింకా యితర పన్నులు ఆలోచిస్తే చాలా బాగుంటుంది దానికి అవకాశం కూడా యివ్వ వలసినదని కోరుతున్నాను రెండోది ప్రభుత్వంలో ఎంతో దుబారావున్నదనేది స్పష్టం అదివివరముగా ఒక్కొక్క శాఖనుగురించి చెప్పాలంటే చాలకాలం పడు తుందనుకుంటాను

Mr DEPUTY SPEAKER — పదేపదే చెప్పినారు

SRI N VENKAIAH — ఒక Planning శాఖను తీసుకుంటే Block Officer కు 800 రూపాయలు జీతంకాని Block Officer కు రెండు బీవులకు 600 రూపాయలు అదనంగా ఖర్చవుతున్నది మరి jeep లో వెళ్లవలసిన అవసరం ఏమికలిగిందో అర్థంకావడంలేదు 60 వేల జనాభాలోపలేవుంటుంది మధ్యగా headquarters పెట్టాలనే అభిప్రాయంవున్నది ఆగ్రామాలలో సిబ్బందికి యిళ్లు కట్టించి మధ్యగాపెట్టినట్లయితే ఉదయాన్ని వారు ఏకాలినడకనో వెళ్లినా ఏసాధనం వల్లవెళ్లినా సాయంత్రానికి చుట్టుప్రక్కలనున్నగ్రామాలు తిరిగిరావడానికి వీలుగా మరింత చిన్న area చేస్తే బాగుంటుంది

(At this stage Mr Speaker resumed the Chair)

అలాగే Agriculture Department ఉన్నది Health శాఖ ఉన్నది ఇంకా ఇతరశాఖలున్నాయి ఈ శాఖలలోఉండే ఉద్యోగస్థులను సరిగా ఉపయోగించుకోకుండా తిరిగి Planning కు అనే పేరుతో ఉద్యోగస్థులను నియమిస్తున్నారు ఇది అంతా అవసరమాఅనేది ఆలోచనచేస్తే అర్థం అవుతుంది Social organisers కాని ఇతర ప్లానింగుఉద్యోగులుకాని diaries సక్రమంగానే పంపుతూఉండవచ్చును చేస్తున్నామని రిపోర్టులు పంపుతూఉండవచ్చు ఏమైన నిజంగాజరుగుతోందా ఇది అంతా అవసరమాఅనేది ఆలోచిస్తే ప్రతివారికి అర్థం అవుతుంది ఇటువంటి దుబారాలను అదనపు ఉద్యోగులను తగ్గించడానికి ప్రయత్నంచేయకుండా కుటుంబాన్ని నడుపుకోడానికి యాతనపడే సామాన్యులైతుమీద పన్నులు విపరీతంగా విధించి శ్రమపడేవారినే శ్రుంపెట్టడం కుటుంబాలను జరుపుకోలేనివాళ్లనే ఇంకా బాధించడం—చాలా విపరీతంగాఉన్నది నేను అర్థంచేసుకోలేకుండాఉన్నాను మనకు వ్యయంచేయడానికి చాలాడబ్బుకావాలి నిజమే దానికై ఇతరమార్గాలున్నాయని చెబుతున్నను కోరితే ప్రాణమివ్వడానికికాని చెప్పడానికికాని తయారు ఈవిధంగా పెచ్చించడం విపరీతమని గ్రామోద్యోగులు ఇన్నిపనులను ఒకసారిచేయలేరని మనవిచేస్తున్నాను దీనిని కొంతకాలంవేస్తే మంచిదని తరువాత సమగ్రంగా ఆలోచించి తగిన ఆదాయాన్ని రాబట్టటానికి పన్నుబిల్లుతెస్తే సమర్థించడానికి తయారుగా ఉన్నామని మనవిచేస్తూ విరమిస్తున్నాను

SRI M NAGI REDDI— అధ్యక్షా ఈ సంవత్సరం కాలంలో అనేక పన్నులను ప్రభుత్వంవారు వేశారు అన్నీ ఇదివరకే మంజూరైనాయి ప్రభుత్వం గృష్టికి మేము పదేపదే తీసుకువస్తూనే ఉన్నాము అభివృద్ధి కార్యక్రమాలు సాగించడానికి మనం పన్నులు వేయవలసి ఉంటుంది ఇంకా ఏమిపన్నులు వేయాలో అన్నీ రాజకీయపార్టీలతోను ఆలోచించి కార్యక్రమము వేసుకుందాము అని ముఖ్యమంత్రిగారు చెబుతూనే ఉన్నారు బిల్లు తీసుకువచ్చినపుడూ ఈమాట చెప్పడమేతప్ప ఇంతవరకు ఏ రాజకీయపక్ష నాయకుని మనం ఆదాయం ఏరకంగా అభివృద్ధి చేసుకోవాలని అడగడం జరుగలేదు ప్రతిసారి ఒకబిల్లు తీసుకురావడం మెజార్టి ఉన్నదికాబట్టి pass చేసుకోవడం జరుగుతోంది బిల్లును ప్రవేశపెట్టిన మంత్రిగారు సమాధానం ఇవ్వడానికైనా లేకుండా ముఖ్యమంత్రిగారే ఇక్కడ సమాధానాలు చెప్పడంబట్టే తెలుస్తోంది పరిస్థితి ఎలావున్నదో Settlement సందర్భంలో 1910 కు ముందు 1910 20 మధ్య, 1920 తరువాత అని మూడురకాలున్నాయి ఇందులో బ్రిటిషుహయాంలో అనేక అవకతవకలు జరిగాయి ఉదాహరణకు మా తాలూకాలో ఏమీ పండనివాటికి 2 8-0 తరం బాగా పండినవాటికి 2-6-0 తరం వేసిన సందర్భాలున్నాయి ఆరోజులలో వాడు

వారి ఇష్టంవచ్చినట్లు చేశారు Resettlement జరగ లని ఆందోళన జరుగుతుంటే ఎటువంటి చర్యలు తీసుకురాకుండా బ్రిటిషువారు నిర్ణయించినదానిని పెంచడానికి తయారవుతున్నారు Taken over Estates గురించి ఎల్లమందా రెడ్డిగారు చెప్పారు Settlement పూర్తికాకముందే highest rates పెట్టడంవల్ల ఇంకా ఎక్కువ పడతాయి సంవత్సరంన్నర కాలంలో మొదట betterment levy, తరువాత surcharge, తరువాత water rates enhancement, ఈనాము రైత్వారీపద్ధతిలో మార్పేపన్ను ఎన్ని వేశామో చూడండి A షెడ్యూల్సులో వచ్చిన కర్నూలు జిల్లాను చూస్తే 1½ సంవత్సరాలలో ఎన్నిపన్నులు పెంచామో తెలుస్తుంది తుంగభద్ర low level channel K C Canal వచ్చింది అక్కడ betterment levy క్రింద ఎకరానికి రు 30లు వేస్తున్నాము సర్‌చార్జి రూపాయికి 0-0 6మొదలు 0-4-0వరకు పెంచబోతున్నాము water rates మెట్టఅయితే రూపాయికి 0—4—0 మాగాణి అయితే రూపాయికి 0-1-0 చొప్పునకాబోలు పెంచబోతున్నాము ఇవన్నీ చూస్తేకర్నూలు జిల్లా ప్రజలుK C Canalక్రింద తుంగభద్రhigh level channelక్రిందరేపునందికొండ ప్రాజెక్టుక్రింద ఎకరానికి రు 50, 60 లు కట్టాలనే పద్ధతిలో ఇప్పటికే వేసిన పన్ను లున్నాయి ఈ రోజున మెట్టతాలూకాల్లో రూపాయికి 0 2-0 పెంచుతున్నారంటే, ఆర్థికంగా వెనుకబడిన తాలూకాలు ఎప్పటికి ఆర్థికంగా బాగుపడతాయి? ఈరకంగా సంవత్సరకాలంలోనే ఎకరానికి 40 50 చొప్పున పెంచుతున్నారంటే ఎంతభిన్న పెరుగుతోందో ఆలోచించండి ప్రగడకోటయ్యగారు చెప్పారు మనం అభివృద్ధి చెందవలసియున్నపుడు పన్నులు వేయడానికి ప్రతిపక్షం ఎందుకు అడ్డుపడుతోంది అని ఆయన అడిగారు రెండవప్రక్కన వారే చెప్పారు రైతులకు అధికసౌకర్యాలు కలిగించి అప్పుడు పన్నులు పెంచితే బాగుంటుంది అని Loans కావాలిఅంటే డబ్బులేదు, ఎరువులు కావాలిఅంటే డబ్బులేదు అంటారు ఏ సౌకర్యాలు కలిగించకముందే పన్నులు తీసుకురావడానికి చట్టాలు చేయడమువల్ల కష్టంగా ఉంటుంది పైగా నవంబరు ఒకటిన మనం ఆంధ్రప్రదేశ్‌లోనికి వెళ్ళుతున్నాము

THE HON SRI K VENKATA RAO — హైదరాబాదులో అమలులోఉన్న రేట్లు ఒప్పుకుంటామని అంటే ఈబిల్లునే withdraw చేసుకుంటాము

SRI M NAGI REDDI — నవంబరు 1 న ఆంధ్రప్రదేశ్ వస్తుండగా అక్కడ వివిధ రకాల rates అమలులో ఉండగా రాష్ట్రం అంతటికి ఒకే పద్ధతిలో ఉండేట్లు చూడాలి కాని తొందరలో ఇటువంటిచట్టాలను తీసుకురావడం న్యాయం కాదు ఇందులో మరొక difficulty కూడా ఉన్నది Surcharge రూపాయికి

0-0-6 పెరిగింది అంటే మొత్తంమీద రూపాయికి 0 0-6 వసూలు చేస్తారు Betterment levy వేస్తే అట్లాగే మరల వసూలుచేస్తారు ఈనాములలో శిస్తులు పెరిగాయిఅంటే మరల వసూలు చేస్తారు ఈచట్టం ప్రకారం రూపాయికి 0-2 0 ప్రభుత్వానికి రావలసవ స్తే గ్రామోద్యోగులు రూపాయికి 0-4-0 మొత్తం వసూలు చేస్తారు ఈ పరిస్థితిలో గ్రామాలున్నాయి అసలు శిస్తుపై వసూలుచేసే పరిస్థితులు ఏ గ్రామంలోను ఉండవని నేను ఘంటాపథంగా చెప్పగలను సారెపా రెకి ఒక బిల్లు తెచ్చే బదులు ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత అన్ని రాజకీయ పక్షాలను పిలిచి ఎ పన్నులు వేయాలనే విషయమై ఒక సమగ్రమైన పద్ధతిలో ఒకే దళలో తీసుకు వస్తే రైతులు భరించడానికి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకురావడానికి అవకాశాలున్నాయి ఈ విషయంలో సరియైన పద్ధతిలో వ్యవహరించాలని కోరుతున్నాను గుంటూరు జిల్లాలోని మెట్ట తాలూకాల పరిస్థితి నెల్లూరు జిల్లాలోని దర్శి ఉదయగిరి పొదిలి తాలూకాల గురించి ముఖ్యమంత్రిగారికి తెలుసు ఇది వరకు ఉన్నదానిపై రూపాయికి 0-2-0 వేయడం భరించే విషయం కాదు ప్రస్తుతానికి ఈ బిల్లును విరమించుకుని ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత సమగ్రమైన బిల్లు తీసుకురావాలని సూచిస్తూ విరమిస్తున్నాను

SRI VAVILALA GOPALA KRISHNAYYA — అధ్యక్ష ! Standerdization of taxes అనేది ఎవ్వరికీ అభ్యంతరంవుండదు కాని standardization చేసేటప్పుడు మన basic principles ఏమిటి ? Settlement ఏ పద్ధతిలో చేశారు ? 70 తరాలనుంచి మన land ను classify చేసే విధంగా taxation చేశారు Re-settlement వచ్చినది భూసారాన్నిబట్టి settlement చేయడం జరిగింది ఈపద్ధతి తేలికఅయిపోయిందని వదిలేశారు 1932 వ సం॥నికి settlement ఆగినది దీనిని postpone చేశాముకాని cancel చేయలేదని క్రిందటిసారి మంత్రులు చెప్పారు దీనిని cancel చేయుటకు ప్రభుత్వంవారు నిర్ణయించినట్లుగా Taxation Enquiry Committee వారి report లో ఖచ్చితంగావున్నది ఇంకా settlement వున్నదనేఅభిప్రాయం ఎవరికైనాఉన్నదేమో ఇదిచతువుతాను వినకోరుతున్నాను

In 1935 the Government of Madras passed orders that no re-settlement operations should be undertaken in future Those orders are still in force' అని ఉన్నది

Taxation Enquiry Committee వారి report లో III part, 292 page లో చెప్పారు Re settlement ను enhance చేయడం ఆపినారే కాని re settlement ను cancel చేయలేదని చెప్పారు ఈవిషయం ఋజువుచేయుటకు చెప్పివాను ఆంధ్ర గవర్నమెంటువారు proposals for rising additional tax' అని

ఒక note ఇచ్చారు దీంట్లో ప్రతిసారికూడా Taxation Enquiry Committee ని mention చేశారు ప్రధానంగా రాష్ట్రప్రభుత్వంవారు నిర్వహించలేని జిల్లాబోర్డు పరిపాలనకు కావలసినడబ్బు యివ్వాలనే అభిప్రాయంతో ఆలోచించాలని Taxation Enquiry Committee వారు చెప్పారు 231 page లో ఈవిధంగావున్నది

'Surcharge on land revenue as a standard, from time to time revised, should be wholly levied far local bodies to utilise"

Surcharge గాని stanardisation గాని చేసినందుకు రాష్ట్రంలో వున్నటు వంటి Local Boards కూ Panchayat Boards కూ ఎక్కువ ప్రయోజనం కలగాలని చెప్పారు Local Boards యిస్తామనే విషయం ఈ బిల్లులోలేదు అంతా రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన పద్ధతిలోనే అమలు జరగడానికి చేస్తున్నారు ఇది రెండవ లోపమని చెబుతున్నాను

ఎన్నో taxes వేస్తున్నారు జిల్లావారీగా అనేక పరిణామాలు వచ్చాయి ధరవరలలో తేడాలు వచ్చాయి కనుక మనం basic principles లోకి వెళ్లకుండా survey, resettlement అయినచోట్ల చేయడం బాగుంటుందని Taxation Enquiry Committee చెప్పింది Taken over Estates అన్నికూడ ఇంతవరకూ survey కాలేదు Survey కానిదే ఈ ప్రకారంగా వేయబోతున్నామని చెప్పడం funda mental rule కు వ్యతిరేకం అవుతుంది మనం ఆ విషయం ఆలోచించకుండా ఇప్పుడు వాటికి ఎంత పన్ను ఉన్నదో చూసి percentage ప్రకారంగాచేస్తే అది standardization కాదు ఇది enhancement అవుతుంది కాని settlemen కాదు

ఒక సొలము ఎంతవున్నదో survey చేయించడం, settlement చేయించడం, soil survey చేయించడం - ఈ మూడు జరిగిన తరువాత ఉన్నటువంటి పన్ను ప్రధానమైనపన్ను అవుతుంది అట్లాంటివి ఈబిల్లులో తీసుకురాలేదు కనుక దానిని pubic opinion కుపంపించాలని కోరుతున్నాను

ఈ settlement areas ఎపద్ధతిలో చేశారు పూర్వపు ధరలున్నాయి ఇది వరకు ఉన్న ధరల ప్రకారంగా 100% అంటే దానిమీద enhance తీసుకువచ్చా మన్నారు నేను ఒప్పుకొంటాను ఈనాటి ధరలలో మార్పు ఉన్నది ఈ విషయం Taxation Committee చెప్పినది 10 సంలకు ఒకసారిధరలలోని మార్పులనుబట్టి taxation మారుస్తామని చెప్పవలసిన అవసరం ఉన్నది 10 సంల తరువాత ధరలు మారితే taxation మారుస్తామని చెప్పడంలేదు Standardization చేసినప్పుడు ఎల్ల కాలమూ పుంటుండి రైతులకు సౌకర్యాలివ్వలేదని ప్రగడ కోటయ్యగారు

చెప్పారు దానిని నేను repeat చేయక తప్పదు అయితే దానిని eloborate గా repeat చేయడం అవసరం ఈ standardization తీసుకువచ్చినప్పుడు minimum prices విషయంలో రైతాంగానికి guarantee యివ్వవలసిన అవసర మున్నది

Land కు ceilings, land distribution మొదలైన సమస్యలను తేల్చకుండా ఎప్పటికప్పుడు ఇట్లాంటివి తీసుకొనిరావడం సరైన standardization అనిపించుకోదు ఇతరదేశాలలో భూమి పంపకవిధానం పూర్తయినతరువాత turnover మీద tax వేసి తరువాత అభివృద్ధికోసం planning తీసుకువస్తున్నారు Turn over మీద tax వేసినప్పుడు ఇంతకన్నా ఎక్కువవస్తుంది ఇది రైతులకు భారంకాదా? అని ప్రశ్నించవచ్చు అభివృద్ధికోసంవచ్చే మార్పులలో ఈనాడు భూస్వాములవిధానంలో ఉన్న చిక్కులన్నీపోయి సామాన్యరైతు బాగుచేసుకోడానికి బిల్లు వచ్చినది పంటపండిస్తున్నారు ఇది స్వరాజ్యంయొక్క ఆశయం సోషలిజంయొక్క కోరిక ఇదివచ్చింది చేస్తామంటున్నారు Regressive taxation వేస్తున్నారు ఈ విషయం కళావెంకట్రావుగారుకూడా శలవిచ్చారు మరిచిపోవద్దు Progressive taxation వేయడం మరచిపోయి regressive taxation వేసి ఆ taxation ను మళ్లీ enhance చేస్తామంటే అది సరైనపద్ధతికాదు అందువల్ల exemptions ఇవ్వవలసిన అవసరంఉన్నది

ఈ విషయం క్రిందటి ప్రభుత్వం కూడా చెప్పినది Tax నుంచి exemptions లేకపోయినా కనీసం enhancement ఉండవలసిన అవసరం లేదేమో ఇటువంటి ప్రధానసమస్యలన్నింటినీ సమన్వయపరచుకొని standardization చేయడానికి ఒక కమిటీని నియమించాలి లేకపోతే experts ను నియమించాలి వారందరితోనూ ఆలోచించాలి ఇందుకు మనకెవ్వరకూ అభ్యంతరం ఉండదు లేనిచో public opinion తీసుకోవాలి దేశంలో అభివృద్ధికోసం ప్రణాళికలను తీసుకువస్తున్నాము ఇంగ్లండు వారిని International Bank వారిని అడిగితే అనేకమైన షరతులు చెబుతున్నారు ఆ షరతులన్నీ తీసుకోవాలని మనం కోరుటలేదు మన దేశంలో వున్న శక్తిసామర్థ్యాల నుపయోగపరచుకొని ప్రజలద్వారా అభివృద్ధిపరచుకోవాలనే అభిప్రాయంలో ఉన్నాము ఇంతకంటే వేరే అభిప్రాయం లేదు మనమంతా దానికి సంసిద్ధంగా వున్నాము Insentive గా ప్రజలలో కావాలన్నప్పుడు ఏ విధమైన taxation ను standardization చేస్తే బాగుంటుంది అని ఆలోచించి చేస్తే సరిపోతుంది ఈ విషయం మనం మరచిపోయి standardization పేరుతో enhancement మాత్రమే చేస్తున్నాము అందువల్ల దీనికి public opinion తీసుకోవలసినదిగా కోరుతూ నేను విరమిస్తున్నాను

[16th October 1956

SRI PILLALAMARRI VENKATESWARLU — అధ్యక్షా ఈనాడు land revenue ను ఎక్కువ చేయడానికి బిల్లును తీసుకొనివచ్చి చర్చిస్తున్నాము ఇదివరకు వేసినదానివల్ల ఎంత ఆదాయం వస్తున్నది ఎంతడబ్బు వసూలవుతున్నది అనేవిషయం తేల్చుకోకుండా ఖచ్చితమైన అభిప్రాయంలేకుండా కనిఎంచిన ప్రతి వస్తువుపైనా పన్నులువేసే పద్ధతిగావుంది అంతకంటే ఎక్కడో నాకేమీ కనుఎంచుట లేదు ఇదివరకు Wet assessment లో కూడా ముఖ్యమంత్రిగారిని కోరినాము కొత్త శాసనసభ ఏర్పాటయిన తరువాత ఎన్ని పన్నులజాబితా తీసుకొనిపోవాలి సుమారు 1½ సం॥ల నుంచి మనం ఎక్కువ పన్నులను వేస్తున్నాము

కాని ఇప్పుడు మళ్లీ standardization పేరిట ఇంకోపన్ను వేస్తున్నారు దీనివల్ల ఎంతఆదాయం వస్తుందో రెవెన్యూమంత్రిగారు తమ ఉపన్యాసంలో తెలియచేయలేదు ఒకటి రెండులక్షలు కోసం ఈ పన్ను వేయడం అనవసరం 'Standardization లేకపోతే ఎట్లా? అందరిని సమానంగా కట్టాఁఛించాలి అందరి మీద సమానంగా పన్నులు వస్తాము 'అని చెపుతున్నారు ఆవిధంగా చూచేటట్లయితే ఇదివరకు ఎక్కడైనా ఎక్కువఉండి సరిగ్గా లేకపోతే వాటిని తగ్గించడానికి ఆలోచిస్తారా? అంతే అదికాదు పన్నులు పెంచేందుకు ఇదిఒక కారణంగా చెపుతున్నారు ఇదివరకు ఎప్పుడూ లేనటువంటి వాదన ఇప్పుడెందుకు వచ్చింది? సమానంగా లేవు ఒకపద్ధతిలోలేవు వీటన్నిటిని ఒకదానిక్రిందకు తీసుకురావాలనే టటువంటి idea ఇదివరకు ఎప్పుడూలేనిది ఇప్పుడెందుకు వచ్చిందో నాకు బోధపడడం లేదు అంతేకాదు 1937 వ సంవత్సరంలో Congress Government వారు settlement, resettlement మొదలైనవన్నీ complete గా give up చేస్తున్నామని ప్రకటించారు అంతకుపూర్వం increase చేసినటువంటి assesment నే British Government వదలుకోవడం జరిగింది అసలు ఇప్పుడు ఉండేటటువంటి ఆర్థికస్థితి, రైతుపరిస్థితి ఇవన్ని ఆలోచించి పన్నులవిధానం పెట్టాలి ఇప్పుడు ఉండేటటువంటి land revenue పద్ధతి సరైనదో కాదో ? అని ఆలోచించమని కోరుతున్నాను ఈవిధంగా పెట్టడం శాసనముచేయడం దానికి amendments పెట్టడం, కాంగ్రెసు పార్టీ అధికారంలోకూర్చుని చేయనక్కరలేదు Secretariate వాళ్లను పెట్టమంటే వాళ్లే రోజుకు ఒక amendment తయారుచేసి పెడతారు

Policy ని నిర్ణయించవలసిన అవసరం ఉన్నది ఈ Government వచ్చిన తరువాత ఒక policy ని నిర్ణయించడానికి ప్రయత్నం చేశారా ? ఈ settlement పద్ధతి సరిగాలేదని నేనేకాదు, కొన్ని సంవత్సరాలనుంచి చాలమంది చెపుతున్నారు దానిని మార్చాలనికూడా చెపుతున్నారు దానిని ఎలాసక్రమం చేయాలనే విషయం కూడా మనకందరకు తెలుసు

ఇప్పుడు ఉండేటటువంటి పద్ధతి ఏ సూత్రాలమీద ఆధారపడిఉన్నది? కొన్నిచోట్ల కొంతమంది ఎక్కువ ఆదాయం వచ్చేటటువంటివాళ్ళు ఏ rate pay చేస్తున్నారో ఎకరము సెంటు కుంట ఉన్నటువంటివాళ్ళుకూడా అదే rate pay చేస్తున్నారు చెరుకు మొదలైన commercial crops పండించేవాళ్ళు అదే rate pay చేస్తున్నారు ఎక్కువ ఆదాయం వచ్చి surplus గా మిగిలేటటువంటివాళ్లకు మామూలు ఆదాయం వచ్చేవాళ్ళకు ఏమి భేదము లేదు ఇద్దరూ ఒకే rate pay చేస్తున్నారు అందరికీ ఒకేరకమైనటువంటి పన్ను వేసే పద్ధతి సరైనదికాదు అది progressive taxation అనిఎంచుకోదు Progressive measure కాదు అని చెబుతున్నాను దీనిని మార్చాల్సిన అవసరం ఉన్నది గోపాలరెడ్డిగారు ఆంధ్ర ప్రభుత్వంలోకివచ్చి సంవత్సరంన్నరే కావచ్చు అంతకు పూర్వంనుంచికూడా ఈ ఉద్దేశం ఉన్నది స్వతంత్రము వచ్చినతరువాత అయినా పన్నుల విధానము మార్చుకొనేందుకు ఏమీ అవకాశాలు లేవు అప్పటినుంచీ మార్చేందుకు ఆలోచన చేయనందుకు నాకు చాలా విచారంగా ఉన్నది

Committee లు వేస్తారు రిపోర్టులు ఇస్తారు నాదగ్గర అనెక రిపోర్టులు ఉన్నాయి రాఘవేంద్రరావుగారుఇచ్చిన report, Land Revenue Reforms Committee వారిచ్చిన రిపోర్టులు ఇవన్నీ ఉన్నాయి ఈ రిపోర్టు లన్నిటిలోని భాగాలను క్రోడీకరించి ఒక Bill form లో తీసుకొచ్చారా అంటే ఇంతవరకు అదికూడా చేయలేదు అసలు ఈపద్ధతి ఏవిధంగాను సక్రమంగా లేదు ఇప్పుడు ఉండేటటువంటి assessment పూర్తిగా మారిపోవాలి క్రొత్త రూపంలో తీసుకురావడానికి ప్రయత్నించాలి ఆదాయం తగ్గించుకోమని మేమెవ్వరము చెప్పడంలేదు ఎవరిమీదా దేనిమీదా పన్ను వేయవద్దని మేము చెప్పడంలేదు ఎవరు ఎంతవరకు మోయగలరో అంతవరకే వేయమని చెప్పుతున్నాము రాజుగారిమీద నామీద ఒకటేపన్ను వేస్తే ఎలా? రాజుగారిమీద ఎంతపన్ను వేసినా మోయటానికి ఆయనకు శక్తిసామర్థ్యాలుఉన్నాయి అట్లాంటి వాళ్లనందరిని వదలిపెట్టి సంజీవయ్యగారిమీద కూర్మయ్యగారిమీద ప్రగడకోటయ్యగారిమీద ఎక్కువ పన్ను వేస్తే వాళ్ళు ఎట్లా మోస్తారు? ఎట్లా నడుస్తారు? ఏవిధంగా బ్రతుకుతారు? ఈ aspect ను తీసుకోకుండా పన్నులువద్దంటున్నారు పన్నులువద్దంటున్నారని' అంటారు పన్నులు వద్దనడంలేదు పెద్దపెద్దవాళ్ళమీద మీయిష్టంవచ్చినట్లు వేయండి మేముకూడా బలపరుస్తాము అదిలేకుండా assessment పేరిట రూపాయి కట్టేవాళ్ళకు అర్ధరూపాయి కట్టేవాళ్ళకు అందరికి ఎక్కువచేయడానికి పూను కొంటున్నారు రూపాయి కట్టేవాడికి బేడకదాఅని కళావెంకటరావుగారు చెప్పవచ్చు ఆబేడపెడితే ఒకపూటగంజిత్రాగుతాడు దీనివల్ల ఆగంజికూడా లేకుండా

చేసే పరిస్థితులు వస్తున్నాయి ఇవేమీ ఆలోచించకుండ ఏదోవిధంగా tax వేయడంఅనేది సరైనటువంటి పద్ధతికాదు అందువల్ల అసలు principle నే మేము వ్యతిరేకిస్తున్నాము దీనివల్ల బ్రహ్మాండంగా ఆదాయం వస్తుందా అంటే అదికూడా ఎవరుచెప్పలేరు మహావస్తే 2 లక్షలో 3 లక్షలో వస్తుంది దీని కోసం tax వేయాల్సినటువంటి అవసరం ఏమీలేదని తెలియచేస్తున్నాను ఈ కారణాలవల్ల ఇప్పుడు తీసుకువచ్చినటువంటి measure ఏమాత్రం progressive గా లేదు ఇది అసలు standardisation చేయడమే కాదు మీరు publish చేసిన report లోనే scientific గా లేదు

ప్రతి భూమిమీద flat rate అని ఒకటిపెట్టాలి దానిమీద agricultural income tax అని ఎక్కువ ఆదాయం వచ్చేటటువంటివాళ్ళమీద commercial crops పండించేటటువంటివాళ్ళమీద వసూలు చేయాలి ఈ రకమైనటువంటి పద్ధతులను ప్రవేశపెట్టుతున్నాము అంతేగాని భూమిమీద ఈవిధంగా పన్ను వేయడం సరైనపద్ధతి కాదనుకొంటాను 1862 లోనో ఎప్పుడో భూమిశిస్తువిధానం ప్రవేశ పెట్టారు ఆనాడు ఇన్నిపన్నులులేవు ఒక్క భూమిమీదనే ఆధారపడుతున్నారు నడిస్తే పన్ను, కూర్చుంటే పన్ను వేసేటటువంటి ఈరోజుల్లో ఒక్క land tax మీదనే ఆధారపడుతున్నామని చెప్పడం సరిగాదు Land tax వల్లనే ఎక్కువఆదాయం రావడమనేది ఎప్పుడూ ఉండదు మనయొక్క civilization పెరిగినకొలది అనేక మార్గాల ఆదాయం సంపాదించుకొంటున్నాము ఇంకా సంపాదించుకోవలసిన అవ సరం ఉన్నది అందువల్ల మనం basic గా ఆధారపడేది land tax మీద ఎన్నడూకాదు "Land Revenue ఏమి పెరగడంలేదని" గోపాలరెడ్డిగారు అనేక తడవలు చెవుతూ ఉంటారు అది ఎంతమాత్రం సరికాదు Land ను ఆధారంచేసుకొని అనేక రకాలైనటువంటి ఆదాయం వస్తున్నది Sales Tax పెరుగుతున్నది అంటే భూమి ఉండి పంటలు పండి, వ్యర్థక వ్యాపారం జరగడమే కారణం వీటన్నిటిని దృష్టిలో పెట్టుకోకుండా 'రైతు భూమిపన్ను తప్ప ఇంకేమి కట్టడం లేదుఅనే భావం మనస్సులో పెట్టుకొని "ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వన్ను లేయక పోతే ఏట్లా" అని అనడం న్యాయం కాదు వాళ్లయొక్క standard of living దృష్టిలో పెట్టుకోవాలని మీ రిపోర్టులోనే చెప్పారు ఈవిధంగా పన్నులు వేసినట్ల యితే వాళ్ల standard of living ను పెంచడానికి వీలుఉండదు వీటన్నిటినిబట్టి చూస్తే ఈ measure ఏమాత్రం సమర్థనీయంగా లేదనీ మేము చెపుతున్నాము 'ఇదిచాల simple గా ఉన్నది, తొందరగా pass చేయండి" అని చెపుతారు దేనికది simple గానే కనబడుతుంది Multi Point Tax ను Single Point Tax గా మారు స్తున్నామని Sales Tax Act కు ammendment పెట్టారు, దానిని pass చేశాము.

దానివల్ల లాభమో నష్టమో ఎక్కువ వస్తుందో తక్కువ వస్తుందో ఏమీ చెప్పరు ఎంతవస్తుందో తేల్చుకోకుండా ఇప్పుడు పన్ను వేయవలసిన అవసరం ఏమిటి అని అడుగుతున్నాను చిట్టచివరకు ఆంధ్రరాష్ట్రంనుంచి పోయేటప్పుడు ఘనకార్యం చేసినట్లుగా 4 5 రోజుల time లో ఎన్నిపన్నులు గుప్పించడానికి అవకాశంఉంటుందో అన్ని పన్నులు గుప్పించాలనేటటువంటి policy తప్ప మరేమి కనపడడంలేదు ప్రస్తుతం ఉన్నటువంటి పరిపాలనా విధానం పూర్తిగా మారిపోవాలి మంత్రివర్గం గాని ఏ పార్టీ అయినా సరే తనయొక్క credit చెప్పుకోవడానికి ఏదైన ఒక మంచిపని ఉండాలి

1948 వ సంవత్సరంలో Estate Abolition Act తీసుకువచ్చారు అందులో అనేక defectes ఉన్నాయి జమీందారులకు కొన్ని వేల ఎకరాలు కట్టబెట్టినా ఏదో Rent Reduction Act అని Estate Abolition Act అని తీసుకువచ్చారు కాని ఇప్పటి పరిస్థితి చూచినట్లయితే మీరు మంత్రులుగా కూర్చుని ఆలోచించిన విషయాలేమిటో? మీరు చేసిన ప్రత్యేక పనులేవో తెలియడంలేదు వీటన్నిటినిబట్టి చూస్తే ఇవి సరిగ్గాలేవని మాత్రం మేము అనుకొంటున్నాము

చిన్నరైతులను exempt చేయాలని మేము అనేకతడవలు చెబుతూవచ్చాము 10 రూపాయల వాళ్ళను tax నుంచి exempt చేసేటట్లయితే కొన్ని లక్షల రూపాయలు నష్టము వస్తుందని గోపాలరెడ్డిగారు చెప్పారు కాని ఇప్పుడు publish చేసినటువంటి report చూసినట్లయితే అనాడు Composite Madras State లోనే single patta double patta ఇవన్నీకలిపి 10 రూపాయల లోపు వాళ్లను exempt చేసేటట్లయితే వచ్చేటటువంటి నష్టము 16 లక్షల రూపాయలని ఆ రిపోర్టు ప్రకారం ఉన్నది

ఈ నాడైనాసరే 10 రూపాయలవాళ్లను గాకపోయినా 5 రూపాయల లోపుగా ఉండేవాళ్లనైనా exempt చేస్తారా? అదైనా ఆలోచించినట్లయితే, ప్రజలు మెచ్చుకుంటారు సరియైన taxation పద్ధతిలో, పురోభివృద్ధి మార్గములో తీసుకుబోతున్నారని అభినందిస్తారు లేకపోతే ఈ విధమైనటువంటి చిన్నచిన్న amendments ద్వారా లక్షలకొలది రూపాయలు ప్రజలనుంచి గుంజడమే అవుతుందితప్ప మరేమికాదని మేము అనుకొంటున్నాము తరువాత, ఈ సంవత్సరంవరకు మనము వేసినటువంటి taxation చూడండి అసలు land revenue తగ్గుతున్నదా పెరుగుతున్నదా అంశె land revenue పద్దు సంవత్సరానికి సంవత్సరానికి పెరుగుతున్నదనే విషయము మరచిపోకూడదు 1953 సంవత్సరంనుంచి ఈ సంవత్సరంవరకు చూచుకొంశె రెండు లక్షల

ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకు వచ్చామని తెలుస్తున్నది వచ్చినటు వంటి రిపోర్టుల ప్రకారం ఆ రెండులక్షల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకు వచ్చినటువంటి వాటిమీద వచ్చినటువంటి taxation ను దృష్టిలో పెట్టు కోవాలి అసలు land revenue ఈ విధంగా పెరుగుతున్నప్పుడు దానితోపాటు అనవసరంగా ఈ taxation ను పెంచడంవల్ల ఎమీ ఉపయోగంలేదు ఇది సరియైన పద్ధతికాదని అనుకొంటున్నాము ఇదివరకు ఏవిధంగా taxation పెసింది అదంతా మంత్రిగారు బడ్జెటుమీటింగులో చెప్పారు అదంతా చదువుకొని ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతరువాత ఎన్ని taxes వేసుకొన్నామో అది జ్ఞాపకము చేసికొన్నట్లయితే ఆ కాంగ్రెసు సభ్యులుకూడ ఈ చట్టాన్ని ఆహ్వానించరని అనుకొంటాను

ఇదంతా చూచినట్లైతే మనఆంధ్రరాష్ట్ర శాసనసభ పూర్తిచేసుకొనేటప్పటికి వేసుకొనేటటువంటి taxes ఇదివరకు ఎప్పుడుకూడా వేసుకోలేదని తెలుస్తుంది వీటన్నింటివల్ల ఎంతవస్తుందని ఒక అభిప్రాయానికి వచ్చినతరువాత వీరేదైనా proposals పెడితే ఆలోచించడానికి వీలుంటుందేగాని లేకపోతే ఈ నాడు ఉన్న దంతా చాలా అనవసరమైన taxation అని చెప్పక తప్పదు యల్లమందారెడ్డిగారు ఒక point raise చేశారు అప్పుడు Taken over estates లో settlement జరుగు తున్నదని చెప్పుతున్నారు ఆ settlement అంటే ఊరికే పట్టాలువెసి భూముల కొలతలు తీసుకొంటున్నారేగాని భూమిని పరిశుచేసి ఎంతపన్ను వేయాలి అనేదానికి కారు అని కొంతమంది చెప్పుతున్నారు కాని మాకుతెలిసిన information ప్రకారం ఈ పన్నులవిషయంలోనే ఈ settlement జరుగుతున్నదని తెలుస్తున్నది అలాంటప్పుడు వాటి position ఏమవుతుందనేదికూడ వివరించవలసిందని కోరుతూ ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను

THE HON Dr B GOPALA REDDI — అధ్యక్షా, దీనిమీద చాలా రసవత్తరమైనటువంటి చర్చజరిగింది చాలా సంతోషము వెంకటేశ్వర్లుగారు గత ఎన్నికలు అయినతరువాత ఈ శాసనసభ ఎన్ని శాసనాలు చేసిందో ఏకరువుపెట్టి అన్నివిషయాలు మాకు జ్ఞాపకం చేసినందుకుకూడా చాలా సంతోషము ఇవన్నీ చేసినందుకు ఆక్షేపణీయంగా చెప్పవచ్చు లేక ఇవన్నీ సాధించినందుకు గర్వకారణంగా కూడా చెప్పుకోవచ్చు ఎవరిదృష్టి ఏవిధంగా ఉన్నదో ఆవిధంగా వారు చెప్పడానికి సాహసించవచ్చు ఇక Parliament elections వస్తున్నాయని దానికి చేయవలసినటువంటి ఉపన్యాసాల నమూనాకూడా మన వెంకటేశ్వర్లుగారు చెప్పారు ఏధోరణిలో రేపుబ్రొద్దున election campaign నడిపించబోతున్నారో అది చూపించారు ప్రభుత్వంవారు అనేకపనులు చేయలేకపోయినారుగాని పన్నులు

మాత్రము వేసినారు ఒక్క రైతులమీదనే వేసినారని చెప్పడానికి వారు ఇప్పటి నుంచి పూనుకొంటున్నందుకు చాలాసంతోషము కాని ఈనాడు చేస్తున్నటువంటి శాసనము అంత ఆక్షేపణకరమైనటువంటిదా అనేదికూడ ఆలోచించుకోవాలి ఈవిషయం గురించి ఎన్నిమార్లుచెప్పినా మరల కొత్తగా చెప్పవలసి వస్తున్నది ఈనాడు ఆంధ్రరాష్ట్రముయొక్క ఆర్థికపరిస్థితి చక్కగాలేదని మనము చెప్పుకొంటాము చాంట్లో అవమానమేమీలేదు ఉన్నపరిస్థితిని అందరికి వెలిపరచుకొని దానికి తగినట్లుగా మనము ఆర్థికస్థోమతను కలుగచేసుకోవడంగాని లేక ఖర్చు తగ్గించుకోవడం వగైరాపనులు చేసుకోవడం అవసరము రేపు integration రాబోతున్నది అటువంటపుడు ఈ కడపటి వారములో ఈరోజున ఈబిల్లు తీసుకు వచ్చి మానెత్తిమీద రుద్దుతున్నారు అనేమాట అంటున్నారు కాని ఈనాడు మనము దీనిని చేయలేకపోతే మళ్ళీవచ్చే జూలై ఆగస్టువరకు చేయలేకపోవచ్చు Integration అవుతూనే తరువాత తెలంగాణాలో elections వస్తాయి దానితో అంతాకూడా busy గా ఉంటారు అదంతా అయ్యేటప్పటికి మళ్ళీ July, August వరకుగాని ఈ taxation measures చేసుకోడానికి వీలులేదు అంటే ఒక సంవత్సరం పోయిందన్నమాట ఒకసంవత్సరం గడచిపోయిందంటే కొన్నిలక్షల రూపాయలు గవర్నమెంటుకు రావలసింది రాకుండా పోతుంది దీనివలన మనము చేయవలసిన కార్యక్రమం కుంటువడుతుందని అనుకోవలసి యుంటుంది ఇప్పుడు ఒకవిషయంలో వేయవలసినటువంటి taxation ఒక సంవత్సరంవరకు వేయలేకపోయినప్పుడు మనము ప్రజలకు చేయవలసిన కార్యక్రమము చేయలేకపోతున్నామన్నమాట అదిమన అశక్తిని మన నిస్సహాయతను ప్రకటించుకోవడం అవుతుంది మనకు దీనివలన 11 లక్షల రూపాయలు వస్తుందని అంచనా వేసుకొంటున్నాము ఈ 11 లక్షల రూపాయలు పెద్ద మొత్తము కాకపోవచ్చు ఇది చిన్న మొత్తమే కావచ్చు ఏనప్పటికి ఈ 11 లక్షల రూపాయలు ఈసంవత్సరం రాకపోతే ప్రజలకు ఈ 11 లక్షల రూపాయలతో చేయవలసినటువంటి పనులు, సేవ చేయలేకపోతున్నామన్నమాట అది న్యాయమా అని అడుగుతున్నాను 11 లక్షల రూపాయలు వచ్చేలటువంటి taxation ను వాయిదా వేసుకొని ప్రజాభిప్రాయానికి circulate చేయవలసినది అన్నట్లయితే ఈ 11 లక్షల రూపాయలతో చేయగలుగుతామను కొన్నటువంటి అనేకమైన Local Development Works, opening of new Schools Hospitals, Veterinary Hospitals ఇంక ప్రజలు ఆశిస్తున్నటువంటి అనేకమైన పనులు చేయలేకపోయి ప్రజలకు ఒక నిరాశ కల్పించిన వారమవుతాము. ఇప్పుడు ఈ 11 లక్షల రూపాయల taxation వేసుకోలేదు కాబట్టి ఈ పనులన్నీ వాయిదా వేస్తున్నామని చెప్పడం అనేది ప్రజలకు సేవచేయడం కాదు. ప్రజలమనోభావా-

Dr B Gopala Reddi] [16th October 1956

మోసగించడం అవుతుందేమోనని అనుకొంటున్నాను ఇంతకు ఈ బిల్లును మొన్న pass చేసినటువంటి water rate మీద నాలుగు అణాలు వేసినటువంటి బిల్లును ఈ రెండిటిని ఒకేసారిగా ఒకేవిధంగా చూడవలసిందని నేను కోరుతున్నాను ఆ బిల్లులో water rate నాలుగు అణాలు ఎక్కువ చేసినప్పుడు అది కేవలం డెల్టా ప్రాంతాలలోనే గోదావరి కృష్ణా, పెన్నా అంత ఎక్కడెక్కడ మాగాణి భూములున్నాయో వాటిమీదనే పడుతుంది కాని ఈ బిల్లు వలన అటువంటి మాగాణి ప్రాంతాలలో ఒక దమ్మిడీ కూడ పన్ను పడదు ఇది ముఖ్యంగా గుంటూరు, నెల్లూరు జిల్లాలలో పడేటటువంటి పన్ను కాబట్టి ఆ బిల్లు, ఈ బిల్లు ఒకటికొకటి complimentary గా, అనుగుణ్యంగానే ఉన్నాయేగాని పరస్పరం విరుద్ధంగా లేవు ఈ పన్ను కొంతవరకు రాయలసీమలో పడేటటువంటి మాట నిజమే ఇంతకుముందు చేసినటువంటి శాసనము కేవలం డెల్టా జిల్లాలలోనే పడుతుంది కనుక దానిని మాత్రం విధించి దీనిని వేయకపోనట్లయితే, డెల్టా ప్రాంతాలవారు కేవలం మామీదనే పన్నువేస్తున్నారు అని విమర్శించడానికి అవకాశం ఏర్పడుతుంది ఇప్పటికే ఏది వేసినా మామీదనే వేస్తుంటారు అనే విమర్శ ఉన్నది కాబట్టి అటువంటి ఆక్షేపణలు లేకుండా ఆ బిల్లు, ఈ బిల్లు రెండు pass చేసినట్లయితే మొత్తంమీద భూమి పన్నుమీద కొంత ఎక్కువ వేయడానికి ఒక ప్రయత్నం ప్రభుత్వంవారు చేసినారనే విషయం సుబోధ మవుతుంది మా నెల్లూరు జిల్లాలో ఇంతకుముందు ఎప్పుడో 1906 లోనే, నేను పుట్టక ముందు resettlement జరిగింది ఆనాటినుంచి ఈనాటివరకు ప్రపంచములోను, మన భారతదేశములోను అనేకమైన పనులు జరిగినాయి అనేక విషయాలు పరిణామం పొందిఉన్నాయి కాని భూమిశిస్తు విషయంలో మాత్రం ఆనాడు, నెల్లూరుజిల్లాలో ఎట్లు ఉండినదో ఈనాడుకూడ అల్లే ఉన్నది ఇది న్యాయమేమో మీరే ఆలోచించుకోండి 1906-7 లో resettlement జరిగింది ఇప్పుడు 1956-57 రాబోతున్నది ఈ 50 ఏళ్లలో జరిగినటువంటి పరిణామాలు, మార్పులు ఒక్కసారిగా విస్మరించి అక్కడేమి పరిస్థితులు అభివృద్ధికాలేదు ఏమి జరగలేదు, ఎక్కువ Schools గాని, Hospitals గాని కాలేదు, లేక రోడ్లేవి ఎక్కువ కాలేదు కనుక ఆనాడు భూమిశిస్తు ఎట్లు ఉన్నదో ఈనాడుకూడ అట్లాగే ఉంచుకొంటాము అనడం అది progressive outlook అంటారో లేక re actionery outlook అంటారో మీరే చెప్పండి అది progressive outlook కాదు ఈమధ్య కాలములో అనేక పనులు మనము సాధించుకొన్నాము నిజముగా మనమందరము గర్వపడవలసినటువంటి పనులు మనయుగంలో జరుగుతున్నాయని మనము సంతోషిస్తున్నాము అటువంటప్పుడు దానికి తగినట్లుగా కొంతవరకు మన ఆర్థిక స్థోమతను

కలుగజేసుకొని ప్రజలకు సేవచేయడానికి పూనుకొంటామా లేదా అనేటటువంటి సమస్య మనము ఒక్కసారిగా తేల్చుకోవలసి యున్నది ప్రజలకు సేవచేయడమంటే కేవలం ఉపన్యాసాలు చెప్పడంకాదు ప్రజలయొక్క కోర్కెలు తీర్చడం వాళ్ల యొక్క ఇబ్బందులు తొలగించడం అనేటటువంటిదే సేవ ఇది చేయవలెనంటే ద్రవ్యంలేకుండా చేయలేము అలాంటి పరిస్థితులలో గుంటూరు జిల్లాలో కాపట్ల ఒంగోలు తాలూకాలలో 1906 లో ఉన్నటువంటి శిస్తే ఈనాడుకూడ ఉంటున్నది గాని ఎక్కువకాలేదు ఇక Excise Tax, Income Tax వగైరా పన్నులు ఎక్కువ అయినాయిగాని Land Tax మాత్రం ఆనాడు 50 ఏళ్లక్రితం ఏవిధంగా ఉండినదో ఈనాడుకూడ అంతే కడుతున్నారు బొగాకు అక్కడికి రాక ముందు ILTD కంపెనీ పుట్టకముందు, ఈ బొగాకుమీద కోట్లకొలది లాభం రాకముందు ఒంగోలు కాపట్ల తాలూకాలలో, భూమిశిస్తు ఎంతకడుతున్నారో 1956 57 లో కూడ అంతే కడుతున్నారు ఆవిధంగా మాజిల్లాలోకూడ కడుతున్నారు ఇది న్యాయంకాదు

ఈవిషయములో ప్రభుత్వముకోరేది ఏమంతఎక్కువకాదు ఎప్పుడో యాభై సంవత్సరముల క్రింద resettlement జరిగిన భూములుమీది శిస్తులమీద రూపాయి ఒకటింటికి రెండుఅణాలు ఎక్కువచేసి యివ్వమని అంటున్నాము ఉదయగిరి వినుకొండ వగైరాతాలూకాలు మెట్టతాలూకాలే కాని అక్కడ యీనాడు ఉన్న భూమిశిస్తు ఎకరానికి 0–12–0, 1–0–0 కంటె ఎక్కువలేదు దానిమీద యింకొక రెండుఅణాలు ఎక్కువ యివ్వమని అంటున్నాము ఏదో ప్రభుత్వానికి యింతఖర్చు అవుతున్నది Local Development Works కూడ జరుగుతున్నవి High Schools ఎక్కువఅయినవి ఉపాధ్యాయులకు dearness allowance కూడ యిస్తున్నారు Village Officers కు యాభైసంవత్సరాల క్రిందటనుంచి ఎంతెంత యిస్తున్నామో అంతకంటె యిప్పుడు జాస్తిగానె యిస్తున్నాము కాబట్టి ప్రభుత్వానికి యీనాడు ఖర్చు జాస్తిగానే అవుతున్నది భూమిశిస్తు పెంచకపోతే యీఖర్చులన్నీ meet చేసేది ఎట్లా? అందువల్ల రూపాయకు రెండు అణాలు మాత్రము పెంచియివ్వమని అడుగుతున్నాము అంతేకాని యిందులో ఏదో విప్లవాత్మకమైన విషయము జరుగుతున్నదని, రైతులనందరినీ ఒక్కసారిగా హింసించి భక్షించటానికి యీప్రభుత్వము చూస్తున్నదని, యిది ఏదోఅర్థము కావడములేదని నాగినేని వెంకయ్యగారు అన్నారు నిజానికి యిందులో అంత అర్థముకాని విపరీతమైన విషయము ఏమి ఉన్నదో చూడండి యాభై సంవత్సరాలుగా భూములనుండి ఎంతెంత ఆదాయము లాభము సంపాదించుకున్నారో గమనించండి అప్పటినుంచియిప్పటివరకు ప్రభుత్వముచేసిన సౌకర్యాలు చూడండి

ఇవి అన్నీ వృద్ధి అయినప్పుడు వీటి కన్నింటికీ అయిన ఖర్చులు భరించటానికి, శిస్తు కూడ పెరగకపోతే యీ ఖర్చులు ఏ విధంగా భరించాలి ? అందువల్ల రూపాయికి ఒక్క రెండు అణాలు మాత్రమే జాస్తి యివ్వండి వెనుకబడిన ప్రాంతాలవారికి యిదివరకు కంటే ఎక్కువగా సౌకర్యాలు సాధించాలి కాబట్టే అడుగుతున్నాము సభ్యులందరూకూడ యీ విషయము ప్రజలకు నచ్చజెప్పితే వారు సంతోషముగా యిస్తారు ఇది న్యాయమైన హెచ్చింపుఅని అంటున్నాను

SRI N VENKAIAH — ప్రభుత్వము యాభై ఏండ్ల యివతల ప్రజల మీద అన్ని విధాలుగా వన్నులువేసి వసూలుచేసింది అంతా కూడా లెక్క వేసుకుంటే అదనపు పన్నులతో సహా కోట్లకొలది అవుతున్నది ఇవి అన్నీ కూడ ఆలోచించాలని అంటున్నాను

THE HON Dr B GOPALA REDDI — కాని ఈనాడు రైతు ప్రత్యక్షంగా కట్టుతున్నది భూమిమీద పన్ను మాత్రమే కొంత Sales tax Income tax, Motor vehicle tax ఇవి పరోక్షంగా కట్టుతున్నాడు ఈ భూమి పన్నులో ఏ విధంగానూ మార్పు రాలేదు దశాబ్దాలుగా సంవత్సరములు కొలది జరిగిపోయినా మార్పురాలేదు దానిని యిప్పుడు standardise చేయాలని ప్రభుత్వము నిశ్చయించుకున్నది ఇది standardise చేయడము కాదు, surcharge చేస్తూ enhance చేయడమేనని మన గోపాలకృష్ణయ్యగారు అన్నారు మేము దీనిని standardise చేయడమని ఎందుకు అంటున్నామని అంటే, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా జిల్లాలో ఒకప్పుడు enhancement జరిగింది 1930 లో అప్పుడు resettlement అనే పేరుతో ఒక పెద్ద తతంగము జరిగింది Resettlement జరిగి వాళ్ళమీద 250% commutation rate క్రింద surch rge విధించారు నెల్లూరు, గుంటూరు జిల్లాలలో 100% 150% యీ మధ్యలో విధించారు (B) class జిల్లాలలో 150% నుంచి 200% విధించారు తరువాత వారిమీద 250% అని ఒక commutation rate తీసుకుని గోదావరి జిల్లాలో అక్కడ ఉన్న uplands తాలూకాలలో కేవలము మాగాణీ తాలూకాల మీదనే కాదు అనుకోండి వారిమీద 250% విధించి, నెల్లూరు గుంటూరు జిల్లాలమీద 100 నుంచి 150% వరకు విధించి యింకొక జిల్లా మీద 150 నుంచి 200% విధించడముజరిగింది ఈ విధంగా విధించడము న్యాయమైనవిషయముకాదు ఇదిచాలా unfair గాను indiscrimate గాను విధించారని అనుకోవలసివస్తున్నది ఆ కారణముచేత, ఒక్కొక్క జిల్లాకు, జిల్లాకుమధ్య ఎంతోతేడాలు ఉన్నవి కనుక యివి అంతా ఒక flat rate మీద ఉండేట్లు చూడాలి కొన్ని జిల్లాలలో 250%

మీద విధించారు కొన్ని జిల్లాలలో 200 % మీద విధించారు కొన్ని జిల్లాలలో 150 % మీదనే విధించారు ఈనాటి commutation rate తీసుకుంటే నాలుగు వందలమీద ఉన్నది ఈనాడు Resettlement Party గనుక అన్ని జిల్లాలలోనూ పరిశీలించి చూచినట్లయితే resettlement తిరిగి చేసేటట్లయితే అన్ని చోట్లలో కూడ ఒకేమ దిరి రేటుగా నాలుగువందలమీద వేస్తే న్యాయముగా ఉంటుంది అంటే యిదివరకు ఉన్నదానికంటే double గా విధిస్తే మనకు double గా and revenue రావటానికి అవకాశము ఉంటుంది Taxation Enquiry Committee వారుకూడ మీరు 25 % వరకూ పెంచివ్వు చేయవచ్చును అన్నారు అంటు రూపాయికి నాలుగుఅణాలు పెంచమని సిఫార్సు చేశారు కాని ఆ విధంగా విధించేటట్లయితే మన వెంకయ్యగారు వెంకటేశ్వర్లుగారు దానికి ఆక్షేపణ చేస్తారని ఉద్దేశించి 2½% వరకే చాలునని నిశ్చయించడము జరిగింది Taxation Enquiry Committee వారు 25 % వరకూ పోవచ్చునని అన్నప్పటికీ కూడ 12½% వరకే పోయాము మా నెల్లూరు జిల్లాలో 1907 లోనో 1908 లోనో resettlement జరిగింది కాబట్టి అప్పటినుంచి యిప్పటివరకు శిస్తులో ఏలాంటి మార్పు లేదు గనుక దీనిమీద రెండు అణాలు పెంచి యివ్వండి అని అంటున్నాము శ్రీకాకుళము వగైరా జిల్లాలలో 1918 1919 లో resettlement జరిగింది దానిమీద ఒకఅణాయే యివ్వండి అంటున్నాము దానివల్ల తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాలతో ఒకే level కు తీసుకుని వద్దామని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము అంతేగాని అంత కంటే ఎక్కువగా కోరేది చేసేది యేమీలేదు ఇప్పుడు యీ 12½% ను విధించడము కూడ న్యాయముకాదనే అంటున్నారు దీనిని 400% వరకూ తీసుకుని దాని ప్రకారముగా resettlement చేయవలసిన అవసరముఉన్నది కాని యిప్పుడు దీనిని ప్రజాభిప్రాయమునకు పంపాలని మన వెంకటేశ్వర్లుగారు అంటున్నారు జిల్లాలలో యీనాడుఉన్న తేడాలు ఎట్లాఉన్నవో గమనించే యీ శిస్తులరేట్లుఅన్నీ ఒకే level కు శిసుకుని రావాలని అనుకుని 12½% కు పెంచుచేయాలని నిశ్చయించాము అంతకన్నపోనక్కరలేదని అనుకున్నాము తూర్పుగోదావరిజిల్లాలోనూ పశ్చిమగోదావరి జిల్లాలోనూ కృష్ణాజిల్లాలోనూవున్న level కు యితర జిల్లాలనుకూడ తీసుకొనిరావాలని, ఎక్కడాకూడా తేడాలు ఏమీలేకుండాచేయాలనే ఉద్దేశ్యమేకాని వేరు యేమీ కాదు పోయినసంవత్సరము మనము Graded Surcharge Bill ఒకటి ప్యాసుచేశాము అదిప్యాసుచేసేటప్పుడే ఈ తేడాలవిషయము నామనస్సులో లేకపోలేదు కాని ఈలాంటితేడాలు ఇప్పటికే ఉండడమువల్ల కొన్ని జిల్లాలలో 25% మీద కొన్నిజిల్లాలలో 200 ల మీద కొన్నిజిల్లాలలో 150 మీద

graded పన్ను కట్టుతున్నారు దానిమీద ఎప్పుడైతే ఈ graded surcharge విధించారో, యీ inequalities యింకా ఎక్కువే అయినవికాని, యివిలన్నీ ఒకే level కు ఎట్లావస్తవి? దానివల్ల inequalities ఇంకా ఎక్కువచేస్తున్నారన్నమాట ఇవిలన్నీ ఒకేస్థాయిలోకవస్తే అప్పుడు ఈ surcharge వేస్తే అప్పుడు అన్నిచోట్ల కూడ న్యాయముగా విధించామనిచెప్పవచ్చు ఆవిధంగాకాకుండా ప్రస్తుతముఉన్న పరిస్థితులనుచూస్తే ఎక్కువగా యిస్తున్నవారే యింకా ఎక్కువ యివ్వడము తక్కువగా యిస్తున్నవారికి యింకా కొద్దిగా ఎక్కువచేయడము ఇట్లాఉండడము న్యాయముగా లేదు అందువల్లనే graded surcharge వేయాలని ఆలోచించడము జరిగింది కాబట్టి యిదికూడ ఒకనైతికవిధానమే లేకపోతే కొన్నిజిల్లాలకు న్యాయము కొన్నిజిల్లాలకు అన్యాయము చేసినవారమవుతాము ఇతరజిల్లాలలోని వారందరుకూడ సమానమైనత్యాగాలు చేయటానికి పూనుకోవాలి గాని వారిది మాత్రము ముందుకునెట్టి మీకు 30 సంవత్సరాలక్రింద resettlement జరిగింది కాబట్టి మీరు మూడు అణాలు ఎక్కువచేసుకొండి నాలుగు అణాలు water rate పెంచుకొండి అని ఈమూడుజిల్లాలవారిని భరించమనిచెప్పి మేముమాత్రము వెనుక ఉంటామనిచెప్పడము న్యాయముకాదు కాబట్టి అన్నిజిల్లాలవారుకూడ ముందుకు వచ్చి మాకు శక్తిఉన్నంతవరకు మేము ప్రభుత్వానికి ఇస్తాము అనేమాదిరిగా చెప్పి నట్లయితే అదిన్యాయముగాఉంటుంది అంతేకాని కేవలము గుంటూరులో tobacco మీదనో, లేక మాగాణిమీదనో వేసుకోండి మామీద వేయవద్దండి అనిచెప్పడము న్యాయముకాదు ఆవిధంగా అన్నిజిల్లాలవారుకూడ త్యాగంచేయవలసిన అవసరము ఉన్నది అందువల్ల అందరినీ సమానమైనస్థాయిలోకి తీసుకొనిరావాలనే ఉద్దేశముతో అంచనావేసి చూస్తే యీపదకొండుజిల్లాలమీద పదకొండులక్షలు వస్తుందని బిల్లు పెట్టాము పదకొండు జిల్లాలమీద పదకొండులక్షలు రావడం ఒకపెద్దవిషయంలో చేరికకాదు, అని అనుకోవచ్చు అట్లాగే water rates మీద surcharge వేశాము ఇప్పుడు పదకొండులక్షలు వస్తుందని అంచనా వేశామేగాని తీరాచూస్తే అది మాగాణి తాలూకాలమీదనే పడుతుంది ఇది ఎక్కువైతే పన్నెండుఅణాలు, ఒకరూపాయ ఉన్నదో, అక్కడ రూపాయకు రెండుఅణాలు, కాకపోతే ఒక్క అణాపడుతుంది శ్రీకాకుళం వగైరాజిల్లాలలో అయితేమాత్రము రూపాయికి ఒకఅణా యిచ్చేటట్లుగాఉంది దీనికి యింతపెద్ద ఆక్షేపణచేస్తూ రైతులకు కావలసిన సౌకర్యాలు మీరు ఏమీచేయలేదు సైగా వారికికావలసిన tractors మొదలైనవి లేవు అని మన ప్రగడకోటయ్యగారు అన్నారు నిజమే దానికి అయినా ఒకశక్తి కావలసి ఉంటుందిగదా! ఇవిలన్నీ చేయటానికి, ఎరువులు యివ్వటానికి కాకపోతే Research Station పెట్టటానికి వీటి అన్నింటికీగూడ ద్రవ్యము

అవసరమున్నది అయితే ఏదీలేకుండా యీద్రవ్యము ఎక్కడనుంచి వస్తుంది ఏదో ఇంద్రజాల మహేంద్రజాలమువల్ల ఉత్సాహమువల్ల యీ ద్రవ్యమును సంపాదించగలమా లేదు కాబట్టి యివిఅన్నీ కావాలంటే ప్రభుత్వానికి ద్రవ్యము ఉంటేనే యివిఅన్నీ చేయించగలుగుతారు అని ప్రజలకు నచ్చజెప్పి ద్రవ్యము సంపాదించి దానివల్ల యివిఅన్నీ వారికి సప్లయిచేస్తే వారు సంతృప్తిపడుతారు కాని ద్రవ్యముమాత్రము లేకుండా ప్రభుత్వము ఏమీ చేయలేదు కాబట్టి రూపాయి అణాపైసలతో మనము వసూలుచేసి రైతులకు కావలసిన సౌకర్యాలు ఏర్పరచాలి ఇవన్నీ చేయకపోతే మీరు అసంతృప్తపడుతారు ద్రవ్యము వారివద్దనుంచి వసూలుచేయలేక నిస్సహాయత ప్రకటిస్తే అది ఏమాత్రము సమంజసముగా ఉండదు అన్నిజిల్లాలలోను ఒకేరకమైన అందరికి సమానమైన సౌకర్యాలు కలుగజేయటానికి అందరూ సమానమైన భారము వహించేటట్లు చేయాలి అందువల్ల యీబిల్లును తెచ్చాము ఇంకను మన వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లుగా యీ భూమిశిస్తు విధానమువంతా standardise చేసినతరువాత అందరికీ సమానశిస్తు చేసినతరువాత యింకను Commercial crops మీద special tax వేయండి లేకపోతే Graded Surcharge అవసరమైతే వేయండి వాటి అన్నింటికి తారతమ్యాలు లేకుండా చేసుకోడానికి వీలుగా ఉంటుందిఅని చెప్పడము న్యాయమే పోయిన సంవత్సరము graded surcharge విధించాము ఈ సంవత్సరము వేయలేదు ఈసంగతి మీకుతెలుసును జరిగిపోయిన ఫసలీలో మనము వసూలు చేయవలసిన అవసరము ఉండింది కాని యీ సంవత్సరము మన Village Officers కు యిబ్బందులెక్కల్లు వారికి కొన్ని firkas చేర్చి ఒక Unit గా ఏర్పాటు చేశాము అందువల్ల వారు లెక్కలు తయారుచేసి tally చేసుకోటానికి అవసరము జరుగుతున్నది అట్లాగే 'full assessment on inams కూడా వసూలు చేయవలసి ఉన్నది ఇవి రెండూకూడా యీ ఫసలీలో యీ పద్ధతిలో వసూలు చేయబోతున్నారు ఆలస్యము కావటానికి కారణము వాళ్లు లెక్కలు తయారుచేసుకోలేకపోబట్టే వారు యిప్పుడిప్పుడు లెక్కలు తయారు చేసుకుంటున్నారు ఈవిషయన్నుల విషయము గెజెట్‌లో ప్రకటించి ఆక్షేపణలు call for చేసి వాటికి కావలసిన వివరాలన్నీ సేకరించి దానితోబాటు మాగాణీ భూములమీద శిస్తు enhancement Water rate మీద 25% వరకు వేయడము జరిగింది అట్లాగే యీ standardisation మూలంగానో జిల్లాలలో కొంతవరకు పన్ను హెచ్చుచేయడం జరుగుతున్నది ఈ మాదిరిగా కొద్దికొద్ది మొత్తాలనే మనము సంపాదించుకోవాలి కొద్దికొద్దిపాటివి అంటే రెండులక్షలు వచ్చేవికూడ పదిబిల్లులు ఉన్నవని వెంకటేశ్వర్లుగారు చదివారు ఇందులో grazing

fees ను గురించి చదివారు తరువాత Diesel oil మీద వేసినదికూడాఉన్నది కాక పోతే Court fees Act ఉన్నది ఇలాంటివి చదివారు కాని వీటన్నింటిమీద ఎంతోడబ్బు వస్తుందని అన్నారు వీటి విషయములో అంచనావేస్తేమాత్రము ఎంతోడబ్బువస్తుందని అనుకున్నామేగాని తీరా వసూలు అయ్యేటప్పటికి అంచనా వేసినంత రానేరాదు ఊరకనే అంచనాలువేసి బిల్లులుతెవడమేకాని అక్కడ వసూలుచేసేటప్పటికీ లక్ష్మీప్రసన్నము కన్పించదు అంచనావేసినదంతా వస్తే సంతోషిస్తాము ఇప్పుడు ఒక ఉదహరణ చెబుతాను Tobacco Bill మీద అరవై లక్షలు వస్తుందని Board of Revenue వాళ్ళుకూడా అనుకున్నారు అందుకు సంతోషించాముకూడా కాని తీరా వసూలుఅయి లెక్కలు కట్టేసరికి 26 లక్షలే వచ్చింది కాబట్టి అంచనాలువేసినప్పటికినీ, ఆ ప్రకారముగా రానేరాదు తరువాత నాటుపుగాకుమీద పన్ను వేశాము దానిమీదకూడా ఎంతోవస్తుందని అనుకున్నాము కాని వసూలు అయ్యేటప్పటికి అనుకున్నంతరాలేదు ఈ అంచనాలన్నీ సరియైనవికావు అని అవును అని అనుకోటానికి మనకు Statistical Department లేదు అందువల్ల correct గా అంచనాలు మనకు దొరకడములేదు ఏదో లెక్కలు అంచనాలు కాగితములమీద కనబడడముతప్ప actual గా figures చూస్తే అన్నీ తప్పులేఅవుతున్నవి మనకు బడ్జెటులో లోటువున్నదని తెలుసుకున్నా గూడా మనము యీ అంచనాలు కట్టేటప్పుడు పొరబాట్లు లోట్లు ఉంటాయని అనుకున్నాము ఎన్నిలోట్లు ఉన్నప్పటికినీ, 1956-57 బడ్జెటుచూస్తే మూడో నాలుగో కోట్లు లోటు కనబడింది అలాగునఉంటే రేపు రాబోయే 1957-58 బడ్జటులో ఎంతలోటు రాబోతుందో చూడాలి మనకు యీ విధముగా deficit ఎన్నాళ్లు ఉండగలదు ఈ deficit తీర్చటానికి మనకు కేంద్రములోగాని ఎక్కడైనా మనకు డబ్బుయిచ్చేవారెవరైనా ఉన్నారా? ఇది ఎప్పటికైనా తీర్చేవారెవరు? మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత మనకు 11 కోట్ల రూపాయలు deficit వచ్చింది ఇక రాబోయే సంవత్సరము యింకా deficit వస్తుందేమో

మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాతనుంచి మార్చి ఆఖరుకు 11 కోట్ల రూపాయల డెఫిసిట్ మళ్ళీ ఈసంవత్సరం 8, 4 కోట్ల లోటు నస్తే మళ్ళీ వచ్చే సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో ఇంకాఎక్కువగా ఏ Reserve Bank, ఏ Finance Minster, ఎవరు మనకు ఇచ్చేవారు ఉన్నారు? ఇదంతా దీర్ఘముగా సమీక్ష చేసుకొనవలసిన అవసరంఉన్నది ఈ Standardiastion ఏమంత భారముకాదు వెంకయ్యగారు చెప్పినట్లు అర్థంకాని వైపరీత్యం దీనిలో ఏమీలేదు శరపరంపరలుగా గా పన్నులు వేస్తున్నప్పటికికూడా శరాలకు పడే వస్తువులు అక్కడ ఏమీలేవు రైతులు కృంగిపోతారనటం సబబుకాదు వారు ఎన్నో చిన్న, పెద్ద పనులు

కోరుతున్నారు వాటిని సాధించటానికి పన్నులు పెసుకోవలస ఉన్నది ఇంకా పన్ను లు వేసుకోవలసఉంది అది అవ్రయముగా యుండవచ్చును Deficit లేకుండా చూసుకొన్న తరువాత ఏ ఆట ఆడినా ఫరవాలేదు ఆంధ్రరాష్ట్రానికి ఒక సంవత్సరానికి 4 5 కోట్లు deficit వస్తూవుంచే ఏమిచేసుకోగలము ? ఇది వరకు ఎటువంటి హృదయపూర్వక ఆమోదము ఇచ్చినారో ఈఓట్లుకుకూడా దయ చేసి ఆమోదము ఇవ్వవలెనని ఆంధ్రరాష్ట్రానికి ఇది కడపటి శిస్తువిధింపు బిల్లు కాబట్టి ఎలాంటి సంకోచము లేకుండా వారు ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను

SRI S VEMAYYA — తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కువ చెల్లిస్తున్నారు మనము వారితో సమానంగా చెల్లించడం ధర్మంకాదా ! అని అడుగుచున్నారు వారికున్న First class నాటువనర్లు మనకులేవు వారితోపోల్చి మీరు కూడా హెచ్చుపన్ను కట్టండి అని అనటం న్యాయంకాదు దానిని దృష్టలో పెట్టుకొని పన్నులు ఎక్కువ చెల్లించాలని అడుగవలెను

THE HON Dr B GOPALA REDDI — గోదావరి కృష్ణానదులు వారికి దైవదత్తములు దేముడు వారిమీద కృపజూపినాడు ఆనకట్టల పని జరిగింది Water rate వారు ఎక్కువగా ఇస్తున్నారు మెట్టతాలూకాలవారు water rate ఇవ్వడములేదు వర్షం గవర్నమెంటుదే నీరు కాలువలో వున్నా ఆకాశంమీద నుంచి వచ్చినా గవర్నమెంటుదే అది వేరే విషయము Basic Land Revenue ఈనాడు అందరూ సమానంగా కట్టవలెను గోదావరి కృష్ణ ప్రక్కన ఉన్నా రాయదుర్గ తాలూకాకు ప్రక్కన ఉన్నా basic land revenue సమానంగా కట్టవలెను నీటి వనర్లు ఉంచే దానికోసం వారు ఎక్కువగా పన్ను ఇస్తున్నారు కాబట్టి దీనిని ఉదాత్తంగా ఆమోదిస్తారని నేను భావించుచున్నాను ఈ book ను publish చేసి ఎంవత్సరం అయింది నేను Budget Speech లో చెప్పినాను ఈ pamphet పత్రికలకు ఇచ్చినారు కాబట్టి దానికి public opinion పూర్తిగా ఉన్నది వేరే ఇప్పుడు పంపవలసిన అవసరంలేదు

SRI PILLALAMARRI VENKATESWARLU — ఈ House ను వెంకటరావుగారినుండి రక్షించవలసిన అవసరం ఉన్నది

Mr SPEAKER —You will always have protection from me

SRI G YELLAMANDA REDDI — అధ్యక్షా ముఖ్యమంత్రిగారు 50సంవత్సరాలనాడు settlementజరిగిందని అన్నారు అది కొవ్వూరు తాలూకాకు apply కావచ్చును నెల్లూరు జిల్లాలో కొ భాగము వెంకటగిరి ఎస్టేటు ప్రాంతము

Sri G Yellamanda Reddi] [16th October 1956

200 సంవత్సరాలనుంచి ఎకరాకు 15/- 50/- 70/- రూపాయలు శిస్తు కడుతున్నారు 1948 లో Rent Reduction Act వచ్చేవరకు కట్టినాయి తరువాత ఎకరానికి ఉజ్జాయింపుగా రు 3/- రు 4/- వేసినారు Taken over estates లో settlement జరుగుతూఉంది రైత్వారీ రేటు వేస్తున్నారు ఇది ఎలాగూ వాయిదా వేయరు కాబట్టి taken over estates లో settlement rates మీద apply కావలెనుఅని అంటున్నాను ఇప్పుడు settlement జరుగుతూఉన్నది Rent Reduction ప్రకారము ఏర్పాటుచేసిన రెటుమీద ఇది apply అగుచున్నది అట్లా కాకుండా settlement జరిగిన ప్రాంతాలవారు enhancement 0-2 0 జరుగవలెను అని నా అభిప్రాయము

Sir, I move the following amendment

The consideration of the Bill may be postponed for one year ''

The amendment was duly seconded

Mr SPEAKER —The question is

'The consideration of the Bill may be postponed for one year"

The amendment was lost

SRI VAVILALA GOPALAKRISHNAYYA —Sir I move the following amendment —

' That the Bill be referred for eliciting opinion thereon '

The amendment was duly seconded

Mr SPEAKER — The question is

"That the Bill be referred for eliciting opinion thereon '

The amendment was lost

Mr SPEAKER — The question is —

" That the Andhra Land Revenue (Standardisation) Bill 1956 be taken into consideration at once "

The motion was carried

Clause 3 was put and carried

CLAUSE 4

SRI M NAGI REDDI —Sir, I move the following amendment

In sub-clause (a) of clause 4, delete the words "two annas in the rupee of such assessment in the case of dry lands, and"

The amendment was duly seconded

16th October 1956]

Mr SPEAKER —The question is

In sub clause (a) of clause 4, delete the words two annas in the rupee of such assessment in the case of dry lands and

In the taken over estates there are some cases where recently flat rate was levied over wet lands

THE HON SRI K VENKATA RAO —In the case of taken over estates only average rate of nearby villages has been applied That is wrong We wanted them to adopt a rate which is the lowest average rate in the ryotwari villages nearby In the matter of settlement, these things get adjusted because after all the Rent Reduction Act is only applied as a temporary measure

Mr SPEAKER —Then we will have to see whether the resettlement notification is in force in the village or not

THE HON SRI K VENKATA RAO —It is only future notification Sir, that we will have to look to if at all we want to change

Mr SPEAKER —I am again putting the amendment of Sri M Nagi Reddi to the vote of the House

The question is

In sub clause (a) of clause 4, delete the words two annas in the rupee of such assessment in the case of dry lands and '

The motion was declared lost

(When pressed for division, a poll was taken by counting the heads 14 voted for the amendment and 49 against the amendment, 2 remaining neutral)

The amendment was lost

Mr SPEAKER —There are two similar amendments in the names of Sri Vavilala Gopalakrishnayya and Sri M Nagi Reddi to substitute half anna for two annas

THE HON Dr B GOPALA REDDI — ఇపుడు రామాయణ మంతావిని మళ్లీ ఏదో అన్నట్టు వుంది గోదావరి జిల్లాల level కు తీసుకొని రావాలని చెప్పినపుడు కొన్ని జిల్లాలమీద రెండు అణాలు మరికొన్ని జిల్లాలమీద ఒక అణా వేసినపుడే సమానత్వము వస్తుంది లేకపోతే ఆ వ్యత్యాసము వుండనే వుంటుంది If the amendment is accepted the whole principle of the Bill is gone

[16th October 1956

SRI M NAGI REDDI — అధ్యక్షా ఆ resettlement లోనే కొన్ని తప్పులు వున్నాయి ఇపుడు ఒక వూరికి వచ్చినపుడు అసలు ఏమీ పండనిదానిమీద రు 2-8-0 తరము వేశారు గుండెవాటిమీద రు 1—2—0 తరము వేసిన భూములున్నాయి అసలు 1910 settlement లోనే తేడా వున్నదని resettlement చేశారు మళ్లీ 1920 తర్వాత ఒకటిచేశారు అపుడు వచ్చినటువంటి personnel వేరు వాండ్లకున్న ఉద్దేశము వేరు అపుడు వున్నటువంటి భౌతిక సాంఘిక పరిస్థితులు వేరు ప్రభుత్వం వేరు ఇపుడు ఎనం పరిస్థితులనుబట్టి సమానత్వము అంటున్నారు ఇపుడు మొత్తముమీద కనబడుచున్నది చూడండి మెట్టతాలూకాలవాండ్లు సమానత్వము అంటున్నారా ? పల్లపుతాలూకావాండ్లు భాగున్నారా ? కనబడే facts ను బట్టి చూడండి మొత్తము ఉన్నది మెట్టతాలూకాలకు సంబంధించినటువంటిది అందుకని 0—2—0 ను రు 0—0—6 చేస్తే ఏదో ప్రభుత్వము డబ్బు కావాలని అంటుంది కనుక మేముకూడా సంతోషంగా అంగీకరిస్తాము దానికి ప్రభుత్వంకూడా సంతోషంగా అంగీకరించాలని చెప్పుతున్నాను

Sir, I move the following amendment "In sub clause (a) of clause 4, for the words 'two annas' substitute the words 'half anna'

The amendment was seconded by Sri Vavilala Gopalakrishnayya

Mr SPEAKER —The question is

'In sub-clause (a) of clause 4, for the words "two annas" substitute the words 'half anna' '

The motion was lost

SRI M NAGI REDDI —Sir, I move the following amendment

'In sub clause (a) of clause 4, for the words "two annas" substitute the words 'one anna'

The amendment was duly seconded

Mr SPEAKER —The question is

'In sub clause (a) of clause 4, for the words 'two annas", substitute the words "one annna

The amendment was lost

SRI M NAGI REDDI,—Sir, I move the following amendment

"In sub clause (a) of clause 4, for the words 'two annas' substitute the words "one and half annas"

The amendment was duly seconded.

16th October 1956]

Mr SPEAKER —The question is

In sub clause (a) of clause 4 for the words two annas ' substitute the words one and half annas

The motion was lost

Sub clause (b)

SRI M NAGI REDDI —Sir, I move the following amendment

In sub clause (b) of clause 4, delete the words 'one anna in the rupee of such assessment in the case of dry lands, and'

The amendment was duly seconded

Mr SPEAKER,—The question is

In sub clause (b) of clause 4, delete the words one anna in the rupee of such assessment in the case of dry land, and

The amendment was lost

SRI M NAGI REDDI —Sir I move the following amendment

In sub clause (b) of clause 4 for the words one anna substitute the words three pies '

The amendment was duly seconded

Mr SPEAKER —The question is

In sub clause (b) of clause 4 for the words one anna substitute the words three pies

The amendment was lost

SRI S VEMAYYA —Sir, I move the following amendment

In sub clause (b) of clause 4 for the words one anna' substitute the words half anna '

The amendment was duly seconded

Mr SPEAKER —The question is

In sub clause (b) of clause 4 for the words one anna substitute the words half anna

The amendment was lost

Sub clauses (a) (b) & (c) of clause 4 were put and carried

SRI S VEMAYYA —Sir, I move the following proviso to be added at the end of sub clause (c) of clause 4

'Provided that the sub-sections (a) & (b) of this section, shall not apply in cases where the assessment is Rs 10 and above per acres including water rate other then cesses "

The amendment was duly seconded

[16th October 1956

Mr SPEAKER —The question is that the following proviso be added at the end of sub clause (c) of Clause 4

Provided that the sub sections (a) &(b) of this Section, shall not apply in cases where the assessment is Rs 10 and above per acre including water rate other than cesses '

The motion was lost

Clause 4 was put and carried

Clauses 5, 6 and 7 were put and carried

Clause 8

SRI M NAGI REDDI — Sir, I move the following amendment

In line 2 of clause 8, after the words ' Andhra Gazette' , insert the words and District Gazettes"

జిల్లా గెజిటులలో publish చేయాలని యిదివరకే అంగీకరించారు అది మంత్రిగారు అంగీకరిస్తారు

Mr SPEAKER — Amendment moved

In line 2 of clause 8, after the words 'Andhra Gazette" insert the words and District Gazettes'

THE HON Dr B GOPALA REDDI —మొన్న గోపాల కృష్ణయ్య గారు జిల్లా గెజిటులే publish కావడంలేదని complaint చేశారు కాబట్టి యిప్పుడు పన్ను వేయాలంటే జిల్లా గెజిటు లేదు కాబట్టి పన్ను వేయకుండాపోతే కష్టంగా వుంటుంది అన్ని జిల్లాలకు సంబంధించినవి ఆంధ్ర గెజిటులోనే ఉండడం ఉచితంగా వుంటుంది

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అదినిజమే ఆజిల్లాకు సంబంధించిన extract ఆజిల్లా గెజిటులో వేయడానికి అభ్యంతరం ఉండనవసరం లేదు అట్లాంటి notifications కు extracts వేస్తూంటారు

THE HON SRI K VENKATA RAO — ఆంధ్ర గెజిటు regular గా publish అవుతుంది 10 వ తారీఖునవేస్తే అప్పటినుంచే అమలులోకివస్తుంది జిల్లాగెజిటులు సరిగారావడంలేదని చెబుతున్నారు అవన్నీ publish అయేవరకూ అమలులోకిరాదు కనుక ఒప్పుకోడానికి వీలులేదు

MR SPEAKER — The question is

"In line 2 of clause 8, after the words "Andhra Gazette", insert the words 'and District Gazettes "

The amendment was lost

Clause 8 was put and carried

16th October 1956]

SRI M NAGI REDDI — Sir, I move the following amendment

Add the following explanation at the end of clause 4—

Explanation — For the purposes of this Section, the following tracts do not include—

(i) The Palnad and Vinukonda taluks and Bellamkonda and Achampeta firaks of Sattenapalli taluk of Guntur District

(ii) The Kanigiri Udayagiri Darsi and Podili taluks of Nellore District

Guntur District డెల్టాప్రాంతం కాదని తేలిపోయింది Guntur District లో యీ ప్రాంతాలు Nellore District లో యీ ప్రాంతాలు అని వున్నది కర్నూలులో కొన్ని ప్రాంతాలుండవచ్చునేమో నాకు తెలియదు ఆ ప్రాంతాల సభ్యులు సవరణ యిచ్చి వుండవలసింది నాకు తెలిసిన ప్రాంతాలువ్యాఖ్యానము ముఖ్యంగా పల్నాడు వినుకొండ సత్తెనపల్లితాలూకాలో తెల్లంకొండ అచ్చంపేట ఫిర్కాలు నెల్లూరు జిల్లాలో కనిగిరి ఉదయగిరి దర్శి పొదిలి యివి చాలా వెనుక బడిన ప్రాంతాలు అక్కడ 50 ఎకరాయున్న రైతులు కూడా కనీసమైన జీవితానికి సరిపోయి వుండనేవుండదు ముఖ్యంగా మొత్తంమీద తగ్గిస్తారనేదానికి ప్రభుత్వం అంగీకరించలేదు మెట్ట ప్రాంతాలలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు ఒంగోలు తాలూకా నల్ల రేగడి అని కొంచెం కవిత్వం చెప్పారు అవి ఎంత సారవంతమైనవో రైలులోనూ బస్సులలోనూ పోతూంటే తెలుస్తుంది ఆర్థికంగా వెనుకబడిన యీ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని కనీసం ముఖ్య మంత్రిగారి సొంత జిల్లా అని అభిమానించి ప్రభుత్వ పక్షంలోనున్న కాంగ్రెసు సభ్యులు గ్రహించి ప్రభుత్వం యీ సవరణను అంగీకరిస్తారని Voting కు రాకుండా చేస్తారని ఒకవేళ Voting కు వస్తే గెల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

SRI B SANKARAIAH — అధ్యక్షా నెల్లూరు జిల్లాలో దర్శి పొదిలి కనిగిరి ప్రాంతాలలో అక్కడున్నటువంటి ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తే voter లలో ఆడవాళ్లు జాస్తిగా ఉన్నారు మగవాళ్లు అక్కడ జీవనోపాధి లేక కూలిపని చేసుకుని బ్రతకడానికి పోయారు

THE HON Dr B GOPALA REDDI — పగడాల వ్యాపారం చేస్తున్నారు

SRI B SANKARAIAH — Census లెక్కలు తీసుకుంటే దేశం మొత్తం జనాభా పెరిగిందని కనిపించినప్పటికీ యిక్కడి జనాభా తగ్గిపోతున్నట్టు

Sri B Sankaraiah] [16th October 1956

తెలుస్తున్నది అందుచేత యీ ప్రాంతాలను మినహాయిస్తే ప్రభుత్వానికివచ్చే నష్టం యెక్కువగా వుండదు అలాచేస్తే ఒకవిధంగా equal గా వుంటుంది ఆదాయాన్ని బట్టి వేయాలనే ప్రభుత్వపు సూచనను తరువాత ఆమోదించవచ్చును Taken over estates లో flat rate గా రూపాయికి 0-2-0 వయఱం న్యాయంకాదు కనిగిరి దర్శి పొదిలి తాలూకాలకు అదనంగా పడేటటువంటి అవకాశం వున్నది కనుక యిటువంటివి మినహాయించడానికి ఆలోచించాలని కోరుతున్నాను నేను శ్రీ నాగిరెడ్డిగారు ప్రతిపాదించిన సవరణను ఎలవరిస్తున్నాను

THE HON Dr B GOPALA REDDI —అధ్యక్షా ఏవిధంగా చెప్పినప్పటికీ ఈ తాలూకాలో మనదగ్గర లెక్కలులేవు ఏగ్రామాలనుంచి పైటకుపోయి వ్యాపారం చేసుకుంటున్నారో తెలియచేసే లెక్కలుకూడా మనదగ్గరలేవు కొన్ని తాలూకాలను మాత్రమే మినహాయిస్తే discrimination అవుతుందేమో అనే భయంఉన్నది తుని తాలూకా, వెంకటాపురం తాలూకా మినహాయించాలంటేకూడా అన్ని మెట్ట తాలూకాలను మినహాయించేవిషయం కుదరదనిచెప్పాను ఇది యావత్తురాష్ట్రానికి సంబంధించిన బిల్లుగా ఉండాలనే నా మనవి

SRI PILLALAMARRI VENKATESWARLU — మినహాయిస్తే illegal అవుతుందనేభయం మంత్రిగారికి ఉన్నట్లున్నది అందుచేత దీనిని Advocate general కు పంపి examine చేయించేవరకు వాయిదా వేస్తారా ?

Mr SPEAKER — The question is

"Add the following explanation at the end of clause 4—

Explanation For the purposes of this Section, the following tracts do not include—

(i) The Palnand and Vinukonda taluks and Bellamkonda and Atchampeta firkas of Sattenapalli taluk of Guntur District,

(ii) The Kanigiri, Udayagri, Darsi and Podili taluks of Nellore District '

The amendment was lost

Clause 2 was put and carried.

Clause 1 was put and carried

The preamble was put and carried

THE HON Dr B GOPALA REDDI — I move Sir, that the Andhra Land Revenue Assessments (Standardization) Bill, 1956 be passed into law

16th October 1956]

Mr SPEAKER — The motion before the House is

'That the Andhra Land Revenue Assessment (Standardization) Bill, 1956 be passed into law

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా standardization కోసం ఈ బిల్లు తీసుకువచ్చినపుడు ఇందులో ప్రధానభాగం పంచాయితీలకు జిల్లాబోర్డులకు ఇవ్వాలని Taxation Enquiry Committee చెప్పినది

Mr SPEAKER — Not by way of provision here

The Government may in its discretion give such grants You must get the sanction of the Governor Ask the Government to make liberal grants to the Panchayats

SRI VAVILALA GOPALAKRISHNAYYA — గవర్నమెంటు పంచేటపుడు ఎంత portion ఉండాలనేది executive order ద్వారా చేయవచ్చును Legislation అక్కరలేదు పంచాయితీలకు జిల్లాబోర్డులకు డబ్బు లేదుకాబట్టి వాటికి ఈడబ్బు ఇవ్వాలని Taxation Enquiry Committee చెప్పింది వారి సూచనప్రకారమే ఈ బిల్లు తీసుకువచ్చారు Pass చేస్తున్నాను ఏ అభిప్రాయంతో ఈ tax వేయాలని కమిటీ చెప్పినదో ఆ అభిప్రాయాన్ని మన్నించి పంచాయితీలకు జిల్లాబోర్డులకు ఇందులో ప్రధానభాగం ఇవ్వాలని కోరుతున్నాను

SRI M NAGI REDDI — అధ్యక్షా ఈ బిల్లు pass అయినది అనుకోండి Surcharge Bill మాదిరి ఒకసంవత్సరం తాత్కాలికంగా పెడితే మరల resettlement చేసిన తరువాత కాని ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాత కాని తిరిగి standardise చేస్తారనుకునే అవకాశం ఉండేది ఇప్పుడు అదికూడా లేదు ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి ఆలోచించేటప్పుడు ఒకపద్ధతిలో రావడానికి ప్రభుత్వం చూడవలసియున్నది పంచాయితీలకు 12½% land revenue ఇవ్వడంలేదు అది ఇప్పుడు తీసివేశారనుకోండి గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా ఇది అధికంగా వస్తోంది కాబట్టి పంచాయితీలకు ఆర్థికస్తోమతు కలిగించడానికి ఇప్పుడైనా ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను Resettlement జరిపించి సక్రమమైన పద్ధతిలో land assessment జరిగేట్లా ప్రయత్నించాలని కోరుతున్నాను

SRI S VEMAYYA — అధ్యక్షా ముఖ్యమంత్రిగారు పన్నులు వేసేటపుడు పెద్ద తేడాలులేవని చెబుతూంటారు Prices పెరిగాయి ఈపన్ను భారం కాదు రైతులు బాగానే ఇస్తారు అని చెబుతారు Prices పెరిగాయి కాబట్టి fair prices shops పెట్టండి అని అడిగితే ధరలు అంతగా పెరగలేదు, కొద్ది తేడా

మాత్రమే ఉన్నది అంటారు ఎక్కడ ఇట్లా అవసరమయితే ఆరకంగా చెబుతున్నారు పన్నులు వేసేటపుడు ఒక మాట fair prices shops పెట్టాలంటే ఒకమాట Prices పెరిగాయి పన్నులు బాగానే ఇస్తారని పన్నులు వేస్తున్నపుడు ప్రజలు demand చేస్తున్న చవకడిపోలు పెట్టకపోవడం విచారం కలిగిస్తున్నది ఇది నిజంగా stadardisation కాదు compare చేసి చూస్తే ఎన్నో తేడాలు కనిపిస్తాయి Taken over estates గురించి amendments లో చర్చించాము ముళువ రేటు మాగాణి రేటు మాగిలి మెట్ట బావి క్రింద అని రకరకాలు ఉన్నాయి ఇక్కడ rent reduction వర్తింప చేశారు ప్రక్కన ఎక్కడా గ్రామం ఉండదు రైత్వారీ రేట్లతో పోలిస్తే ఏమాత్రం ఆధారం ఉండదు చివరకు ఏ objections లేవని నిర్ణయించడం ప్రత్యక్షంగా చూశాము 1948 నుంచి తీసుకు వచ్చిన వాటిమీద apply చేయడం బాగా లేదు పొదిలి దర్శి తాలూకాల్లో ఆడవాళ్ళు ఎక్కువగా ఉన్నారని శంకరయ్యగారు చెప్పారు

Mr SPEAKER —By this Bill we cannot reduce the birth rate

SRI S VEMAYYA — వారు జమీందారీల క్రింద వుండడంవల్ల పన్నులు కట్టుకోలేక బర్మా, రంగూన్ మైసూరులకు వెళ్లిపోయినారు నెల్లూరు జిల్లాలోని కందుకూరు పొదిలి కనిగిరి తాలూకాలనుంచి చాలమంది మైసూరు వెళ్లినట్లుగా తెలిసినది మైసూరులోని Kolar Gold Fields లో 2 వేలకు పైగా వున్నారు వారందరూ ఈ ప్రాంతాలనుంచే వెళ్లినట్లు తెలుస్తోంది "పన్నులు కట్టుకోలేక మేము వచ్చేశాము" అని వారు చెబుతున్నారు పన్నుల భారం కొంతవరకు తగ్గుతోందని ఆశించే ఈసమయంలో మళ్లీ అదనంగా పన్నులు వేస్తామనడం న్యాయంకాదు దీనిని taken over estate lands కు అనువర్తింపకుండా చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఒకవేళ ఆ rules లో ఈవిధంగా వున్నట్లయితే దానిని apply చేయకూడదని ఒక executive order అయినా పంపించాలని కోరుతున్నాను

THE HON Dr B GOPALA REDDI — ఈ బిల్లువల్ల వచ్చే ఆదాయంలోనుంచి పంచాయతీ బోర్డులకూ, జిల్లాబోర్డులకూ ఇవ్వాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు ఇప్పుడు deficit 4 కోట్లు ఉన్నది - ఇది బాగా లేదు - 5, 6 కోట్ల deficit వుంటే బాగుంటుందని వారి ఉద్దేశ్యం అనుకొంటాను ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని చూస్తూ 12½% లేక 25% పంచాయతీ బోర్డులకూ, జిల్లా బోర్డులకూ యివ్వాలంటున్నారు అట్లాచేస్తే deficit ఎక్కువ అవుతుంది దానివల్ల

ఏమీలాభం లేదు ఇది ఆలోచించవలసిన విషయమే కాని ఇది సమయంకాదని విన్నవిస్తున్నాను Commutation rate 400% మీద వేయవలసి వున్నప్పటికీ 250% మీదనే వేస్తున్నాము 400% ఉన్నది 250% కు తగ్గినది తరువాత దానిని గురించి ఆలోచించుకోవచ్చును ధరలు తగ్గినా పెంచినా దానికి సంబంధంలేదు 400% వున్నది 250% కంటేకూడ తగ్గుతుంది తగ్గినప్పుడు కొంతవరకు land remission ఇవ్వవలసివస్తుందేమో అది వేరు విషయం కాని ప్రస్తుత పరిస్థితులను బట్టి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనూ తృతీయ పంచవర్ష ప్రణాళికలోనూ కూడ అటువంటి ప్రమాదంరాదనే నా విశ్వాసం

మొగవారంతా ఇక్కడనుంచి వెళ్లిపోయారు ఆడవాళ్లు వున్నారు అని వేమయ్యగారు చెప్పారు మైసూరులోని కోలారుకు పోయారంటున్నారు వెడితే వెళ్ళారు అది దీనికి సంబంధించిన విషయం కాదు ఎన్నాళ్ళనుంచో గడ్డకట్టుకు పోయిన భూమి శిస్తు విధానాన్ని మనం కొంచెం shake చేయకల్గినందుకు చాలా సంతోషం

Mr SPEAKER — The question is

'That the Andhra Land Revenue Assessments (Standardization) Bill, 1956 be passed into law'

The motion was carried and the Bill passed into Law

(2) The Madras Estates Land (Andhra Amendment) Bill, 1956
(As Reported by the Select Committee)

THE HON SRI K VENKATA RAO — అధ్యక్షా! క్రిందటిసారి గౌ॥ రెవిన్యూమంత్రిగారు Cl 3 (2) (d) కి సంబంధించిన బిల్లును, Select Committee reportను సభలో ప్రవేశపెట్టినారు ప్రభుత్వంవారు చేయదలచుకొన్న amendments అన్నికూడ సభ్యులకు పంచిపెట్టబడినాయి దానిమీద శంకరయ్యగారు మొదలైనవారంతా కొన్ని విషయాలను సూచించారు అవి సబబుగా వున్నాయనే సంగతి ప్రభుత్వంవారు గుర్తించడంవల్ల అప్పుడు దానిని ఆపుచేసి ఇప్పుడు సభముందుకు తీసుకువస్తున్నాము ఈ బిల్లుపై చర్చ కొనసాగవలసిన అవసరం ఇది శాసనంకావలసిన అవసరం ఏర్పడినది ఇప్పటికి ఒకనెల పైగా అయినదికనుక ఒక విషయాన్ని సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను

ఇదివరకు ఈనాములను estates క్రింద మార్చే విషయంలో Court వారు ఇచ్చిన judgements ఫలితంగా కొన్ని estates కాకపోవడం తటస్థించడంవల్ల అట్టి లోపాలను సవరించి మళ్లీ దానిని శాస్త్రయుక్తంగావేసే ఉద్దేశ్యంతో బిల్లును

పెట్టారు కాని Select Committee లోని చర్చలలో దీనిని estates క్రింద మార్చడంలో వచ్చే కష్టాలను కొన్ని estates గా కాకపోయే పరిస్థితి యెర్పడుతుందని ప్రభుత్వంవారు గుర్తించి ఈబిల్లును రెండుభాగాలుగా తీసుకువస్తున్నారు మొదటిభాగం definitionకు సంబంధించినది ఈనాం, ఎస్టేటు అనేవిషయానికిసంబంధించినది దానిలో ఇదివరకు కండ్రిక, మజరా మొదలయిన పేరులుగో ఉన్నభాగాలన్నింటినీ estates అనలేదు వాటినికూడా ఇపుడు యీ definition లోనికితీసుకువచ్చి ఈబిల్లును దానితోపాటు పూర్తిచెయ్యాలని ఉద్దేశ్యం ఇంకొక బిల్లుకూడా సభ్యుల ముందుకువస్తోంది Select Committee లోకి పోయివచ్చినది సాధారణంగా పత్రికలలో ఈనా మురద్దు అని ప్రకటిస్తారు అందువల్ల చాలాగొడవ వస్తోంది రైతుస్వాధీనంలోవున్న భూమిలో శివ వంతుఈనాందార్లకు ఇవ్వడంవల్ల ఈనాంగ్రామాలను రద్దుచేసే ఎద్ధాంతంక్రింద రెండవ Bill వస్తోంది దానిలోని definitions అన్నింటిని మార్చారు ఏబిల్లులోకూడ ఇదివరకు ఉన్నహక్కులను కుదిమట్టపరచేయత్నంలేదు దానిని విస్తృతంచేసి ప్రభుత్వానికీ రైతుకూ మధ్యనున్నటువంటి (ఈనాందారుగా ఎలవబడినా జమీందారని పిలవబడినా, మొఖాసాదారని పిలవబడినా) వీరందరినీ రద్దుచేసేయత్నం జరుగుతున్నది ఇప్పుడు సభ్యులు చర్చచేసి తీర్మానించదలచుకొన్న బిల్లు చాలా స్వల్పమైనది వీటిలో కండ్రిక మజరా hamletమొదలయిన పేరులతో వున్న వాటిని estates గా చేయాలని ఉద్దేశ్యం దీనినిగురించి కొంత చర్చజరిగింది చర్చ జరిగినతరువాత 4 విషయాలు ఈబిల్లులో వచ్చేటట్లు చేసుకోవలసివచ్చినది

"Any inam village hamlet or kandrika in an inam village the grant of which has been made' అనివున్నది "The hamlet or kandrika in any Inam village' అనడంవల్ల ఇది కుదిమట్టం అయిపోతోంది మనం అనుకున్నంత లాభం కల్గదనేభావం వచ్చింది దానిలో కొంతన్యాయమున్నదనే విషయం ప్రభుత్వంవారు గుర్తించి ఈకొత్త amendment లో ఆలోపాలను సవరించడానికి యత్నంచేస్తున్నారు ఆ amendment 4 కష్టాలను తొలగించవలసినదయి ఉండాలనే అందరి అంగీకృతమైన విషయం రైతుకుఉన్న occupancy rate ను presumption క్రింద తీసుకోవాలనేది మొట్టమొదటి విషయం

ఈ 4 సార్లు పట్టాక్రింద యివ్వబడినప్పటికిన్నీ అది ఈనాంక్రిందఉండాలనేది రెండవవిషయం ఒకసారి పట్టాక్రింద ఇచ్చినప్పటికీ 4, 5 భాగాలు క్రింద విడిపోయినప్పటికీకూడ దానికి స్వరూపంవుండాలి ఈవిషయాలన్నీ 1802 సం॥ నుంచీ ఉన్నాయి చిన్నచిన్నకండ్రికలను కొన్నింటిని రైత్వారీగ్రామాలకు కలిపివేశారు

వెంకటాయపాలెం, శివారు రామాయపాలెం కండ్రిక అని వుంటుంది వెంకటాయపాలెం రైత్వారీగామం అయివుండడమువల్ల ఈ రామాయపాలెం

16th October 1956] [Sri K Venkata Rao

అనేపేరు వేరే కండ్రికక్రిందఉన్నప్పటికీ 'in any inam village అన్నారు కనుక వెంకటాయపాలెం రైత్వారీగ్రామం కనుక అటువంటి కండ్రికను జతపర్చడానికి వీలుకాదనే ప్రధాన అంశముఉన్నది గవర్నమెంటు ఇచ్చిన amendment సభ్యుల ముందుకువచ్చినది ఈకొత్త explanation clause 1 (b) అనేదానిని omit చేసి substitute చేయాలని ఇదిపెట్టాము

"If such hamlet or khandrika was at any time designated as an inam village or as a part thereof in the revenue accounts, it shall, for purposes of item (ii) of sub-clause (d) be treated as being a hamlet or khandriga of an inam village notwithstanding that subsequently it came to be designated in the Revenue accounts as a ryotwari or zamindari village or part thereof అని ఏర్పాటుచేశాము

ఈ point ను create చేసినట్లయితే ఈ నాలుగులోపాలనూ సవరించడానికి మార్గంవుంటుంది దీనియొక్క scope సంకుచితమైనది Hamlets, కండ్రికలు మొదలయినవన్నీకూడా estates గా కావాలనే విషయం మీద సభలోని సభ్యులందరకూ మొదటినుంచీ ఏకాభిప్రాయం ఉన్నది పెచ్చు భాగాన్ని తీసుకువచ్చి estates గా చేయాలనే విషయం గురించే ఈ clauses అన్నీ legal drafting కు సంబంధించినవి పెట్టినాము దీనిని అంగీకరించి ఈ బిల్లును చర్చలోకి తీసుకొని ఆమోదించవలసిందని కోరుతున్నాను

SRI V VISWESWARA RAO —అధ్యక్షా ఇంతవరకు మంత్రిగారు గత చరిత్ర కొంత ప్రస్తావించారు Select Committee stage లో శివార్లు కండ్రికలు మొదలైనవి ప్రత్యేకించి ఈనాం గ్రామాలకు సంబంధించిన వాటికే కాకుండా జమీందారీ వాటికి కూడా వర్తించేటట్లు చూడాలని చెబితే దానిని కూడా పరిశీలిస్తామనిచెప్పారు జమీందారీ గ్రామాలలో ఉన్నటువంటి ఈనాములకు కండ్రికలకు నష్టపరిహారం ఇచ్చి రద్దు చేస్తూంటే జమీందారీ గ్రామాలలో ఈనాందారులకు వాళ్ళు ఇచ్చినటువంటి ఈనాములు అగ్రహారాలు అట్లాగే ఉండాలి అని చెప్పడం ఏసూత్ర ప్రకారం వర్తిస్తుందో దానిని గురించి Select Committee లో ఏమిచేశారో తెలియజేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను

THE HON SRI K VENKATA RAO —అధ్యక్షా,అర్థంచేసుకోవటంలో ఉన్నటువంటి లోపం అది జమీందార్లు తమ estate లో నుంచి ఈనాం గ్రామాలనుగాని, ఈనాములనుగాని ఇచ్చినట్లయితే అవి దరిమిలా ఈనాములు అవుతాయి అవన్నీ estate లో భాగాలు అవడంవల్ల అక్కడ ఉన్నటువంటి రైతులకు ఇదివరకే Occupancy right ఏర్పడి అవన్నీ జమీందారీలతోపాటే రద్దయి

పోతూ ఉంటాయి జమీందారీ గ్రామాలలో మొదటినుంచి quit rent ఈనాములని ఉన్నాయి వాటిని రద్దుచేసే ఉద్దేశ్యము ఇంతవరకు ఏ బిల్లులోను లేదు జమీందారీ గ్రామాలలోగాని ఈనాం గ్రామాలలోగాని ర్యైత్వారీ గ్రామాలలోగాని మొదటినుంచి quit rent ఈనాములుగా ఉండి 1802 settlement కు ముందే excluded inams క్రింద ఉన్నవాటికి ఈ బిల్లు వర్తించడం లేదు 1802 settlement అయిన తరువాత ఏ జమిందారయినా ఎవరికయినా ఈనాములు ఇచ్చి ఉన్నట్లయితే అవి రద్దయిపోతాయని ఇదివరకే చెప్పాము

(At this stage Sri E Ayyapu Reddi occupied the chair)

SRI A KALESWARA RAO — అధ్యక్షమహాశయా Inams, estate ఇవన్నీ law కు సంబంధించిన చిక్కు సమస్యలతో కూడుకొన్న వ్యవహారం ముఖ్యంగా ఈనాంగ్రామాల గురించిన చర్చ చాల సంవత్సరాలనుంచి జరుగు తోంది 1908 వ సంవత్సరంలో Estate Land Act pass అయినపుడు Section 3, (2) (d) లో ఏ ఈనాందారులకు మేలువరంహక్కు, శిస్తు వసూలు చేసుకొనే హక్కు ఉన్నదో అటువంటి ఈనాం గ్రామాలనే Estates లో చేర్చారు కుడివరం హక్కుమాత్రమే ఉండి క్రొత్తగా శిస్తు వసూలు చేసుకొనే హక్కు ఇవ్వబడ్డటువంటి ఈనాం గ్రామాలు 1908 వ సంవత్సరపు Estate Land Act లో చేర్చబడలేదు 1936 వ సంవత్సరంలో పొబ్బిలిరాజాగారి హయాములో కుడివరం చేలివరం రెండుహక్కులు ఇవ్వబడినటువంటి ఈనాందారుల యొక్క గ్రామాలనుకూడా Estate Land Act క్రింద చేర్చడంవల్ల ఆ wording లో Inam Village అని అన్నారు మేలివరం హక్కు ఉన్నదా! కుడివరం హక్కు ఉన్నదా అనేటటువంటివేమీ లేకుండా 'any Inam Village' అని ఉంది 1947 సంవత్సరంలో కళా వెంకటరావుగారు Revenue Minister గా ఉన్నపుడు 1908 వ సంవత్సరంలో ఈనాములుగా ఏర్పడి, ఈనాము గ్రామములక్రింద వచ్చినటువంటి వాటిని మాత్రమే రద్దు చేశారు 1936 వ సంవత్సరంలో క్రొత్తగా estate లు అయినటువంటి ఈనాం గ్రామాలను రద్దుపరచకుండా వాటికి శిస్తు తగ్గింపు చట్టాన్నిమాత్రం వర్తింపచేశారు 1936 వ సంవత్సరంలో estate లు అయినటువంటి ఈనాం గ్రామాలు ఇప్పుడుకూడా estate లే

కోర్టులకుపోతే కొన్నితగాదాలు వచ్చినాయి ఈనాంగ్రామమన్నతరువాత ఒక్కసారిగా ఒకరికే ఇవ్వాలి అని తీర్పుచెప్పారు ఒక్కసారిగా కాకుండా, రెండు సార్లుగా ఇచ్చినా, ఒక్కరికే ఇవ్వకుండా ఇద్దరుముగ్గురికి ఇచ్చినా మొత్తం గ్రామమంతా estate కాదని చెప్పడంవల్ల, ఈబిల్లు Select Committee కి పోయినపుడు

వారు 'portion of an inam village విషయంలో 'shall be deemed to be an estate even though it was confirmed or recognized on different dates or by different title deeds or in the favour of different persons అని ఆ లోపాలను రద్దుపరిచారు కాబట్టి అన్ని ఈనాంగ్రామములు estate లు అవు తున్నాయి Select Committee వారు 'Inam village' అని కాకుండా 'any portion of Inam village అని అన్నారు అదికూడాతీసేసి గవర్న మెంటువారు any hamlet or Kandrika' అని అన్నారు క్రిందఅంతా any hamlet or Kandrika అని అంటూ మొదట in an Inam village అని అనకుండా తక్కిన ప్రతిచోట 'in an Inam village' అని అంటున్నారు కాబట్టి అక్కడకూడా 'in an Inam village అని చేర్చాలి కళా వెంకటరావుగారు పెట్టినటువంటి సవరణ నాకు అంగీకారమే 'In an Inam village hamlet or kandrika' అనేదానిని continu ous గా subsequent amendments లో ప్రతిచోట కనపరిచారు

వారు పెట్టినటువంటి సవరణ ప్రకారము in an Inam village hamlet or Kandrika అని అన్నప్పటికి in a ryotwari అని కూడా ఉండవచ్చును కాబట్టి ఎప్పుడైనాసరే 'in an Inam Village hamlet or kandrika' అని ఉన్నట్ల యితే though it is now put in the accounts wrongly as a part of ryotwary village అనేది కూడా ఇందులోకి వస్తుందని అన్నారు. కాబట్టి దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను

1908 వ సంవత్సరంలో ఈనాం గ్రామాలయినటువంటివన్నీ 1936 వ సంవత్సరంలో estate లు అయినాయి 1945 వ సంవత్సరంలో ఏదో చిన్న సవరణ చేశారు Hamlets or Kandrikas, Inams అని ఎక్కడ ఏపేరుతోఉన్నా రైత్వారీ గ్రామాల్లో ఉన్నా అవి కూడా ఈనాములే గనుక వాటిని కూడా Estate క్రింద చేర్చేందుకు ఒక బిల్లు తీసుకువస్తున్నారు ఈ బిల్లులో రెండు ముఖ్యమైన విషయాలున్నాయి (1) Inams abolition (2) Reduction of rent 1936 వ సంవత్సరంలో Estate' అయినటువంటివాటిని మాత్రము abolish చేయడంలేదు వాటిని అట్లాగే ఉంచుతున్నారు

అసలు original Act లో The Madras Estates Abolition and conversion into Ryotwari Act లో Section (1) sub Section (3) ప్రధాన మైనటువంటిది దానిలో "It applies to all estates as defined in Section 3, clause 2 of the Madras Estates Land Act, 1908 all Inam Villages except the Inam villages which became estates by virtue of the Madras Estates Land (Third Amendment) Act, 1936 అని అన్నారు అది అట్లాగే

ఉంచుతున్నారు దానిని మీరేమి abolish చేయడంలేదు రెండవది hamlets and kandrikas which are becoming estates by virtue of this Act, వీటిని కూడ మీరు abolition చేయడంలేదు So, you are abolishing all other Inam villages 1908 లో ఉన్నవే మీరు confirm చేస్తున్నారు ఇప్పుడువచ్చిన addition ఏమిటంటే — they all become estates whether they are given only one or several title deeds అక్కడే improvement వచ్చింది So far as the 1936 Inam estates are concrened or hamlets or kandrikas which you are now making, for the first time estates by virtue of this Act of 1956 you are not abolishing them దానికి నాకేమి objection లేదు మీతో నేను ఏకీభవిస్తున్నాను పోతే ఇక Rent Reduction విషయములో ఇప్పుడు కొత్తగా వచ్చే టటువంటి కండ్రికలకుకూడ Rent Reduction Act ఇదివరకే apply అయి పోయింది కనుక Select Commettee లో one third కే apply చేశారని నేను అనుకోను ఎటువచ్చి ఇప్పుడు కొత్తగా estates అవుతున్నటువంటివి కావడంలేదు ఇంకొకవిషయం ఉన్నది Part గా ఇచ్చినా 1908 సంవత్సరంలో full Inam villages estate అయినాయి 1936 లో full Inams estates అయినాయి వాటన్నింటికి rent reduction apply అయింది ఇప్పుడు మీరు కొత్తగాచేర్చింది hamlets and kandrikas and those Inam villages which are granted not once but several times to several persons ఇప్పుడు మీరు కొత్తగా estates చేస్తున్నటువంటి Inam villages కు, Select Committe లో Rent Reduction Act apply చేయకుండా ఏమిచేశారు అంటే గవర్నమెంటుకు compensation ఇవ్వకుండాఉంచి దేవాలయాలు మొదలగువాటికి సగం gross produce ఇచ్చేటట్లు తక్కిన వాటికి one fifth ఇచ్చేటట్లు ఆవిధంగా ఇరవై సంవత్సరములు ఇచ్చినట్లయితే, ఈ ఇనాందార్లకు ఉండే హక్కులు పోయి రైతులకు complete గా occupancy rights వస్తాయి అన్నారు తరువాత దానికి బదులు if the land holder wants, one third' ఇవ్వవచ్చుననికూడ ఒక decision తరువాత చేసుకొన్నాము అది ఈ బిల్లులో కన్పడడంలేదు కాని ఉద్దేశమేమో అదే ఇప్పుడు అదంతా తీసివేసి Rent Reduction Act దీనికి వర్తింపచేస్తున్నారు One third అనేది ఇక్కడ ఆనకుండా దానికి వేరే బిల్లు పెట్టారు అంటే Minor Inams మొదలైన వాటికి I shall call them as minor Inams for technical reasons ఎందువల్లనంటే అవి villages గాని hamlets గాని estates గాని కాదు గనుక ఏదో 50 ఎకరాలు, 40 ఎకరాలు, 10 ఎకరాలు ఉంటే ఇనాములు గనుక I shall call them as minor Inams

16th October 1956]

THE HON SRI K VENKATA RAO — Please call them as small Inams

SRI A KALESWARA RAO — కొన్ని Small Inams కు వేరే బిల్లు పెట్టారు అందులో one third ఇచ్చుకోవడంలో తగాదా వచ్చింది అది తరువాత వస్తుంది అదేమి అంత ముఖ్యమైన విషయంకాదు కాని నేను ఇప్పుడు అడుగ దలచుకున్నది - Select Committee వారు Rent Redution Act పీటికి apply చేయాలి అంటే ఎందుకు మీరు చేయకుండాఉన్నారు అని Rent Reduction Act apply చేయకుండానే మీరు కొత్తగా estates ఇస్తున్నారు అంటే ఇనాందార్లకు హక్కులు తీసివేస్తున్నారు 1936 లో ఇనాందారుకు రెండు వరములు హక్కు ఉన్నది ఇప్పుడు కొత్తగా వచ్చేటటువంటివి కాదు తక్కిన వాటిని ఇవి estates కాదు అని కోర్టులో తీర్మానం ఇచ్చినటువంటివి ఇప్పుడు estates అని అంటున్నారు Hamlets and Kandrikas, estates కానివి ఇప్పుడు estates అంటున్నారు ఆవిధంగా అనడంతోటి ఇనాందార్ల యొక్క హక్కులు తీసివేస్తున్నారు అట్లాగే institutions, దేవాలయాలు మొదలైనవి ఉన్నాయి వాళ్లయొక్క హక్కులుకూడ తీసివేస్తున్నారు కనుక నేనుచెప్పేది Select Committee వారు చెప్పినట్లు దేవాలయాలు మొదలగువాటికి సగము produce rent గానున్నా తక్కిన సాధారణమైన ఇనాందార్లందరికి one fifth 20 ఏళ్లుఇచ్చే టట్లున్నా with option for the Inamdar to take one-third of the land instead of that అనేటటువంటిది దీనికి వర్తింపచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము abolition question లేదు మీరు ఎట్లాగ 1936 Inams ను abolish చేయడం లేదు కండ్రికలను hamlets ను రెండురకములు గనుక ఇనాందారుకు ఉన్నట్లయితే వాటిని abolish చేయడంలేదు ఏదోకొన్నిమాత్రం abolish చేస్తున్నారు అటువంటప్పుడు వాళ్లకు compensation ఇవ్వడమనేటటువంటిది ఎందుకు పెట్టుకుంటున్నారు 1908 ఇనాములు ఇదివరకే abolish చేశారు వాటికి rent reduction apply అయింది అదిఅయిపోయింది మధ్యరకమువారికి ఏమి principle పెట్టుకొన్నారు Rent Reduction Act దీనికి వర్తింపచేయడం ఎందుకు? ఇప్పుడు దేవాలయాల విషయంలో గవర్నమెంటు compensation ఇవ్వకుండా రైతులే ఇచ్చుకొంటున్నారు సగమేమో దేవాలయాలకు పోతుంది ఇరువైయేళ్ళదాకా ఇచ్చుకొంటే పోతుంది తరువాత వాళ్లకు one-fifth అంటున్నారు One-third ఇచ్చివేయండి బాగుంటుందని సలహాఇస్తున్నాను అనవసరంగా వాటికి compensation ఎందుకు ఇవ్వడం? కొన్ని పోతూనేఉన్నాయి కొన్ని ఇదివరకే వచినాయి కనుక మధ్యలో ఉనటువంటివాటికే మీరీవిధంగా పెటడం

ఉంచుతున్నారు దానిని మీరేమి abolish చేయడంలేదు రెండవది hamlets and kandrikas which are becoming estates by virtue of this Act, వీటిని కూడ మీరు abolition చేయడంలేదు So, you are abolishing all other Inam villages 1908 లో ఉన్నవే మీరు confirm చేస్తున్నారు ఇప్పుడువచ్చిన addition ఏమిటంటే — they all become estates whether they are given only one or several title deeds అక్కడే improvement వచ్చింది So far as the 1936 Inam estates are concrened or hamlets or kandrikas which you are now making, for the first time estates by virtue of this Act of 1956, you are not abolishing them దానికి నాకేమి objection లేదు మీతో నేను ఏకీభవిస్తున్నాను పోతే ఇక Rent Reduction విషయములో ఇప్పుడు కొత్తగా వచ్చే టటువంటి కండ్రికలకుకూడ Rent Reduction Act ఇదివరకే apply అయిపోయింది కనుక Select Commettee లో one third కే apply చేశారని నేను అనుకోను ఎటువచ్చి ఇప్పుడు కొత్తగా estates అవుతున్నటువంటివి కావడంలేదు ఇంకొకవిషయం ఉన్నది Part గా ఇచ్చినా 1908 సంవత్సరంలో full Inam villages estate అయినాయి 1936 లో full Inams estates అయినాయి వాటన్నింటికి rent reduction apply అయింది ఇప్పుడు మీరు కొత్తగాచేర్చింది hamlets and kandrikas and those Inam villages which are granted not once but several times to several persons ఇప్పుడు మీరు కొత్తగా estates చేస్తున్నటువంటి Inam villages కు, Select Committe లో Rent Reduction Act apply చేయకుండా ఏమిచేశారు అంటే గవర్నమెంటుకు compensation ఇవ్వకుండాఉంచి దేవాలయాలు మొదలగువాటికి సగం gross produce ఇచ్చేటట్లు తక్కిన వాటికి one-fifth ఇచ్చేటట్లు ఆవిధంగా ఇరవై సంవత్సరములు ఇచ్చినట్లయితే, ఈ ఇనాందార్లకు ఉండే హక్కులు పోయి రైతులకు complete గా occupancy rights వస్తాయి అన్నారు తరువాత, దానికి బదులు, 'if the land holder wants, one third ఇవ్వవచ్చుననికూడ ఒక decision తరువాత చేసుకొన్నాము అది ఈ బిల్లులో కన్పడడంలేదు కాని ఉద్దేశమేమో అదే ఇప్పుడు అదంతా తీసివేసి Rent Reduction Act దీనికి వర్తింపచేస్తున్నారు One third అనేది ఇక్కడ అనకుండా దానికి వేరే బిల్లు పెట్టారు అంటే Minor Inams మొదలైన వాటికి I shall call them as minor Inams for technical reasons ఎందువల్లనంటే అవి villages గాని, hamlets గాని estates గాని కాదు గనుక ఏదో 50 ఎకరాలు 40 ఎకరాలు, 10 ఎకరాలు ఉంటే ఇనాములు గనుక I shall call them as minor Inams

16th October 1956]

THE HON SRI K VENKATA RAO — Please call them as small Inams

SRI A KALESWARA RAO — కొన్ని Small Inams కు వేసే బిల్లు పెట్టారు అందులో one-third ఇచ్చుకోవడంలో తగాదా వచ్చింది అది తరువాత వస్తుంది అదేమి అంత ముఖ్యమైన విషయంకాదు కాని నేను ఇప్పుడు అడుగ దలచుకున్నది - Select Committee వారు Rent Redution Act వీటికి apply చేయాలి అంటే ఎందుకు మీరు చేయకుండాఉన్నారు అని Rent Reduction Act apply చేయకుండానే మీరు కొత్తగా estates ఇస్తున్నారు అంటే ఇనాందార్లకు హక్కులు తీసివేస్తున్నారు 1936 లో ఇనాందారుకు రెండు వరములు హక్కు ఉన్నది ఇప్పుడు కొత్తగా వచ్చేటటువంటివి కాదు తక్కిన వాటిని ఇవి estates కాదు అని కోర్టులో తీర్మానం ఇచ్చినటువంటివి ఇప్పుడు estates అని అంటున్నారు Hamlets and Kandrikas, estates కాని వి ఇప్పుడు estates అంటున్నారు ఆవిధంగా అనడంతోటి ఇనాందార్ల యొక్క హక్కులు తీసివేస్తున్నారు అట్లాగే institutions, దేవాలయాలు మొదలైనవి ఉన్నాయి వాళ్లయొక్క హక్కులుకూడ తీసివేస్తున్నారు కనుక నేనుచెప్పేది Select Committee వారు చెప్పినట్లు దేవాలయాలు మొదలగువాటికి నగము produce rent గానున్నా తక్కిన సాధారణమైన ఇనాందార్లందరికి one-fifth 20 ఏళ్లుఇచ్చే టట్లున్నా with option for the Inamdar to take one-third of the land instead of that అనేటటువంటిది దీనికి వర్తింపచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము abolition question లేదు మీరు ఎట్లాగ 1936 Inams ను abolish చేయడం లేదు కండ్రికలను hamlets ను రెండుఒకములు గనుక ఇనాందారుకు ఉన్నట్లయితే వాటిని abolish చేయడంలేదు ఏదోకొన్నిమాత్రం abolish చేస్తున్నారు అటువంటప్పుడు వాళ్లకు compensation ఇవ్వడమనేటటువంటిది ఎందుకు పెట్టుకుంటున్నారు 1908 ఇనాములు ఇదివరకే abolish చేశారు వాటికి rent reduction apply అయింది అదిఅయిపోయింది మధ్యరకమువారికి ఏమి principle పెట్టుకొన్నారు Rent Reduction Act దీనికి వర్తింపచేయడం ఎందుకు? ఇప్పుడు దేవాలయాల విషయంలో గవర్నమెంటు compensation ఇవ్వకుండా రైతులే ఇచ్చుకొంటున్నారు సగమేమో దేవాలయాలకు పోతుంది ఇరువై యేళ్ళదాకా ఇచ్చుకొంటే పోతుంది తరువాత వాళ్లకు one-fifth అంటున్నారు One-third ఇచ్చివేయండి బాగుంటుందని సలహాఇస్తున్నాను అనవసరంగా వాటికి compensation ఎందుకు ఇవ్వడం? కొన్ని పోతూనేఉన్నాయి కొన్ని ఇదివరకే వచ్చినాయి కనుక మధ్యలో ఉన్నటువంటివాటికే మీరివిధంగా పెటడం

అనవసరం ధీ నికూడ ఆ రెండుబిల్లుల line మీదనే తీసుకొనివస్తే బాగుంటుందని నా సలహా ఇంకొక ముఖ్యమైనవిషయమున్నది ఈ రెండుబిల్లులు మొదట కలిసేవచ్చాయి తఱువాత Select Committee కి వెళ్ళిన తరువాత దాని scope ఏమిటో దీని scope ఏమిటో నాకుకూడ సరిగా అర్థంకాలేదు ఎందువల్లనంటే దీంట్లో చాలా positions ఉన్నాయి వీటిని abolish చేస్తున్నారు Compensation దేనికి ఇవ్వబోతున్నారు rent reduction దేనికి వస్తుంది ఏవి చిన్నఇనాములు ఇదంతా చదువుకోడానికి నాకు పట్టినందువల్ల దీనిని తీసుకువస్తున్నాను దీన్ని గురించి amendment కూడ ఇచ్చాను కాని దీన్ని ఒట్టించుకోవడంలేదు అయితే ఈవిధంగా చేస్తే బాగుంటుంది గనుక మీరు దీనిని reconsider చేయవలసిందని కోరుతున్నాను రెండవది ఇనాంగ్రామాలు ఎస్టేట్లయినాయి Hamlet or Kandrika అదంతా కూడ estate అయిపోయింది కాని రేపు వాటిని abolish చేసే question ఒకటి ఉన్నది rent reduction విషయంకూడ ఉన్నది నేను ఇనాందార్ల పక్షములో ఉండడంవల్ల కొంతమంది ఇది re-actionary అని అనుకోవచ్చును కాని చిన్న ఇనాందార్లకు చిన్నరైతులకు ఒకేవిధంగా శాశ్వతమైన రక్షణ ఇవ్వవలసిన బాధ్యత ఉన్నది రైతు అన్నంతమాత్రముచేతనే ఎక్కడలేని వ్యామోహము ఇనాందారు అంటే అతడు ఏదో దయ్యమో భూతమో అనుకోవడం అనేది ఉండకూడదని నేను మనవిచేస్తున్నాను చిన్న ఇనాందారు అంటే 10 ఎకరాలు అంతకు లోపుగా వుండేవాడు 'One acre of wet land is equa to 2½ acres of dry land అనుకోండి ఆవిధంగా ఉండేటటువంటి చిన్న ఇనాందార్లను చేయవలసి ఉంటుంది ఇందాక ఒక చిన్న విషయం చెప్పాను 11 ఎకరాలు ఉన్నవారి సంగతి ఏమిటని అటువంటివాటిలో కావాలంటే ఒక margin పెట్టి ఇంతవరకు exemption అని మిగతాది దీనిక్రిందికి వస్తుందని అలాంటి margin ఏదైనాపెట్టుకోవచ్చు

రెండవవిషయము ఒకటి ఉన్నది స్త్రీలకు ప్రత్యేకంగా maintenance కొరకు కొన్ని ఈనాములు యిచ్చారు వాళ్ళు వాటివల్లనే బ్రతుకుతున్నారు ఈ స్త్రీలలో కూడ ముసలి ముతక చచ్చిపోయేందుకు తయారుగా ఉన్నవాళ్ళు, యిలాంటివాళ్ళు కూడ ఎంతో మంది ఉంటున్నారు వాళ్ళకు యీ ఈనాముల మీద ఆదాయము తప్ప వేరే ఆధారము ఏదీ వుండదు వాళ్ళు కాక చిన్న చిన్న ఆడపిల్లలు వైధవ్యము పొందిన వాళ్ళు యిందులో యింకా పిల్లలు ఉన్నవాళ్ళు ఉన్నారు కాబట్టి స్త్రీలకు maintenance కోసము యిచ్చిన భాగాలను బిల్లుకు సంబంధించిన యీనాములలోనుంచి మినహాయింపు చేయవలసి ఉన్నది అప్పుడు

యీలాంటి స్త్రీ లకు యిచ్చినవి మినహాయింపు కావాలి అంటున్నవాటి విషయంలో వాళ్ళకు రైతువారీ పట్టాలు యివ్వవలెనని అంటున్నాను రైతువారీ పట్టాలు యిచ్చేటట్లయితే మనము మొన్న ప్యాసుచేసిన Andhra Tenancy Act 1956 ను కూడ అన్వయింపజేయవచ్చు తక్కినవాటి విషయములో నేను అడ్డము రానుగాని Rent Reduction ను Act apply చేసేటప్పుడు మాత్రము కొంత పునరాలోచించమని ప్రభుత్వాన్ని కోరుతూ యీ బిల్లును సమర్థిస్తూ విరమిస్తున్నాను

(Mr CHAIRMAN called Mr B Sankaraiah to speak)

THE HON SRI K VENKATA RAO —This is the second time Sir he is speaking on the subject I have got record to prove it

Mr CHAIRMAN —Then I will call Mr A Venkataramaraju to speak

SRI A VENKATARAMA RAJU —అధ్యక్షా ఈ బిల్లువిషయములో ఒక ముఖ్యమైన విషయము చెప్పదలచాను ఈ బిల్లు విషయములో వెంకట్రావు గారు తెచ్చిన amendment ను ప్రవేశపెట్టి కొంతవరకు దాని అంతరార్థము clarify చేశారు కాని అది పూర్తిగా సందేహనివృత్తి కాలేదు ఎందుకంటే రైతువారీ గ్రామాలకు సంబంధించినంతవరకు యీ ఇనాములకు ఖండ్రికలకు లేకపోతే శివార్లకు యిది వర్తించదు అని స్పష్టమైన అభిప్రాయము యిదివరకే ఉన్నది గత అసెంబ్లీలో కూడ అసలు యిదిఅంతా ఒక confusion గా ఉన్నది కాబట్టి ఇది యీనాముగ్రామాలకు మాత్రమే అన్వయిస్తుందని వెంకట్రావుగారు చెప్పినందువల్ల యీ confusion అంతా కలగటానికి అవకాశము వచ్చింది దాని మీద యింకొక amendment ప్రభుత్వం తీసుకొనిరావడముతోటి దానిమీద ఇంకా కొంత confusion గందరగోళముఅయి అసలు అది అర్థము కాకుండానేపోయింది కాని యిప్పుడు యిది రైతువారీ గ్రామాలలో ఉన్న ఖండ్రికలకు శివార్లకు అన్వయిస్తుందని వారు చెప్పారు

THE HON SRI K VENKATA RAO — కాదండి అది తప్పు అభిప్రాయము

SRI A VENKATARAMA RAJU — ఇదివరకు ఒక ప్రకటన మళ్ళీ ఇంకొక ప్రకటన చేసినందువల్లనే యీ confusion గందరగోళము కలగటానికి

కలకు ఎవార్లు అని ఎలవబడేవాటికి అన్వయించుతుందని వెంకట్రావుగారుచెప్పారు ఇప్పుడు రైతువారీ గ్రామాలకు చేర్చబడినటువంటి ఖండ్రిక కాకపోతే యీనాము— (Interruption)

THE HON SRI K VENKATA RAO— లేదండి నేను అట్లా అన లేదు నేను చెప్పేదేమిటంటే ఒక్కొక్కప్పుడు ఈనాము ఖండ్రికక్రింద గాని మరి దేనిక్రింద గాని పట్టాపొంది అటు తరువాత రైతువారీ గ్రామానికి అది చేర్చబడియున్నప్పటికినీ అప్పుడు అది ఎస్టేటు అవుతుందని చెప్పాను అంతే దాని అర్థము

SRI A VENKATARAMA RAJU — అయితే ఆ రకంగా రైతువారీ గ్రామానికి చేర్చబడిన ఖండ్రిక లేక శివారుకు యిది అన్వయిస్తుందన్నప్పుడు రైతువారీ గ్రామములో ఉన్న సాధారణ యీనాములకు మాత్రము యిది వర్తించదు అని వెంకట్రావుగారు యిచ్చిన clarification లో లేదు అందువల్లనే యిప్పుడు మరల confusion ఏర్పడింది రైతువారీ గ్రామాల సందర్భము వచ్చినప్పుడు మరల confusion వస్తుందనే అభిప్రాయ పడుతున్నాను Sri Kaleswara Rao గారు తీసుకువచ్చిన exemption కు సంబంధించిన amendment విషయములో అది అనేకసార్లు సెలెక్టు కమిటీకి పోవడం అక్కడ తర్జనభర్జనలు జరగడం అయిందేకాని దానిని మంత్రివర్గము ఎత్తుకోనేలేదు అది ముఖ్యంగా గమనించవలసిన విషయమే దానికి ఎవరూ ఆక్షేపణ చేయరు కాళేశ్వరరావు గారు చెప్పేది సరిగా అర్థము కావడములేదు వారు చెప్పే exemption, అంటే ఇనాము extent మొత్తముమీద ఒక్క పదిఎకరాల wet land మాత్రం మినహాయించాలనా లేకపోతే పదిఎకరాలు అంతకు లోపల ఉన్నవారి ఈనాములలో మూడవవంతు తీసుకొని మినహాయించాలనా, యిందులో ఏదో నిర్ధారించి విపులముగా చెప్పలేదు వారు చెప్పినదానినిబట్టి మొత్తము యినాము extent లోనుంచి విభజించి exempt చేయాలనే అర్థము యిస్తున్నది అందువల్ల యిది తీవ్రంగా పరిశీలించవలసిన అవసరము కన్పిస్తున్నది ఈ exemption మొత్తము యీనాములోనుంచి అని అంటే యిది ఎక్కడనుంచి ప్రారంభించాలనేది మంత్రివర్గము మరొకసారి ఆలోచించవలసి ఉంటుంది Exemption అనేది అవసరమే అని అంటే దీనిని విపులీకరించాలని అంటున్నాను అంటే ఈనాములో మూడవవంతు అనో అయిదవవంతు అనో యిది ఇచ్చివేసే పద్ధతా లేకపోతే Rent Reduction Act ను దానికి అన్వయింపచేయాలనా యిది ఏదో విపులీకరించినట్లయితే, యిది సామాన్య యినాందార్లకు, యీనాందారులకు ఏవిధముగా

ఉపయోగకరమో చూడాలి దీనివల్ల సామాన్య యీనాందార్లకు యీనాం రైతులకు మధ్య వ్యత్యాసము చూఎంచే పద్ధతి సరియైనది కాకుండా పోతుంది ఈ exemption కు ప్రభుత్వము ఎందువల్ల వ్యతిరేకముగా ఉన్నారో అర్థము అవుతుందని అంటే వందల ఎకరాలు కలిగిన ఈనాందార్లను అందరిని కలిపి ఒకే మూట కట్టి వీరికి వారికి మధ్య వ్యత్యాసముకు చూపించటానికి ఎద్దపడనటువంటి పరిస్థితికి ప్రభుత్వము తీసుకునిరావడము లేదనేది ముఖ్యంగా గుర్తించడము తప్ప అంతకంటే వీరియందు ప్రత్యేకమైన ఆదరణ లేకపోవడం కాదు పెద్ద యీనాం దార్లను కాపాడాలని ఉద్దేశించి వాళ్ళందరినీ ఒక్క మూటగాకట్టి కాపాడడమే ప్రభుత్వం యొక్క విధానమని స్పష్టముగా కన్పిస్తున్నది

ఇకపోతే యీనాడు వెంకట్రావుగారు ప్రవేశ పెట్టిన amendment లో మొట్టమొదట చేర్చబడిన రైతువారి గ్రామాలలో ఉన్న కండ్రిక లేకపోతే శివారు అనేదాన్ని మరొకసారి పూర్తిగా వివరించినట్లయితే దాన్ని గురించి యీరోజు తెచ్చిన సవరణ అర్థము సరిగా చేసుకోటానికి వీలు అవుతుంది ఆరకమైన కేసులు ఆంధ్రదేశములో ఎక్కడైనా రైతువారి గ్రామాలలో చేర్చబడినవి ఎవార్లు కండ్రికలు అంటే అవి ఎక్కడెక్కడ ఉన్నవి ఎవేవి ఎంతెంత అని పరిశీలించి అవి యీ బిల్లు క్రిందకు వస్తాయా అనేది వెంకట్రావుగారు అయిదారు ఉదాహరణలైన చెబితే వారు తెచ్చిన సవరణ యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది కాబట్టి అదియేదో విరమించమని కోరుతూ వివరిస్తున్నాను

SRI S VEMAYYA — అధ్యక్షా ఇప్పుడు మనముందుఉన్న యీ సవరణ సులభమైనదిగా కన్పిస్తున్నప్పటికినీ యిది ఏనాటినుంచో ముఖ్యంగా శ్రోత్రియం గ్రామాలలో ఉన్న రైతులను పీడించుకుని తింటున్నది 1946 వ సంవత్సరమునుంచికూడ యిది రావణాసురుని కాష్టం లాగానే నిజంగా చల్లారకుండానే వుంటున్నది ఇది బైటవారినికూడ పీడించుకుని తింటూన్నది ఎస్టేటు ఎబాలిషను యాక్టులోని 8 (2) (d) సెక్షనును సవరించాలని రైతులు హైకోర్టువారి తీర్పు వచ్చినప్పటినుంచికూడ ఆందోళన చేస్తున్నారు ప్రభుత్వము యీ సెక్షనును సవరించుతామని చెప్పడము అది సభముందు ఏదో సవరణతో రావడము, తరువాత సెలెక్టుకమిటీకి పోవడం తిరిగి రావడం అది సరిగా లేదని మరల సమావేశములో యింకొకవిధముగా సవరణ తేవడము అది మరల సెలెక్టుకమిటీకి పోవడం తిరిగి రావడం ఈ విధముగా పోవడము రావడము జరుగుతున్నదేగాని, ఇది పూర్తిగా నివృత్తి అయిపోయేరోజు యింత వరకూ రాలేదు ఇప్పటికైనా వస్తుందేమోననుకుంటే, అది ఏవిధంగాను తేలి

Sri S Vemayya] [16th October 1956

పోకుండా ఉన్నది అందుకు చాలా విచారిస్తున్నాను ఈనాడు ప్రభుత్వము తెచ్చిన సవరణ చూస్తే యిదిగూడ అందరికీ సరిగా అర్థము కాకుండా మరింత confusion లోనికే దింపుతున్నది పోనీ యీసారి వెనుకకు పోయినదానినైనా సమర్థించాలనుకుంటే యిది సాఫీగా వెళ్లేటట్లు కనబడదు వెంకట్రావుగారు తెచ్చిన amendment కు explanotion వ్రాశారు

SRI S RANGANATHA MUDALIAR — I rise on a point of order, Sir There is no chorum in the House

Then the Division Bells were rung The Members were counted and it was found there was chorum

(At this stage, Mr Speaker resumed the Chair)

SRI S VEMAYYA —ఈ 3 (2) (d) అనే సెక్షనుకు సవరణ తెచ్చిన సందర్భములో ఖండ్రికఅనికాని ఎవారు అనికాని అన్నీకూడ estate గా పరిగణించాలి అనే నిర్వచనాన్ని యిది సాఫీగా అందరికీ వర్తించేటట్లు యిస్తే అందరికీ ఏ బాధలేకుండా తొలగిపోతుంది ఇలాంటి బాధకూడ లేకుండా చేయటానికి అక్కడ కూర్చుంటున్న న్యాయమూర్తులైనా సరిగా తీర్పు యివ్వటానికైనా law interpret సరిగా చేయడములోకూడ it is part of a village అని it is a portion of a village అని తీర్పు యిచ్చారు అది ఒకానొకప్పుడు యింకొక గ్రామానికి సంబంధించి ఉంటుంది కాబట్టి it is not an estate అనే నిర్వచనము క్రింద తీసుకొనివచ్చారు ఉదాహరణ చెప్పాలంటే గొట్లపాలెం అని నెల్లూరు జిల్లాలో ఉన్నది ఆ గ్రామము విషయములో హైకోర్టువారు యిచ్చిన తీర్పు చూస్తే నేను యితర యీనాములకు సంబంధించిన judgement కూడా చూచాను ఆ గ్రామము Inam గ్రామమని నిర్వచనము చేయబడిఉన్నది

మా నెల్లూరుజిల్లా గొట్లపాలెం అనే ఇనాం గ్రామం ఉన్నది 150 సంవత్సరాల క్రితము అది గ్రామానికి portion గా ఉండింది దరిమిలా estate క్రింద portion కాదు ఈరోజున అది estate కాదన్నారు బ్రిటిషుప్రభుత్వం వచ్చినప్పటినుంచి గ్రామాలను జిల్లాకు తాలూకాకు విడిగా ఒక నెంబరు అడంగలు అన్ని register లు ఉన్నవి Inam villages, Srotrium villages అన్నారు అది portion of a Village అని కోర్టులోనిర్వచనంచేస్తున్నారు న్యాయమూర్తులు జడ్జిమెంటులు ఇస్తున్నారు ప్రభుత్వం గాని Revenue Department గాని ఈ నిర్వచనం సరిగా చేసి సవరణ తీసుకురాకుండా ఉండడమువల్ల అనేక మందికి బాధలు కలుగుచున్నవి భూములనుండి అనేక మంది వెళ్ళిపోతున్నారు ఇక్కడ ఇచ్చిన నిర్వచనం కూడా confusion గా ఉంది రైత్వారీ ఖండ్రికలకు Hamelt, Inam లకు కూడా

ఇది వర్తిస్తుందా? లేదు గొట్లపాలెం గండివరకు portion గా ఉన్నట్లు దీన్ని వేరే గ్రామంఅని judgement ఇచ్చారు కాబట్టి గొట్లపాలెం రైతులు ఈ section క్రిందకు రాకుండాపోతున్నారు

THE HON SRI K VENKATA RAO — గొట్లపాలెం ఎప్పుడైనా సరే చరిత్రలో ఇనాంక్రిందఉంటే తరువాత ఎన్ని రైత్వారీ గ్రామాలక్రింద మారినాసరే దానిని మళ్ళీ ఎస్టేటుక్రింద చెయ్యడానికే ఈ amendment

SRI S VEMAYYA — Portion అన్నప్పుడు part of a Village అన్నప్పుడు ప్రత్యేక revenue accounts ఉన్నప్పుడు గ్రామంగా ఉంటుంది దానిని portion అని తీసుకోకుండా ఉంటే బాగా ఉంటుంది అది సులభముగా ఉంటుంది దానిని ఆవిధముగా సవరించవలెనని మనవి చేస్తున్నాను

Mr SPEAKER — Now I will put the motion to the vote of the House and the clause war discussion will be taken up day after-tomorrow

THE HON SRI K VENKATA RAO — Yes, Sir

Mr SPEAKER — The question is

That the Madras Estates Land (Andhra Amendment) Bill, 1956, as reported by the Select Committee, be taken up for consideration

The motion was carried

Mr SPEAKER — The House will now adjourn and meet again at 9 A M on 18—10—1956

The House then adjourned

/ 5 5 /9